


ఆంధ్ర
సచిత్ర



7 రోజులలోనే సీత తన చర్మమును
స్వచ్ఛంగా, మనోహరంగా చేసుకొన్న కథ!

7-రోజుల పాండ్స్ సౌందర్య చర్య యొక్క చమత్కారము



కాలేజి సోషల్‌కి ఇంక 7రోజులే వున్నాయి! కాని, ఎండి వాడిపోయిన చర్మముతో పార్టీకి ఎల్లాగ వెళ్లగలుగుతాను అని చింత కలిగింది. అదృష్టవశాత్తు 7రోజుల పాండ్స్ సౌందర్య చర్యను గురించి విన్నాను.



ఒక వారం రోజుల పాటు, రాత్రి పడుక్కునే ముందు పాండ్స్ కోల్డ్ క్రీమ్‌ను రెండు సార్లు నా ముఖానికి రాసుకున్నాను. మొదటి సారి రాయడంతో పైమురికి, మేక్-అప్ తొలగిపోతాయి.



తరువాత మెత్తటి టిస్యూ పేపర్‌తో గాని, గుడ్డతో గాని క్రీమ్‌ను తుడిచి వేశాను.



రెండవసారి నా ముఖానికి యింకా క్రీమ్ రాసుకొన్నాను. నిజానికి యిదే సౌందర్య రహస్యము. ఎందుకంటే, ఈ సారి క్రీమ్ చర్మములోకి పోయి మరుగు పడివున్న మురికిని తొలగించును.



7 రోజుల తరువాత, పార్టీలో నా చర్మము అత్యద్భుతంగా, స్వచ్ఛంగా మెరిసిపోయింది! ఇప్పుడు ప్రతి రోజు పాండ్స్ కోల్డ్ క్రీమ్‌తో చర్మాన్ని శుభ్ర పరుస్తున్నాను. అందు వలననే, నా ముఖ వర్ఛస్సు ఎల్లప్పుడు స్వచ్ఛంగా మనోహరంగా కనబడుతుంది.

పాండ్స్
కోల్డ్ క్రీమ్

ఇది ప్రపంచములో అత్యధికంగా అమ్ముడయ్యే
చర్మమును శుభ్రపరచే క్రీమ్

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమిత బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)



తప్పక చూడండి!
రవీంద్ర ఆర్ట్ పిక్చర్సు
దర్శకత్వం: సి. యస్. రావు
నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి
ఆంధ్ర-నైజాం: లక్ష్మీ రిలీజ్
సీడెడ్: జయలక్ష్మి

సి ని మా

ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రిక(30.8.68 సంచిక) 68వ పేజీలో, శ్రీ యన్. టి. రామారావును గురించి శ్రీ శ్రీనివాస్ వ్రాసిన వ్యాసంలో పదుగురు ఆక్షేపించదగ్గ అభిప్రాయాలను ప్రకటించడం జరిగింది. మరోపత్రిక మరోపత్రిక అయితే ఉపేక్ష చేసి యుండెడివారము. కాని ఆంధ్రపత్రికలో ఒకసినిమా నటుడి గురించి ఇటు వంటి స్తోత్రము ప్రచురించడమే విడ్డూరము.

రామారావు "ఇంతవాడు అంతవాడు అయినాడ" న్నది నిర్వివాదాంశం. ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక పరువు ప్రతిష్ఠలను మంట గలిపే ఇట్టి అనుచిత చర్య జరిగేందుకు ఆయన బాధ్యుడయాడు. కారకు డయాడు! ఆయనది ఎంతటి రాజయోగమో నిరూపించేందుకిదే తార్కాణం.

రామారావుగారు సద్గుణ సంపన్నుడు. మాతా పితృలను ఆరాధించే ఆదర్శ ప్రాయుడు! ఈసత్యాల నెవడూ కాదనడు.

ఆయన తెలుగు చిత్రపరిశ్రమకు రాజయ్యాడు, పరిశ్రమను నమ్ముకొన్న పనివాండ్రకు తండ్రి వంటివాడనడం, ఆయనవల్ల ఎంతో మందికి జీవనోపాది ఏర్పడుతోందనడం, ఆయన ఆంధ్రప్రభుత్వ పనుపున బ్రహ్మానందచిత్రపురిని ఆంధ్ర హాలీవుడ్‌గా రూపొందించడానికి పూనుకున్నాడనడం, ఆయన ఆర్జించిన పైకమంతా ఫిలిం పరిశ్రమకే కైంకర్యం చేస్తున్నాడనడం అతిశయోక్తులే సనారి!

ఆయన కొన్ని మంచిపనులు చేసేందుకు నడుము కట్టాడు! రాయలసీమ కరువునిధి, పోలీసు సంక్షేమనిధి, జాతీయ రక్షణ నిధి వగైరాలకు ఆయన శ్రమదానం చేశాడు! సినిమా నటుడు ప్రజలలో తన ప్రాబల్యం పెంపొందింప చేసుకునేందుకు తన అంతస్థు పెంచుకునేందుకు శత విధాల ప్రయత్నిస్తూ వుంటాడు. ప్రజోపయోగమైన పనులకు పూనుకుంటేనే ప్రజలు నీరాజనం పడతారు. ఎవరికుటుంబం కోసం వారు సంపాదించు కుంటున్నారేకాని, ప్రజలకోసం ఎవరూ పాటు పడడం లేదు.

ఉత్తరాలు

సినిమా పరిశ్రమలో అనేక రంగాలలో శ్రమిస్తున్న వారికి ఆధారంగా వున్నది, సినిమా నిర్మాతలు, స్టూడియో యజమానులు, డిస్ట్రిబ్యూటర్లు, థియేటర్ యజమానులు, అందర్నీ ఆదరించే ఆంధ్ర ప్రేక్షక ప్రజానీకం—రామారావు తనకుగా తాను పెరిగాడు. ఇంతవాడు అంతవాడయ్యాడు— ఎన్నో పరిణామ దశలు దాటాయి. ఆయన చరితార్థమైన సేవ చేస్తున్నాడు, కొందరికి ఆరాధ్యదైవ మయ్యాడు కూడా!

కానీ ఆయనను తండ్రి వంటి వాడనడం, అటువంటి ఉత్ప్రేక్షలతో, అసందర్భ విషయాలతోనూ, ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రిక వంటి ఉత్తమ పత్రికను పంకిలం చేయడం సహించ లేక, మీకీలేఖ వ్రాస్తున్నాను.

—యం. సత్యం (జైహింద్ స్టూడియోస్ మద్రాసు.)

ముఖచిత్రం

వినాయక ముఖచిత్రంతో బాటు మీరుచూపిన నేర్పు ప్రతి శీర్షికలో కొట్టవచ్చినట్టగపడింది. పేజీలు పెంచి వెల మామూలే వుంచిన ఈప్రత్యేక సంచిక ఔదార్యం కన్నుల కింపుగా వుంది.

'సుజాత' సీరియల్ చక్కగా సాగుతుంది. 'ఇంటర్‌వ్యూ' కథ బాగానే అనిపించింది. దాని కంటే 'భానుమతి రామకృష్ణ' గారి 'కామాక్షి కథ' ఇంకా బాగుంది. ఇవి రెండు కథలు మంచి సస్పెన్సులో వుండి ఉల్లాసం కల్గించాయి.

ఈ సంచికను హాస్య భరితంగా చెయ్యాలని ప్రయత్నించిన మీ కృషి వృథా పోలేదు. అంతకు మించి అత్యంత మనోహరంగా వుండి పత్రనా సక్తిని మరీ పెంపొందించింది. అందుకు ధన్యవాదాలు:

జోకులు, 'గణపతి ఇన్ లవ్' చాల బాగున్నాయి.

—ఎస్. సత్యనారాయణ (బెల్లంపల్లి)

వం ట లు

23.8.68 ఆంధ్రపత్రికలో కె. విజయలక్ష్మి గారు వ్రాసిన వంటలు చదివేను. ఆమ్లెట్‌లో అల్లం మెత్తగా నూరి కలప మన్నారు. కాని అల్లంనూరకుండా చిన్న చిన్న ముక్కలుగా తరిగి కలిపిన యెడల బాగుంటుంది. కొంచెము పాలుకూడా కలిపిన యెడల కొంచెము పెనం మీద పోసిన అది పెద్దదగును. ఆమ్లెట్ పొంగి తినుటకు రుచిగా నుండును. కె. విజయలక్ష్మిగారు ఆమ్లెట్‌ను తిరగ వేయమన్నారు. సాధారణంగా ఆమ్లెట్‌ను తిరగ వేయరు. వేగిన తరువాత ఆమ్లెట్ యొక్క రెండు చివరలు మధ్యగా మడతపెట్టి అప్పుడు తిరగ వేసి ప్లేట్ లోకి తీసుకోవాలి. ఈఆమ్లెట్ చూచుటకు, తినుటకు కూడా బాగుండును.

గాదె. జయలక్ష్మి, (బొలంగీరు).

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 13—9—'68
కీలకనామ సం॥ భాద్రపద మాసం శుద్ధ షష్ఠి
సంపుటము: 61 సంచిక: 4

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

విషయానుక్రమణిక

ఆ గాంధీ - ఈ గాంధీ

ఈ లేఖలో శ్రీ కృష్ణ చెకోస్లొవాకియాలో ఏర్పడ్డ పరిస్థితి పయి వివిధ కమ్యూనిస్ట్ పార్టీల ప్రకటనలని సేకరించారు. సం॥

1939 లో 'హరిజన్' పత్రిక (అక్టోబరు 14 వ తేదీ సంచిక) లో రాస్తూ మహాత్మాగాంధీ ఇలా అన్నారు—

'హెర్ హిట్లర్ శాంతి యుతమయిన మార్గాన్ని అవజ్ఞతో తోసిపారేసి కత్తిని చేపట్టారు. జవహర్‌లాల్ నెహ్రూకి కాంగ్రెసు తరఫున మాట్లాడే హక్కు ఉంది; ఆయన రాజనీతి ఉట్టిపడే భాషలో శాంతి అంటే ప్రపంచంలోని సామ్రాజ్యవాదుల బానిసలుగా ఉండేవారికి స్వాతంత్ర్యమేనని చెప్పారు.'

ఈ వారం ఒక చిన్న దేశం యొక్క స్వాతంత్ర్యం నాశనం అవటం మనం చూశాము. ఈ దేశం 1918 నుంచి 1938 దాకా స్వతంత్రంగా ఉంది. 1938 లో హెర్ హిట్లర్ చెకోస్లొవాకియా స్వేచ్ఛని ధ్వంసంచేశాడు.

30 ఏళ్ళ తర్వాత కొందరు జర్మన్ సైనికులు తమ కొత్త ప్రభువుల నాయకత్వంకింద, కార్మికవర్గాల మిత్రులమని చెప్పుకునే రష్యన్‌ల నాయకత్వం కింద, ప్రాగ్‌ని ప్రవేశించారు. స్వదేశంలో స్వేచ్ఛ కోసం అంకురిస్తున్న బీజాలని ధ్వంసం చెయ్యటానికి వచ్చారు.

ఈ గాంధీ

ఈ చిన్నరాజ్యం యొక్క స్వాతంత్ర్యం ఇలా నశిస్తూ ఉంటే శ్రీమతి గాంధీ ప్రభుత్వం ఏమన్నది ?

శ్రీ అశోకమెహతా రాజీనామా నిపట్టి కేంద్రమంత్రివర్గంలో ఈ విషయమయి ఏకాభిప్రాయం ఉందని ఊహించవచ్చునా ?

మద్యపాన నిషేధం, సత్యాగ్రహం, రాట్నం వడకటం కోసం ఇంత కృషి చేసే శ్రీ మొరార్జీదేశాయికూడా చెకొస్లొవాకియా పట్ల భారతదేశం అవలంబించిన విధానాన్ని బలపరిచినట్లే ఊహించవచ్చునా?

శ్రీమతి గాంధీ లోక్‌సభలో అన్నారు— అయిక్యరాజ్యసమితిలో పెద్దతీర్మానం చేస్తే చెకోస్లొవాకియాకి సాయం చేసినట్లు కాదు అని.

శ్రీమతి గాంధీయే రాజ్యసభలో అన్నారు. తీర్మానంలో రష్యా ఖండన ఉంది కాబట్టి భారతదేశం వోటు చెయ్యలేదు, అని.

1967 లో

పోయిన సంవత్సరం అదే అయిక్యరాజ్యసమితిలో ఈ భారతదేశం ప్రతినిధే ఇస్రాయిల్‌ని ఖండించే తీర్మానంకోసం కృషి చేశారు.

ఇంతకీ భేదం ఏమిటి? కల్‌నెల్ నాసర్ వంటి అరబ్బులు ఇస్రాయిల్‌ని నాశనంచేసి తుడిచిపెట్టాలని బహిరంగంగా చెప్పారు.

ఈ అరబ్బులు భారతదేశానికి దగ్గిర బంధువులు.

రష్యన్లు భారతదేశానికి మరింత దగ్గిర చుట్టాలు. ఇదీ భేదం. కొంతమట్టుకు.

భారతదేశం ప్రథమ శత్రువు

కాని, ఇంకా ఉంది భేదం. ఇస్రాయిల్‌ని అప్పుడు కొంత బలపరిచింది ఎవరో కాదు, భారతదేశంయొక్క ప్రథమ శత్రువు— అమెరికా.

ఈ సారి పేచీ భారతదేశపు అత్యంత ఆప్తబంధువుకీ, అరబ్బు, మహమ్మదీయులు కాని ఒక చిన్న దేశం వారికీ జరుగుతోంది.

1956 లో భారతదేశపు దగ్గిర చుట్టం క. నాసర్ సూయెజ్‌ని జాతీయం చేశారు. దీనికి బ్రిటన్, ఫ్రాన్సులు యుద్ధంతో సమాధానం చెప్పారు. ఈ సామ్రాజ్యవాదులని ఖండించటంలో మునిగిపోయిన కీ. శే. నెహ్రూ అదే సమయంలో హంగేరిలో జరిగిన స్వాతంత్ర్యోద్యమం విధ్వంసాన్ని గమనించవేలేదు.

ఈ ఏడు శ్రీమతి గాంధి దృష్టి మార్చేందుకు ఇతర సంఘటన ఏదీ జరగలేదు. కాని, ఆమె భారతదేశపు ఆప్తబంధువయిన రష్యాని ఖండించటం సభ్యత కాదనుకున్నారు; రష్యా దినును సోషలిజం కోసం స్టాలిన్ కండబలం పద్ధతులని రష్యా అనుసరిస్తూ ఉంటే ఖండించటం భావ్యం కాదనుకున్నారు. ఈ సందర్భంలో రష్యన్ పత్రిక 'ఇజ్వెస్టియా' అన్నమాటలు కొన్ని ఉదహరిస్తున్నాను—

'మిత్రమండలి సైనికులు తమ కష్టమయిన బాధ్యతలని ప్రాగ్ వీధులలో నిర్వర్తిస్తూ ఉంటే విప్లవం శత్రువులు చూసి పెట్రేగి పోతున్నారు,' అని రాశారు ఇజ్వెస్టియా ప్రత్యేక విలేఖరి ప్రాగ్‌నుంచి. 'విప్లవం శత్రువులు తమ స్థానాలని పోట్లాడకుండా వదులుకొనటం లేదు తమ ఉపాయాలని మారుస్తున్నారు. కొన్నిప్పుడు బాహాటంగా పోట్లాడుతున్నారు. మరికొన్ని సమయాలలో సందులలో దాక్కుంటున్నారు...దేశంలో పరిస్థితి తీవ్రంగా ఉందని పుకార్లు లేపుతున్నారు. నిజానికి పరిస్థితి చాలా ప్రశాంతంగా ఉంది...'

స్వాతంత్ర్య నష్టానికి సంతోషం

రెండవసారి తమ స్వాతంత్ర్యం పోగొట్టుకున్నందుకు చెక్ ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని కూడా ఈ విలేఖరి రాసి ఉండవచ్చుకదా !

ఈ సంఘటనలవల్ల కమ్యూనిస్టుల అంతఃకరణాలుకూడా ఎదురు తిరుగుతున్నాయి.

మార్పు మొదలు

జనవరి 1968 నుంచి కమ్యూనిస్టు పార్టీలు కొన్ని చెకోస్లొవాకియా పక్షం వహించటం ప్రారంభించాయి. ఈ సమయంలోనే నోవోత్నీ బదులు దూబ్చెక్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యాడు; ముందు సెన్సారు నిర్బంధాలని తొలగించాడు. దీనితో రష్యా, బల్గేరియా, తూర్పు

జర్మనీ, పోలాండ్‌లు భయపడ్డాయి — చెక్ కమ్యూనిస్టుపార్టీ అధికారం సడలిపోయి 'వార్సా ఒప్పందం' కూడా దెబ్బతింటుం దేమోనని జూలయి 19 వ తేదీన 'ప్రావ్దా' పత్రిక ఇలా రాసింది — 'చెకోస్లొవాకియాలో సోషలిజం పునాదులకి వచ్చిన ప్రమాదం సోషలిస్టు దేశాల ఉమ్మడి భద్రతలకే ప్రమాదం తీసుకురాగలదు.'

రుమేనియా, యుగోస్లావియా, హంగెరీ

రుమేనియా, యుగోస్లావియా దేశాల కమ్యూనిస్టుపార్టీలు మాత్రం దూబ్చెక్‌నే బలపరిచాయి. ఒకదేశం ఆంతరంగిక వ్యవహారాలలో మరొకదేశం కలిగించుకోనటం సరికాదు, అని ప్రకటించాయి. హంగెరీ కొంత తటస్థంగా ప్రవర్తించింది. ఒక వయిపు చెకోస్లొవాకియా మీద సానుభూతి, మరొకవయిపు రష్యా అంటే భయం. జూలయి 15 వ తేదీన జనరల్ వాచ్లావ్ ప్రిచ్లిక్ (ప్రస్తుతం రద్దయిన చెక్ కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీయొక్క రాజ్యపరిపాలనాశాఖ నాయకుడు) తమకి యుగోస్లావియా, రుమేనియా, ఫ్రెంచి, ఇటాలియన్‌పార్టీల బలం ఉందని అన్నారు. హంగెరీ 'మొత్తం మీద' చెక్ విధానంపట్ల సానుభూతి చూపిస్తున్నదన్నారు.

వత్తిడి తీవ్రత


చెకొస్లొవాకియామీద రష్యా వత్తిడి తీవ్రత జూన్ 14 వ తేదీనుంచి ఎక్కువ అయింది. చెక్ పార్టీ కార్యదర్శి డా. చెస్టమిక్ సీజార్‌ని విమర్శిస్తూ 'ప్రావ్దా' పత్రిక రాసింది. జూలయి 3 వ తేదీన కాడార్‌తో బాటువచ్చిన హంగేరియన్ జట్టు గౌరవార్థం చేసిన సమావేశంలో శ్రీ బ్రెజ్నెవ్ అన్నారు— 'పరిపాలిస్తున్న కమ్యూనిస్టుపార్టీ తన నాయకత్వాన్ని వదలజాలదని, ఇతర కమ్యూనిస్టు దేశాలలో సోషలిజం నిర్మాణం విషయంపయి సోవియట్ యూనియన్ తటస్థంగా ఉండటం వీలుపడదని.

వార్సా సమావేశం

మళ్ళీ జూలయి 13 న సోవియట్ యూనియన్, బల్గేరియా, తూ. జర్మనీ, హంగెరీ, పోలాండ్ నాయకులు వార్సాకి సమావేశంకోసం వచ్చారన్నవార్త వెలువడింది. అంతకిముందే (జూలయి 11) 'ప్రావ్దా' పత్రిక 'సోషలిష్టు శత్రువుల' ఉపాయాలు 1956 హంగేరీ 'విప్లవం శత్రువుల' ఉపాయాలని పోలి ఉన్నాయని ఆరోపించింది తిరిగి జూలయి 13 వ తేదీన 'పోలిష్ ట్రిబూనాలుడూ' సోషలిస్టు వ్యవస్థల శక్తిమీదనే కమ్యూనిస్టురాజ్యాల భద్రత ఆధారపడి ఉన్నదనే ధోరణిలో రాసింది. 'పశ్చిమ జర్మనీ యుద్ధకాముకులని అరికట్టే రక్షణ పోలాండ్, చెకోస్లొవాకియా, జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్‌లవల్ల ఏర్పడింది. ఈ అడ్డుని బలహీనంచెయ్యటం వీలుకాదు,' అన్నది.

తూర్పు జర్మనీ

తూర్పు జర్మనీ పత్రిక 'నాయెస్ డాయిట్ష్‌లాండ్' ఇలా రాసింది: 'సామ్రాజ్యవాదం యొక్క రాజకీయపుదాడి చెకోస్లొవాకియా మీదకివస్తోంది. ఈ విధంగా



జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్, ఇతర సోషలిస్టు రాజ్యాల మీదకికూడా దాడిచేస్తోంది.'

వార్సా సమావేశం తర్వాత సోవియట్ యూనియన్, బల్గేరియా, తూర్పుజర్మనీ, హంగేరీ, పోలాండ్‌లు చెక్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రసమితికి చెకోస్లొవాకియాలో ఏర్పడుతున్న పరిణామాలు తమకి 'గాఢమయిన ఆందోళన కలిగించేట్లుగా' ఉన్నాయనీ, వాటివల్ల చెకోస్లొవాకియా సోషలిస్టు దారిని తప్పే ప్రమాదం ఉందనీ, ఉత్తరం రాశారు. 'ఈ పరిస్థితి ఒక సోషలిస్టు దేశం స్వీకరించదగినది కాదు'

న్యూఢిల్లీ లేఖ

అన్నారు. అందుచేత కమ్యూనిస్టు ప్రతికూల శక్తుల ఆఘాతాలని అరికట్టే ఉద్యమం లేవదీసి చెకోస్లొవాకియాలో సోషలిస్టు వ్యవస్థని కాపాడాలని మేము నమ్ముతున్నాము.'

పోలాండ్

ఈ ఉత్తరం వెళ్ళిన తదనంతరం పయి అయిదు రాజ్యాల ధోరణీ మరింత బిగిసింది. పోలిష్‌పార్టీ పొలిట్ బ్యూరోకి చెందిన యాన్‌జుక్ జూలయి 19వ తేదీ ఇలా అన్నారు: 'న్యాయబద్ధమయిన రాజకీయ ప్రతిపక్షాన్ని సృష్టించి కమ్యూనిస్టు పార్టీని ఎన్నిటోనో ఒకటి అనిపించే ఏర్పాట్లు కావాలని కొందరు కోరుతున్నారు. అంటే మితవాద, బూర్జువా రకం బహుపక్ష ప్రజాస్వామ్యం కావాలంటున్నారన్నమాట. ఈ రకం ప్రతిపాదనలు ఆంతరంగిక వ్యవహారాలకి మాత్రం పరిమితి కావటం లేదు ... మా దేశాల స్వాతంత్ర్య, భద్రతలకి ప్రమాదం రావటానికి మేము ఒప్పుకోలేము, ఒప్పుకొనము.'

జూలయి 24న తూర్పు జర్మనీ పార్టీ ఒక ప్రకటనలో చెకోస్లొవాకియా ప్రభుత్వం 'ముక్కలు ముక్కలుగా సోషలిస్టు విధానాన్ని తగ్గించేస్తున్న'దని ఆరోపించింది.

బల్గేరియా

జూలయి 18నాడు బల్గేరియాకి చెందిన 'రాబాట్నిచెస్కోడెలో' అన్నది, 'విప్లవ ప్రతికూలం చెల్లాచెదరు కావాలి,' అని.

హంగేరీ

హంగేరీ పత్రిక 'నెప్‌జాబాడ్‌సాగ్' అన్నది —చెకోస్లొవాకియా పట్ల హంగేరీ సానుభూతి మారలేదు కాని చెకోస్లొవాకియా యొక్క సోషలిస్టు విజయాలకి ప్రమాదం వచ్చినదనే భయం పట్టుకున్నది,' అని.

పశ్చిమ యూరోప్ దేశాల కమ్యూనిస్టు పార్టీలు చెకోస్లొవాకియా పక్షం మాట్లాడాయి. చీలికలు ఎక్కువయిన కొద్దీ తమ దేశాలలో తమ బలం చెడిపోతుందేమోనని వారి భయం.

బ్రిటన్

బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ 'తీవ్రంగా' తమ అంతర్జాతీయశాఖ నాయకుడు జాక్ వోడిస్ చేసిన వ్యాఖ్య, నివేదికలని బలపరుస్తున్నట్లు వార్త వెలువడింది. శ్రీ వోడిస్ 'మార్నింగ్ స్టార్' పత్రికలో జూలయి 15వ తేదీ ఇలా రాశారు:

'చెకోస్లొవాక్ కమ్యూనిస్టు పార్టీతో మా సమయిక్యతను వెల్లడి చేస్తున్నాము. చెకోస్లొవాక్ కమ్యూనిస్టుపార్టీ, కార్మికులు తమదేశంలో సోషలిజాన్ని ఎదుర్కొంటున్న ప్రమాదాలని వోడించగలరనే నమ్మకం మాకు ఉంది. ఈ ప్రమాదాలు ఎటువంటివో వారే చెప్పారు.


చెక్ పరిణామాలపట్ల ఆందోళన ప్రకటించే హక్కు ఇతర పార్టీలకి ఉంది. కాని, చెకోస్లొవాకియన్ కామ్రేడ్‌లు చెప్పినట్లు ఈ ప్రకటనద్వారా చెకోస్లొవాకియా ఆంతరంగిక వ్యవహారాలలో కలుగచేసుకుంటున్నారనే అనుమానానికి అవకాశం ఇవ్వరాదు...'

ఫ్రాన్సు, ఇటలీ

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ నాయకుడు వాల్డెక్‌రోషె ప్రతిపాదనలని ఇటాలియన్ పార్టీకూడా బలపరిచింది. దీనిసారాంశం ఇటాలియన్ పత్రిక 'ల్'యూనిటా' (జూలయి 16) లో పడింది. రోషె ప్రాగ్‌లో యూరోపియన్ కమ్యూనిస్టు పార్టీల సమావేశం ఏర్పరచటానికి కృషి చేయటానికి పూనుకున్నారు. వెంటనే కమ్యూనిస్టు సమావేశం చెయ్యటానికి ఆయనచేసిన కృషి ఫలించలేదు. (బ్రిటిషు పార్టీకూడా ఫ్రెంచిపార్టీ విధానాన్ని బలపరిచింది.) ఆతర్వాత ఇటాలియన్‌పార్టీ నాయకత్వం చెకోస్లొవాకియా సమస్య ప్రజాస్వామ్య పద్ధతులద్వారా పరిష్కరించాలని మళ్లీ ప్రకటించింది.

బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీలకి చెందిన పార్టీలేకాక ఈ కింది దేశాల పార్టీలు కూడా రోషె ప్రతిపాదనలనికాని, చెకోస్లొవాకియా పార్టీనికాని బలపరిచాయి—ఆస్ట్రియా, బెల్జియమ్, డెన్మార్కు, ఎయిర్, ఉత్తర అయిర్లాండ్, ఫిన్‌లాండ్, లుక్సెంబర్గ్, నార్వే, స్విట్జర్లాండ్, అయిస్‌లాండ్.

జపాన్, ఆస్ట్రేలియా, భారతదేశం కమ్యూనిస్టు పార్టీలుకూడా తమ సానుభూతిని ప్రకటించాయి.


పి.యస్.పి
ఖండన!
మావో సూక్తులు
సుందరయ్య
విద్రోహం

క్షేమేంద్రుని బృహత్కథామంజరీ కథలు

అనువాదం: తిరుమల రామచంద్ర



అశోకదత్తుని కథ

గోవిందస్వామి రెండవ కుమారుడు అశోకదత్తుడు అతడు శస్త్రాస్త్ర ప్రయోగంలో నిపుణుడు కళలు, కల్ప శాస్త్రం మొదలయిన వాటిలో ఆరితేరిన వాడు, అందువల్ల నగరంలో చాల ప్రఖ్యాతి పొందాడు. ఆ నగరాధిపతి ప్రతాపముకుటుడు

ఒకమారు ఆ రాజా ఆస్థానానికి ఒక మహామల్లుడు వచ్చాడు. అతడు దక్షిణ దేశంనుంచి వచ్చినట్టివాడు మల్లయుద్ధంలో మహామాయలు తెలిసినవాడు మహా బలవంతుడు అతనితో మల్లయుద్ధం చేయదగినవా రెవరా ?—అని రాజాకు ఆలోచన కలిగింది నగరంలో ప్రసిద్ధుడైన అశోకదత్తుని పేరు తెలిసింది వెంటనే రాజా అతనిని పిలిపించాడు

అశోక దత్తుడు ఆ దాక్షిణాత్య మల్లుణ్ని మార్కొని పోరాడి కింద పడవేశాడు అశోకదత్తుడు చేసినపనికి ప్రతాపముకుటుడు చాల సంతోషించాడు, అతనిని ఐశ్వర్య వంతుణ్ని చేశాడు విచిత్రమైన పనులు చేసేవారికి లభ్యం కానివి ఏమి ఉంటాయి? రాజా అతనిని తనకొలువులోనూ నియమించాడు అశోకదత్తుడు సేవా చాతుర్యం తెలిసిన వాడుగనుక రాజాకు తగినమాటలు మాట్లాడుతూ, పగలనక్క రాత్రనక నీడవలె రాజును అంటిపెట్టుకుని రాజా అస్వస్థుడయినా, ఆరోగ్య వంతుడయినా, ఎప్పుడు విడవకుండా వుండేవాడు

ఒకమారు ప్రదోష సంధ్యా సమయంలో రాజా తన పట్టణానికి వెలుపలవున్న శివాలయానికి పూజకోసం వెళ్లాడు. అక్కడి గాలిలో కొన్నిమాటలు వినిపించాయి—'మహారాజా, నేను ఒకప్పుడు ఏదో చిన్నతప్పు చేశాను నా శత్రువుల కొండేలు విని దయలేని దండపాలుడు నన్ను కొరత వేయించాడు నేటికి నాలుగునాళ్లుగా శూలంమీదనే వున్నాను. ప్రాణాలు పోవడం లేదు చెడ్డపనులు చేసినవారికి ప్రాణాలు సుఖంగా పోవు దప్పికతో చాల బాధపడుతున్నాను మహారాజా, నా దప్పిక తీర్చు'

ఆమాటలు విని రాజా, అక్కడికి వెళ్లి ఎదుట కొరతపై ఉన్న బ్రాహ్మణున్ని చూచాడు ధైర్యానికి పుట్టినిల్లయిన అశోకదత్తుణ్ని చూచి, శూలంమీద ఉన్న అతనికి మంచినీరు ఇమ్మని ఆజ్ఞాపించాడు.

అశోకదత్తుడు పిరికివారిని గుండెలు అడలచేసే ఆ శ్మశానానికి ఆరాత్రి మంచినీటికుండతో బయలుదేరాడు శూలంమీద ఉన్నమనిషి కాళ్లవద్ద ఒక స్త్రీ కూర్చుని వుండడం అశోకదత్తుని కంట బడింది ఆమె దివ్యాభరణాలతో వెలిగిపోతున్నది, తన కార్యసిద్ధే ఆ స్వరూపంలో అక్కడ ఉన్నదా అన్నట్టు వుంది. ఆమె అశోకదత్తునితో ఇలా అన్నది

'రాజా శూలంపై ఎక్కించిన ఇతడు నా భర్త పాపం! ఎంత బాధపడుతున్నాడో చూడండి ప్రాణాలు విడువలేకుండా వున్నాడు. ఇతనివెంట నేనూ సహగమనం చేద్దామని ఈ చీకటి రాత్రిలో కాచుకొని వున్నాను. దప్పికతో మంచినీళ్లు కావాలంటున్నాడు. ఇది నన్ను మరింత బాధపెడుతున్నది. శూలంమీద ఎక్కించడం వల్ల నా భర్త పైకి పోయింది దైవికంగా ఏదో పోవు

మెక్కిన రాజులాగ మెడపై కెత్తినాడు: నీళ్లు ఇద్దామంటే, అందడంలేదు. కింద వున్నాను.'

అశోకదత్తుడు ఆమె దీనవచనాలు విన్నాడు. మనస్సు కరిగింది—'తల్లీ నీళ్లు తెచ్చాను. నా బుజాలమీద ఎక్కి నీభర్తకు మంచినీళ్లుపోయి. నీళ్లు చల్లగా వున్నాయి' అని అంటూ వంగాడు. ఆ వనిత అతని పిరుదలపై కాళ్లుపెట్టి వీపుమీదికి ఎక్కింది.

ఆమె భర్తకు నీళ్లుపోస్తున్నదనే అనుకున్నాడు అశోకదత్తుడు. కాని, భూమి మీద కొత్తగా రక్తపుబొట్లు పడ్డాయి. అతనికి చాల ఆశ్చర్యం కలిగింది. ముఖం ఎత్తి పైకిచూచాడు. ఆమె అతనిని తిని వేస్తున్నది. అశోకదత్తుడు ఉండలేక పోయాడు. ఆమె అందెల కాళ్లను గట్టిగా పట్టుకుని లాగాడు. కాని ఆ వనిత మాయల మారి. అతనికి అందకుండా మాయమై పోయింది. అతనిచేతికి రత్నమంజీరం మాత్రం చిక్కింది.

అతడు ఆ మంజీరాన్ని తీసుకొని రాజు సన్నిధికి వెళ్లాడు. జరిగిన సంగతిని తెలియ జేశాడు. రాజు అతని వీరకృత్యానికి చాల హర్షించాడు. వర్ణింపజాలని సిరివలె వున్న తన కుమార్తె మదనలేఖను అతనికిచ్చి పెండ్లిచేశాడు.

ఒకమారు రాజు ఆ అందెను చూస్తూ, దాని అందానికి మురిసిపోయి, దీనికి తగిన రెండవ అందె ఎక్కడినుంచి సంపాదించగలం అని అనుకుంటూ వున్నాడు. అశోక దత్తుడు రాజు అభిప్రాయం తెలుసుకొని మళ్లా ఆ వనితను కలుసుకొని రత్నాల అందెను తీసుకొని వద్దామనే దృఢ విశ్వ యంతో ఒకరాత్రి శ్మశానానికి బయలు దేరాడు.

అక్కడ ఎంతవెదికినా, తను పూర్వం చూచిన యువతి కనిపించలేదు. అప్పు డతనికి ఒక ఉపాయం తోచింది. మంత్ర ప్రభావంతో ఒక శవాన్ని ఆకర్షించాడు. దానిని తన భుజంమీద వేసుకొన్నాడు. 'మహా మాంసం అమ్ముతున్నాను. కావలసినవాళ్లు కొనుక్కోండి.' అని పెద్దగా కేకలువేస్తూ తిరిగాడు.

ఒక చోట రాక్షసకన్యలు, వారి మధ్యన, వారికి పెద్ద అనదగిన ఒక సుందరి కనిపించారు. అశోకదత్తుడు ఆమె వద్దకు వెళ్లాడు. ఆమెను చూడగానే ముందు శూలారోపితుని వద్ద కనిపించిన వనిత ఆమేనని గుర్తుపట్టాడు. ఆమె అతనితో 'వీరుడా, నాపేరు విద్యుత్కేశి. నేను నిన్ను ఆకర్షించడానికే అలా చేశాను. నా ఒక నూపురం అనాడు తీసుకున్నావు. రెండవ నూపురంకూడా తీసుకొనివెళ్లు' అంటూ రెండవ రత్ననూపురం ఇచ్చింది. దానితో పాటు తన కుమార్తె విద్యుత్ప్రభను గూడ అతనికి దానం చేసింది. విద్యుత్ప్రభ మహా సుందరి. ఆమెముందు చంద్రుడు వుండలేక వెలవెల బోయి, రాత్రంతా మేల్కొని అవస్థ పడుతున్నాడు. ఆమె విలాసాలు ఆమె నవయౌవన మదానికి అందం తెస్తున్నాయి. ఆ యౌవనమదం ఆమె విభ్రమాలకు అందం తెస్తున్నది. విభ్రమాలు

...బృహత్కథామంజరి

ఆమెలోని కామదేవుని అందచందాలు దిద్దు తున్నాయి. ఆ కామదేవుడు ఆమె ఆకారానికే అందాలు తెస్తున్నాడు. విద్యుత్కేశి ఆ అందాల బొమ్మను, అతనికిచ్చి, అతనికొక బంగారు కమలంకూడ బహూకరించింది.

అశోకదత్తుడు భార్యతోసహా ప్రతాప మకుట మహారాజువద్దకు వచ్చి రెండు రత్న నూపురాలనూ, బంగారు కమలాన్ని సమర్పించాడు. రెండవ రత్న నూపురమూ లభించినందుకు రాజు చాల ఆనందించాడు. కాని, లక్ష్మి విలాసానికి ఆటపట్టువంటి ఆ కమలాన్నిచూచి, శివపూజకు మరొకటి అలాటిది ఉంటే ఎంతబాగుండును అనుకున్నాడు.

అశోకదత్తుడు రాజు ఇంగితం తెలుసుకొన్నాడు. మళ్లీ రాక్షసేశ్వరి అయిన విద్యుత్కేశివద్దకు వెళ్లాడు, రెండవ బంగారు కమలం తేవడానికి. వెళ్లి, తమ రాజు శివపూజకోసం మరొక బంగారు కమలం ఇమ్మని ఆమెను కోరాడు. ఆమె అతనితో 'నాయనా, త్రిఘంటం అనే హిమాలయ శిఖరం ఉంది. అక్కడ నా భర్త ఉన్నాడు. అతనిపేరు లంబజిహ్వుడు. నాభర్త, కపాల విస్ఫోటుడనే రాక్షసరాజునుంచి ఆ బంగారు తామర సంపాదించాడు.' అన్నది.

అశోకదత్తుడు అత్తగారితో 'అమ్మా, నన్ను అక్కడికి తీసుకొనివెళ్లు. ఆ రాక్షస ప్రభువు బంగారు కమలాల సరోవరాన్ని చూస్తాను.' అన్నాడు. విద్యుత్కేశి అతనిని త్రిఘంట శిఖరంమీది కనక కమల సరోవరానికి తనమాయతో ఆకాశమార్గాన తీసుకొని వెళ్లింది.

అశోకదత్తుడు అక్కడ చేరినపిదప సరోవరంలోదిగి బంగారు కమలాలు కోసుకోబోయాడు. అక్కడ కావలి ఉన్న రాక్షసులు అతనిని నివారించారు. అశోకుడు ఆ రాక్షస భటులను మారుతి వధించినట్టు వధించాడు. ఈ సంగతి కపాలస్ఫోటునికి తెలిసింది. మరికొందరు రాక్షసులను పంపాడు. వారినికూడ అశోకదత్తుడు వధించాడు. ఇలా అందరు రాక్షసులు హతులయ్యారు.

కపాలస్ఫోటుడే యుద్ధానికి తరలి వచ్చాడు సరోవర తీరానికి.

కపాలస్ఫోటునికి అశోకదత్తుణ్ని చూడగానే పూర్వ విషయాలు జ్ఞాపకం వచ్చాయి. అతనికి శాపం తొలగింది. అశోకదత్తుడు తన జ్యేష్ఠ సోదరుడని గ్రహించాడు. హృదయం ఆనందంతో నిండిపోయింది. 'నేను విజయదత్తుణ్ని, అన్నా' అంటూ నమస్కరించాడు. అశోకదత్తుడు ఆశ్చర్యపడ్డాడు. 'ఎందుకీ స్థితి కలిగింది?' అని ప్రశ్నించాడు. విజయదత్తుడు ఇలా చెప్పాడు.

'నేను ఆనాడు సొదలోని కపాలాన్ని పగులగొట్టడంవల్ల కపాల స్ఫోటుడనే పేరు పొందాను. చాలకాలం రాక్షసరాజుకు సేనాపతిగా వున్నాను. రాక్షసరాజు ఒకమారు గంధర్వులతో పోరాడుతూ మరణించాడు. అప్పుడు నేనే రాజయ్యాను. మిమ్ములను చూడగానే పూర్వస్మృతికలిగి శాపం పోయింది.'

అశోకదత్తునికి ఆ హిమగిరి శిఖరంమీద స్వజన సమాగమంతో సంతృప్తి కలిగింది.

ఆ సమయంలో ప్రజ్ఞప్తి కౌశికుడనే విద్యాధరపతి అక్కడికి వచ్చాడు. ఆ అన్నదమ్ము లిద్దరినీ చూచి, 'మీ రిద్దరూ పూర్వం విద్యాధర కుమారులు. గాలవ మహర్షి కన్యను మీరు ఒకమారు చూడడం తటస్థించింది. ఆమెను చూడగానే మీకు కామవికారం కలిగింది. గాలవముని ఈ సంగతి తెలిసి, మీరు మనుష్యులు కండి అని శాపమిచ్చాడు. అందువల్లనే మీరు మానవులై పుట్టారు. ఇప్పటికి మీ శాపం గడిచింది. ఈ విద్యలు గ్రహించండి.' అంటూ వారికి విద్యాధర విద్యలు ప్రసాదించాడు.

అశోకదత్తుడు, విజయదత్తుడు బంధువర్గంతో సహా విద్యాధరులయ్యారు. ఆకాశంలో సంచరించే గోవిందకూటమనే దివ్య నగరంకూడ సంపాదించారు.

'సోదరా, నీవుకూడా వారివలె సిరిని సంపాదించగలవు.' అని శక్తిదేవుడిని మేనమామ కుమారుడు విష్ణుదత్తుడు ఊరడించాడు.

(ఇంకా ఉంది)

మీరు పుట్టిన ఇంగ్లీషు తేదీని అనుసరించి మీ స్వభావం? మీ మిత్రులు?

మకరం

ఇది రాసులలో పదియవది. ప్రతిసంవత్సరం డిశంబరు 22 మొదలు జనవరి 20వ తేదీ వరకు సాయన సూర్యుడు మకరరాశిలో ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను జన్మించినవారు మకరరాశి యందు పుట్టినవారుగా పరిగణింపబడుతున్నరు. ఏ సంవత్సరంలోనైనాసరే యీ తేదీల మధ్యను జన్మించినవారికి మకరరాశి ఫలితాలే వర్తిస్తాయి. దీనికి జననకాలంతోగాని జన్మనక్షత్రంతోగాని నిమిత్తంలేదు.

రాశి ప్రారంభంలో అనగా డిశంబరు 22—25 తేదీల మధ్యను జన్మించిన వారిమీద అంతకు ముందు ఉన్న ధనూరాశి ప్రభావం కూడా ఉంటుంది. అలాగే రాశి ఆఖరున అనగా జనవరి 17—20 తేదీల మధ్యను జన్మించిన వారిమీద రాబోయే కుంభరాశి ప్రభావం కూడా ఉంటుంది.

మృగము యొక్క ముఖము వంటి ముఖము కలిగిన మొసలి మకరరాశిగా హిందూ జ్యోతిషంలో భావించబడుతుంది. ఒక ప్రత్యేకమైన జంతువు మకరరాశిగా పాశ్చాత్య సిద్ధాంతంలో పరిగణింపబడుతుంది. ఇది చరరాశి. భూమికి సంబంధించిన రాసులలో యిది మూడవది. సకల దురదృష్టములకు యితడే కారకుడనే అపవాదు కలిగిన శని యీ రాశికి అధిపతి.

ఈ రాశి యందు జన్మించినవారికి సుఖాలను పొందాలనే కోరిక అధికంగా ఉంటుంది. వీరు, యెప్పుడూ పెద్ద ఆలోచనలను చేస్తుంటారు కాని కేవలం ఊహలతో కాలం గడపడానికి వీరు అంగీకరించరు.

ఇతరులను నొప్పించకుండా తమ పనులను నెరవేర్చుకొవడానికి వీరు యెప్పుడూ ప్రయత్నిస్తుంటారు. సాధారణంగా వీరు యితరులను నమ్మడానికి అంగీకరించరు. అందుచేత ఒక్కొక్కప్పుడు మిత్రులతోనే భేదాభిప్రాయాలు వస్తుంటాయి. వీరికి మానసిక విషయాల మీద కంటే భౌతిక విషయాల మీద ఆసక్తి అధికంగా ఉంటుంది.

వీరు యెంత పెద్ద ఆలోచనలు చేసినా, ఆకస్మికంగా నిరాశను పొందుతుంటారు. తనకు కలిగిన దానితో వీరు యెప్పుడూ సంతృప్తిని పొందరు. అంతకంతకు అభివృద్ధిని సాధించడానికి వీరు యెల్లప్పుడూ కృషి చేస్తుంటారు.

వీరు యేమీ వ్యర్థంగా చేయడానికి అంగీకరించరు. వీరు చేసే ప్రతిపనికీ ప్రతిఫలాన్ని కోరుతుంటారు. అందుచేత సంఘంలో వీరు స్వార్థపరులుగా భావింపబడుతుంటారు. ప్రతిపనీ క్రమబద్ధంగా జరగాలని వీరు కోరుతుంటారు. అందుచేత ప్రతి చిన్నపనీ తామే స్వయంగా చేయాలని కోరుతుంటారు.

నూతన విషయాలను వీరు తొందరగా గ్రహించలేరు కాని ఒకసారి తెల్సుకొన్న విషయాన్ని వీరు యెప్పటికీ మరచిపోరు. తాము ప్రారంభించిన పనిని యెంత కష్టమైనా సరే వీరు పూర్తి చేయగలరు. ఒక విషయాన్ని గురించిగాని, ఒక వ్యక్తిని గురించిగాని వీరు ఒక అభిప్రాయాన్ని యేర్పరచుకుంటే దానిని మార్చడం చాలా కష్టం.

ద్రేక్కాణ ఫలం

మకరరాశిలో మొదటి ద్రేక్కాణానికి (డిశంబరు 22—31) గురుడు అధిపతి. ఈ సమయంలో పుట్టిన వారికి అన్నివిషయాల్లోను పరస్పర విరుద్ధాభిప్రాయాలు ఉంటాయి. వీరి మనస్సు యెప్పుడూ ఆశ నిరాశల మధ్యనే ఉంటుంది. వీరికి సందేహాలు ఎక్కువ కావడం వలన జీవితంలో కొన్ని అవకాశాలను కోల్పోతారు. వీరు తగినంత ఆత్మవిశ్వాసంతో ప్రవర్తిస్తే సులువుగా విజయాన్ని సాధించగలరు. వీరి శ్రమకు తగిన ఫలితం చేతికి వచ్చేటప్పుడు చికాకులు యేర్పడుతుంటాయి.

రెండవ ద్రేక్కాణానికి (జనవరి 1—10) కుజుడు అధిపతి. ఈ సమయంలో పుట్టినవారు యెప్పుడూ ఉత్సాహంగా ఉంటారు. వీరి ఉత్సాహమే ఒక్కొక్కప్పుడు తొందరగా మారడం వలన యిబ్బందులను కలిగిస్తుంది. వీరికి మిత్రులు, శత్రువులు కూడా అధికసంఖ్యలోనే ఉంటారు. వీరికి కార్యాచరణ శక్తి అధికంగా ఉంటుంది. వీరు ఒక్కొక్కప్పుడు క్రూరంగా ప్రవర్తించే ప్రమాదం కూడా ఉంది. వీరు నిగ్రహంతో వ్యవహరిస్తే అత్యున్నత స్థానాన్ని పొందగలరు. శత్రుబాధ తరుచుగా ఉంటుంది.

మూడవ ద్రేక్కాణానికి (జనవరి 11—20) సూర్యుడు అధిపతి. ఈ సమయంలో పుట్టినవారు జీవితంలో చాలా శ్రమ మీద విజయాన్ని సాధిస్తారు. వీరు అనవసరమైన పట్టుదలలకు లొంగిపోవడం వలన చాలా శ్రమ పొందవలసి వస్తుంది. వీరికి ఆత్మవిశ్వాసం అధికంగా ఉంటుంది. ఇతరుల మాటలను పాటించరు. అప్పుడప్పుడు వీరి అంచనాలు తప్పు కావడం వలన నష్టానికి గురి కాగలరు. బాల్యంలో వీరు ప్రమాదాలకు గురి కాగలరు. ఇతరులు వీరిని అపార్థం చేసికొంటారు.

సూచన—మొదట చెప్పబడిన రాశి ఫలితానికి తరువాత చెప్పబడిన ద్రేక్కాణ ఫలితానికి తేడా ఉన్నప్పుడు ద్రేక్కాణ ఫలితాన్నే గమనించాలి. ద్రేక్కాణ ఫలితం సరిగ్గా సరిపోతున్నట్లు చాలా మంది అభిప్రాయం.

మకరరాశియందు జన్మించిన భర్తతో వ్యవహరించడం యెలాగ?

వీరు చెప్పే మాటలకు, చేసే పనులకు ఒక్కొక్కప్పుడు సంబంధం ఉండదు. అందుచేత వీరి మాటలను అంతగా పట్టించుకొన నక్కరలేదు. వీరు బయటకు కఠినంగా ఉన్నట్లు కన్పించినా, మనస్సు మాత్రం సున్నితంగానే ఉంటుంది. వీరిని పొగడడం ద్వారా వీరిచేత యెటువంటి పనినైనా చేయించవచ్చును. వీరు యెప్పుడూ యేదో ఒకపనిని చేస్తుంటారు. అందుచేత వీరి పనులను వాయిదా వేయకూడదు. వీరి భార్య ఊహాలోకపు సుందరిగా ఉండడంకంటే జీవితంలో భాగస్వామినిగా ఉండాలనే వీరు కోరుతుంటారు.

మకరరాశియందు జన్మించిన భార్యతో వ్యవహరించడం యెలాగ?

అన్ని విషయాల్లోను యీమె చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుంది కాబట్టి యింటి వ్యవహారాలను యీమెకు అప్పజెప్పి వేయడం మంచిది. అలంకరణ మీద యీమెకు ఆసక్తి ఉంటుంది. కాబట్టి బహుమతుల ద్వారా యీమెకు సంతృప్తిని కలిగించవచ్చును. ఈమె పట్టుదల పట్టిన యెడల యెటువంటి పనినైనా సాధించగలదు. ప్రయాణాల మీద యీమెకు ఆసక్తి ఉంటుంది. అన్నిపనులూ సకాలంలో జరగాలని యీమె కోరుతుంది. కాబట్టి యీమె కార్యక్రమాలకు ఆటంకాలను కలిగించకూడదు. బంధువుల మీద యీమెకు అభిమానం ఉంటుంది.

మకరరాశియందు జన్మించినవారికి మిత్రులు యెవరు?

మకరరాశి యందు జన్మించిన మిత్రులును వీరును ఒకే అభిప్రాయాలను కలిగి ఉంటారు కాబట్టి వీరి మైత్రి చాలాకాలం ఉంటుంది. వీరి మధ్యను భేదాభిప్రాయాలు ఉండకపోవచ్చును కాని ఒకరు చెప్పిన దానిని యింకొకరు వెంటనే అంగీకరించడం వలన వీరి మైత్రి ఉత్సాహకరంగా ఉండదు.

మకరరాశి యందు జన్మించినవారికి కుంభరాశి (జనవరి 21—ఫిబ్రవరి 19) వారికి మైత్రి చిత్రంగా ఉంటుంది. కుంభరాశి వారికి మానసిక విషయాల మీద ఆసక్తి ఉంటుంది. మకరరాశి వారికి భౌతిక విషయాల మీద శ్రద్ధ ఉంటుంది. అందుచేత వీరికి తరుచుగా భేదాభిప్రాయాలు

వస్తుంటాయి. కాని అవసరం వచ్చినప్పుడు వీరు యేకం కాగలరు. వీరు యిద్దరూ కలసి వ్యాపారం చేస్తే లాభదాయకంగా ఉంటుంది. కారణాంతరాల వలన వీరు విడిపోయినా, ఒకరి మీద ఒకరికి గౌరవం ఉంటుంది.

మకరరాశి యందు జన్మించినవారికి, మీనరాశి (ఫిబ్రవరి 20—మార్చి 21) యందు జన్మించిన వారికి మైత్రి సాధారణంగా ఉంటుంది. వీరు యిద్దరూ ప్రతిపనిలోను ప్రతిఫలాన్ని కోరేవారే. కాని మీనరాశివారు సున్నితమైన మనస్సు కల వారు. మకరరాశివారు అప్పుడప్పుడు దుడుకుగా వ్యవహరిస్తుంటాయి. అందుచేత వీరి మధ్యను అప్పుడప్పుడు స్వల్ప భేదాభిప్రాయాలు రావచ్చును. మకరరాశి వారు కొంచెం నిదానంగా వ్యవహరిస్తే వీరి మైత్రి ఉభయ ప్రయోజనకరంగా ఉంటుంది. వీరి మధ్యలో మూడవ వారి జోక్యాన్ని సహించ కూడదు.

మకరరాశి యందు జన్మించినవారికి, మేషరాశి (మార్చి 22—ఏప్రిల్ 20) యందు జన్మించిన వారికి సన్నిహితమైన సంబంధం చాలా అరుదుగా ఉంటుంది. మకరరాశివారు యెదుటివారిని సాధారణంగా విశ్వసించరు. కాబట్టి అది మేషరాశి వారి అహంభావాన్ని దెబ్బతీస్తుంది. మేషరాశివారు యే ప్రయత్నాన్నైనా బహిరంగంగా చేస్తుంటారు. మకరరాశివారు తమ ప్రయత్నాల్ని రహస్యంగా చేస్తుంటారు. అందుచేత వీరి మైత్రికి యే క్షణం లోనైనా భంగం కలగవచ్చును. వీరు యెక్కువ సన్నిహితంగా ఉండడానికి ప్రయత్నించకపోవడం యిద్దరకూ శ్రేయస్కరం.

మకరరాశి యందు జన్మించినవారికి, వృషభ రాశి (ఏప్రిల్ 21—మే 21) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వీరు యిరువురి స్వభావాల్లోను పోలికలు చాలా ఉంటాయి. సుఖాలను పొందాలనే కోరిక వీరికి బలంగా ఉంటుంది. వీరి స్వభావం ఒకటే అయినా, ఆచరణలో చాలా భేదం ఉంటుంది. వీరు ఒకరి నొకరు అర్థం చేసికొని ప్రవర్తిస్తే వీరి మైత్రి ఆదర్శప్రాయంగా ఉంటుంది. మకరరాశి వారి వల్ల వృషభరాశి వారికి అంతగా ప్రయోజనం ఉండదు కాని మకరరాశి వారికి వృషభరాశి వారివల్ల చాలా ప్రయోజనం ఉంటుంది.

మకరరాశి యందు జన్మించినవారికి, మిధునరాశి (మే 22—జూన్ 21) యందు జన్మించినవారికి మైత్రి చాలా అరుదుగా ఉంటుంది. మకరరాశి వారు యెంతసేపూ తమ గొడవే తప్ప యితరులను గురించి అంతగా పట్టించుకొనరు. అది మిధున రాశివారికి నచ్చదు. మిధునరాశి వారి ఆలోచనలు మకరరాశి వారికి సరిపడవు. అందుచేత వీరి మైత్రి నామమాత్రంగా ఉంటుంది. బలవత్తరమైన కారణాల వలన వీరి మధ్యను మైత్రి యేర్పడినా, అది హృదయపూర్వకమైనదిగా ఉండకపోవచ్చును.

మకరరాశి యందు జన్మించినవారికి కర్కాటక రాశి (జూన్ 22—జులై 22) యందు జన్మించిన వారికి సహజమైన మైత్రి ఉంటుంది. మకరరాశి వారు యితరులను నొప్పించకుండా తమ పనులను నెరవేర్చుకొనగలరు. ఆ లక్షణమే కర్కాటకరాశి వారిని ఆకర్షిస్తుంది. కర్కాటకరాశి వారి సున్నితమైన మనస్తత్వాన్ని మకరరాశివారు ప్రేమిస్తారు. అందుచేత వీరి మైత్రి ఆదర్శప్రాయంగా ఉంటుంది. ఇతరుల మూలంగా వీరి మైత్రికి విఘాతం యేర్పడవచ్చును. వీరు కొంత నిగ్రహంతో వ్యవహరిస్తే వీరి మైత్రి ఉభయ ప్రయోజనకరంగా ఉంటుంది.

మకరరాశి యందు జన్మించినవారికి, సింహరాశి (జులై 23—ఆగస్టు 22) యందు జన్మించిన వారికి స్నేహం అరుదుగా ఉంటుంది. మకరరాశి వారు తమ పనుల్ని నెరవేర్చుకొనడానికి సింహరాశి వారితో స్నేహంగా ఉన్నట్లు నటిస్తారు. సింహరాశివారు ఉదారస్వభావులు కాబట్టి దీనిని గమనించినా, అంతగా పట్టించుకొనరు. మకరరాశివారు సాధారణంగా యెదుటివారిని విశ్వసించరు. అది సింహరాశివారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుంది.

ఉత్తరాలు రాసేవారికి మనవి: ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి! కాగితానికి ఒక వయిపునవే రాసి ఉండాలి. రాసినవారి పేరు, చిరునామా తెలుగు అక్షరాలలోనే వ్రాయాలి. వీలయినంత దాకా ఇంగ్లీషు, ఇతర భాషల అక్షరాలు వాడవద్దని లేఖకులకి మనవి చేసుకుంటున్నాము. (సం)

మీరు పుట్టిన ఇంగ్లీషు...

బలవత్తరమైన కారణాల వలన వీరు మిత్రులు అయినా, ఆ మైత్రి హృదయపూర్వకంగా ఉండక పోవచ్చును.

మకరరాశి యందు జన్మించినవారికి, కన్యారాశి (ఆగస్టు 23—సెప్టెంబరు 22) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది వీరి స్వభావాల్లో పోలికలు చాలా ఉంటాయి. వీరిద్దరికీ కూడా మానసిక విషయాల మీద కంటే భౌతిక విషయాల మీదనే ఆసక్తి అధికంగా ఉంటుంది. వీరు అప్పుడప్పుడు ఒకరినొకరు విమర్శించుకున్నా అవసరానికి యేకం కాగలరు. కన్యారాశి వారు మకర రాశి వారిని గౌరవిస్తారు. మకరరాశివారు కన్యారాశివారి యెడల అభిమానాన్ని చూపిస్తుంటారు.

మకరరాశి యందు జన్మించినవారికి తులారాశి (సెప్టెంబరు 23—అక్టోబరు 22) యందు జన్మించినవారికి మైత్రి సాధారణంగా ఉంటుంది. మకరరాశివారు యేదో ఒకవిధంగా తమ పనుల్ని నెరవేర్చుకొనడానికి ప్రయత్నిస్తారు అది తులారాశివారికి నచ్చదు. తులారాశి వారికి ఆలోచనలు అధికంగా ఉంటాయి అది మకరరాశివారికి సహించదు. వీరు యిద్దరూ వ్యాపారంలో భాగస్వాములు అయితే అది ఉభయప్రయోజనకరంగా ఉంటుంది. వీరి మైత్రి వలన యిద్దరకూ మేలు కలుగుతుంది. వీరిలో తులారాశివారు నిగ్రహంతో వ్యవహరించడం అవసరం.

మకరరాశి యందు జన్మించినవారికి, వృశ్చిక రాశి (అక్టోబరు 23—నవంబరు 21) యందు జన్మించినవారికి మైత్రి బాగా ఉంటుంది. వృశ్చిక రాశివారు యితరులతో కలిసిమెలిసి ఉంటారు. మకరరాశివారు కూడా సహృదయతతోనే వ్యవహరిస్తారు. కాని మకరరాశివారు ప్రతివిషయంలోను ప్రతిఫలాన్ని కోరుతుంటారు. అది వృశ్చిక రాశివారికి సరిపడదు. మకరరాశివారు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే వీరి మైత్రి ఉభయ ప్రయోజనకరంగా ఉంటుంది. వ్యాపారంలో వీరి భాగస్వామిత్వం లాభదాయకంగా ఉంటుంది.

మకరరాశి యందు జన్మించినవారికి, ధనూరాశి (నవంబరు 22—డిశంబరు 21) యందు జన్మించిన వారికి మైత్రి అరుదుగా ఉంటుంది. ధనూరాశివారు సాధారణంగా ఆశావాదులు. మకరరాశివారు అప్పుడప్పుడు నిరాశకు లొంగిపోతుంటారు. అందుచేత వీరికి తరుచుగా భేదాభిప్రాయాలు వస్తుంటాయి. ధనూరాశివారు వ్యయం ఎక్కువగా చేస్తారు. మకరరాశివారు మితవ్యయులు. బలవత్తరమైన కారణాల వలన వీరు మిత్రులు అయినా, వీరి మధ్యను సన్నిహితత్వం తక్కువగానే ఉంటుంది. వీరి మైత్రిలో మకరరాశివారు ఉదారంగా వ్యవహరించడం అవసరం.

ఆరోగ్యం వగైరా

ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. శారీరక బలం అధికంగా ఉంటుంది. కాళ్ళకు సంబంధించిన అనారోగ్యం చేస్తుంది. జీవితంలో శ్రమ మీద విజయాన్ని సాధిస్తారు.

వీరికి అదృష్టాన్ని కలిగించేవి

రంగు— నలుపు, ముదర బూడిద రంగు.

ధరించవలసినవి— నీలం, నలుపు రంగు గల రత్నాలు.

సంఖ్యలు—8, 17, 26, 35, 44 వగైరా అని కొందరి అభిప్రాయం. కాని యీ సమయంలో పుట్టినవారు తమ పేరునకు అదృష్టాన్ని కలిగించే మరొక బలమైన సంఖ్యను యెంచుకోవడం మంచిది.

వారాలు— శనివారం.

నెలలు—ఏప్రిల్ 21—మే 21
ఆగస్టు 23—సెప్టెంబరు 22
డిశంబరు 22—జనవరి 20

సంవత్సరాలు (వయస్సు)— 8, 17, 26, 35, 44, 53, 62, వగైరా.

(వచ్చేవారం—కుంభం)

—మహేష్



(గత సంచిక తరువాయి)

'మన పుల్లయ్య వాచీ నాలుగు నిమిషాలకే అయిదు నిమిషాలు తిరిగిపోతుంది. చెల్లయ్య వాచీ యేమో ఆరునిమిషాలకు గాని అయిదునిమిషాలు తిరగదు. అలాంటప్పుడు యే వాచీప్రకారం చప్పట్లు కొట్టాలి మనం? అంతేకాకుండా యెవరి వాచీని బట్టి వాళ్ళు చప్పట్లు కొట్టడం ప్రారంభిస్తే మొత్తం సభలో చప్పట్లు తప్ప యేమీ ఉండదు.'

అప్పారావుకు వచ్చిన సందేహం సరియైనదేనని అందరూ ఒప్పుకొని, అప్పారావు తెలివిని గురించి పొగడ్డం ప్రారంభించారు.

'అయితేం యిప్పుడేం చేయాలి?' అనిప్రశ్నించాడు భజనయ్య.

'చప్పట్లు కొట్టడం సాధ్యం కాదని వెంటనే టెలిగ్రాం యిచ్చివేయడం మంచిది.'అని అప్పారావు సలహా యిచ్చారు.

'చప్పట్లు యింపాజబుల్. మేకింగు అదర్ అరేంజిమెంట్సు' అని భజనయ్య వెంటనే పిచ్చయ్యకు టెలిగ్రాం యిచ్చాడు.

'చప్పట్లు ఎసన్షియల్. సెండింగ్‌సన్మానరావు,' అని మర్నాడు పిచ్చయ్యదగ్గరనుంచి భజనయ్యకు టెలిగ్రాం వచ్చింది.

సన్మాన రావును గురించి యిక్కడ కొంచెం చెప్పడం అవసరం.

'సన్మానరావు అంటే సన్మానాల సలహాదారుడు. సన్మానాలు చెయ్యడం అతనికి ఉగ్గుపాలతోనే తల్లి దండ్రులు నేర్పారని అతనంటే కిట్టనివారు కొందరు అంటుంటారు. సన్మానాలను చెయ్యడం అతను ఉగ్గు పాలతోనే నేర్చు కొన్నాడని చెప్పడానికి సాక్ష్యం యేదీ లేదు కాని సన్మానం చేయడం వలన కలిగే ఫలితాన్ని అతడు నాలుగైదు సంవత్సరాల వయస్సులోనే తెల్సుకొన్నాడని చెప్పడానికి బలమైన ఆధారం ఉంది.

'వాళ్ల యింటిని ఆనుకొని ఒక కిరాణా కొట్టు ఉండేది. అకొట్టు యజమాని చౌకా, బనీను యేమీ లేకుండానే కొట్టువద్ద కూర్చొనేవాడు. నాలుగైదేళ్ళ వయస్సులో సన్మానరావు తరుచుగా ఆ కొట్టువద్దకు వెళ్లి ఆ షావుకారు వీపు గోకుతుండే వాడు. షావుకారు సన్యాసరావుకు బటానీలు, బెల్లం ముక్కలు యిస్తుండేవాడు'

'సన్యాసరావు యీవిధంగా చిన్న తనంలోనే సన్మాన ప్రభావాన్ని తెల్సుకొన్నాడు. తరువాత సన్మానరావు వయస్సుతో పాటే అతను సన్మానం చేసే విధానం కూడా పెరుగుతూ వచ్చింది. చివరకు అతను సన్మానాల స్పెషలిస్టు అయ్యాడు'.

'ఒకసారి అతను ఒక కల్చరల్ డెలిగేషనులో విదేశాలకు వెళ్లి అక్కడ సన్మానాలు జరిగే విధానాన్ని కూడా పరిశీలించాడు. అంతవరకు సన్మానాల స్పెషలిస్టుగా ఉన్న సన్మానరావు దానితో సన్మానాల కన్‌సల్‌టెంటుగా మారిపోయాడు

'సన్మానాలు చేసే విధానాలను తెల్సుకోవడానికి విదేశాలకు వెళ్లడం అవసరమా'? అని కొంత మందికి సందేహం రావచ్చును కాని ఆ సందేహం సరియైనది కాదు. ఇక్కడ యేది జరిగినా, దానికిది విదేశీయ స్పర్శ అంటే తప్ప అది సరిగ్గా ఉంటుందని నాయకులకు నమ్మకం లేదు. అందుకే గదా రోములో జరిగే క్రైస్తవ ఆచారవ్యవహారాలను పరిశీలించడానికి ఒక ప్రతినిధి బృందాన్ని పంపాలని తిరుపతి దేవస్థాన సంఘం ఆలోచించింది'.

సన్మానరావు మర్నాటికి పిడతలపాడు చేరుకొన్నాడు. 'చప్పట్లు కొట్టడానికి అభ్యంతరం యేముంది?'అని అతను భజనయ్యనుప్రశ్నించాడు.'

ప్రతి అయిదు నిమిషాలకు ఒకసారి చప్పట్లు కొట్టాలంటే యెటువంటి చిక్కు వస్తుందో అప్పారావు సన్మానరావుకు వివరంగా చెప్పాడు. అప్పుడు సన్మానరావు యిలాగ అన్నాడు.

'విదేశీయులు తమ పరిశోధనల ద్వారా చందమామను చేరుకో బోతున్న సమయంలో మనం అయిదునిమిషాలకు ఒకసారి యెలాగ చప్పట్లు కొట్టాలా? అని ఆలోచిస్తున్నామంటే అది చాలా చింతించ వలసిన విషయం. దాన్నిబట్టిచూస్తే మనదేశం ఎంత వెనుకపడిపోయిందో తెలుస్తూఉంది'.

'సైన్సు చాలా ముందుకు పోయింది. మనం సైన్సును ఉపయోగించడం ద్వారా యీ సమస్యను పరిష్కరించవచ్చును. అదియెలాగ అంటే సన్మాన సభయొక్క వేదిక మీదను ఒక యెర్ర బల్బు పెడదాం. అది ప్రతి అయిదు నిమిషాలకు ఒకసారి ముప్పై సెకండ్ల పాటు వెలిగేయేర్పాటు చేద్దాం. ఆబల్బు వెలిగినప్పుడల్లా చప్పట్లు కొడితే సరిపోతుంది'

'మీరు చెప్పిందిబాగానే ఉంది కాని కరెంటు ఫెయిలయితే యెలాగ?' అని మళ్ళీ తన సందేహాన్ని వెలిబుచ్చాడు అప్పారావు.

'దానికేం ఫరవాలేదు. భజనయ్యగారు తమవద్ద ఒకయెర్ర జేబు రుమాలును ఉంచుకొంటారు. కరెంటు ఫెయిలయితే ప్రతి అయిదు నిమిషాలకు ఒకసారి ఆజేబురుమాలును భజనయ్యగారు యెగరవేస్తారు. దానిని చూసి చప్పట్లు కొట్టవచ్చును. అదీ గాక కరెంటు ఫెయిలయితే సభనే కొంచెం సేపు వాయిదా వేయవచ్చును' అని సన్మానరావు సమాధానం యిచ్చాడు.

ఈ సూచన అద్భుతంగా ఉందని అప్పారావు

(64 వ పేజీ చూడండి)

గుజరాత్ వరద భీభత్సం


ఆంధ్రలో అనావృష్టిగా ఉంటే గుజరాత్‌లో వరదలు. నర్మదా, తపతి—ఇంకా తొమ్మిది నదులు—ఆగస్టు మొదటివారంలో పొంగాయి. దక్షిణ గుజరాత్‌ని కడిగి పారవేశాయి. ఒక తరం వారికి ఇంత భీభత్సం చూడలేదనిపించాయి.

ఈ వరదల్లో 341 మంది కొట్టుకుపోయారనీ, 19,000 పల్లెలు దెబ్బతిన్నాయనీ, 31,000 పశువులు పోయాయనీ— అధికారుల అంచనాలు. ఇదికాక 4 లక్షల ఎకరాల పయిరు నాశనం అయిందిట ...

రాష్ట్రంలోని 19 జిల్లాలలోనూ 13 వరదల బాధలకి లోనయ్యాయి. వీటిలో సూరత్, బ్రోచ్, బుల్సారులు మరింత దెబ్బతిన్నాయి. సూరత్‌లో జగత్ప్రసిద్ధి పొందిన జరీ పరిశ్రమ నాశనమయిపోయింది

ఈ నష్టం మొత్తం 50 కోట్ల రూపాయల దాకా ఉండవచ్చునని కొందరు అనుకుంటున్నారు. ఇంకా ఎక్కువ అని మరికొందరి అభిప్రాయం.

సూరత్ నగరం మూడుదినాలు వరద నీటిలో మునిగి ఉంది సైన్యం వారి హెలికాప్టర్లు కూడా ఇక్కడ ఈ మూడురోజులూ దిగలేక పోయాయి.




సూరత్ జిల్లాలో వరదకి గురైన పల్లెలలో ఒకదానిని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయి (చిత్రం మధ్యలో చేతులు జోడించి ఉన్నవారు) సందర్శించారు.

బొంబాయి, సౌరాష్ట్రలు బొంబాయి నుంచి విడిపోయాయా అన్నట్లు అనిపించింది ఎందరికో. రయిలు బళ్ళు నడవలేదు, రోడ్లు బురద మయమయిపోయాయి. వంతెనలు కూలిపోయాయి.

చెట్ల కొనల మీద, ఇళ్ళ కప్పుల మీద రోజుల వెంబడి కూర్చుని ఉన్నవారిని రక్షించటానికి అయిదు సైనిక విమానాలు (హెలికాప్టర్లు) వెంటనే వచ్చి వాలాయి. ఈ వరద బాధితులు పాములతో, ఇతర క్రూరజంతువులతో నివసిస్తూ ఉన్నారుట.. ఒక వనిత చెట్టు కొమ్మల మీదనే ప్రసవించిందిట, సూరత్ జిల్లాలో. బుల్సార్ జిల్లాలో కొందరు మనుష్యులతో బాటు ఒక పులి కూడా చెట్టు మీదకి వచ్చి కూర్చుందిట. కాని, పాపం కొంతసేపు తర్వాత, నీటిలో కొట్టుకుపోయిందిట...

ప్రధానమంత్రి, ఉపప్రధానమంత్రి, శ్రీ కె. ఎల్. రావు—అందరూ వరద ప్రదేశాలని పర్యటించారు. ప్రధానమంత్రి భర్త ఫిరోజ్ గాంధీ, శ్రీ దేశాయి ఇద్దరూ బుల్సార్ జిల్లావారే.

దేశం నలుమూలల నుంచీ విరాళాలు వస్తూనే ఉన్నాయి. గుజరాత్ ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు వరద బాధితుల కోసం కేటాయించింది. సరిగ్గా మూడు సంవత్సరాలకింద ఆగస్టులోనే ఇదే ప్రాంతంలో వరదలు వచ్చాయట.



బ్రోచ్ టవున్‌లోని ఒకవీధిలో కూకటివేళ్లతో పెకలింపబడ్డ వృక్షాలు, కూలిపోయిన టెలిగ్రాఫ్ స్తంభాలు

వ్యాసం, ఫోటోలు:
తిరుమళ్ల వెంకటనారాయణ



కష్టకాలం

డి హనుమంతరావు

రామ్మూర్తికి కష్టకాలం వచ్చింది కష్టాలెప్పుడూ ఒంటరిగా రావుట ఎప్పుడొచ్చినా, జంటలు, గుంపులు, ముఠాలుగా వస్తుంటాయి

రామ్మూర్తి పనీ అంతే అయింది పెళ్ళయింది సీత కాపరాని కొచ్చింది రమ్మీలో రోజుకు పాతిక రూపాయలదాకా పోతున్నాయి అసలు రోజూ క్లబ్‌కి వెళ్ళడానికే వీలు పట్టంలేదు యిదివరకులాగ అనుకోకుండా ఎప్పుడుపడితే అప్పుడు సినిమాలు జూడ్డం వీలుపడ్డం లేదు ఏ మంచి హోటలుకో పోయి మునుపు వంకరలు చూబెట్టే మంచి మంచి అమ్మాయిల్నీ చూడ వీలుగావడం లేదు యింకా యిలాంటివే రకరకాల కష్టాలు!

రామూర్తి ఆత్మవిశ్వాసం, మనస్థైర్యం వగైరా మంచి గుణాలున్న మనిషి దేవుళ్ళు, దేవతలు, దెయ్యాలు, గ్రహాలు లాంటివంటే వేళాకోళం చేసేవాడు మన భవిష్యత్తు మన చేతిలో వుంది, మనం చేసే పనులబట్టి మనకి జరిగేవన్నీ జరుగుతుంటా యంటూండేవాడు

అలాంటివాడు కాస్తా, యీ కష్టకాలం వచ్చాక, నామాలు, కుంకంబొట్టు దిద్దిన శాస్త్రులు ఒకాయన దగ్గిరకి వెళ్ళి యేవో ఆకులు, పువ్వులు, అంకెలు వగైరా చెప్పి యేంకామన్నదో తెలుసుకోగోరాడంటే పరిస్థితి ఎంత విషమించిందో వూహించవచ్చు. యింతకీ తేలిందేమంటే, రాహువు, కేతువు కలిసి ఒకే యింట్లో మకాంపెట్టి, యెదురింట్లో వున్న శుక్రుణ్ణి చాలా దుష్టంగా చూస్తుండడం వల్ల యీ అనర్థం యేర్పడింది. శుక్రుడు ఆ యిల్లు ఖాళీ జేస్తేనేగాని రోజులు తిరగవు. అతగాడిచేత ఆ యిల్లు ఖాళీ జేయించాలంటే శాస్త్ర్లాంటి పండితులని భోజన వినోదాల్తో సత్కరించి తృప్తిపరచాలి

వెంటనే రామ్మూర్తి సాసేజెస్, ఆమ్లెట్లు, హాట్ డాగ్స్, యింకా బార్‌బెక్యు వగైరా వగైరా అన్నీ సుబ్బారావు, వెంకట్రావు, కృష్ణమూర్తి సత్యనారాయణ వగైరా మిత్రులకి సుష్టుగా తినిపించాడు. అద్భుత శృంగార భీభత్స రసమయాలైన చలన చిత్రాలు రకరకాల భాషల్లోవి చూబెట్టి తృప్తిపరిచాడు.

యింతజేసినా, శుక్రుడు ఆ యిల్లు ఖాళీ చెయ్యనూలేదు. యువతలవాళ్లు అలా దిక్కుమాలిన చూపులు చూడ్డం మాననూ లేదు

రామ్మూర్తి సంసారంలో అశాంతి రేకెత్తింది.

రాజాలాంటి బ్రహ్మచారి జీవితాన్ని వదిలిపెట్టి, యిందులో యేదో వొలుకుతుందన్నట్టు గంపెడాశతో పెళ్ళాడిన రామ్మూర్తికి యింత త్వరగా యెండమావి తాలూకు కటికనిజం అనుభవంలోకి రావడం భరింప శక్యం గానిదయింది.

రామ్మూర్తి పూర్వాశ్రమంలో కథలు వ్రాసేవాడు. వాటి పూర్వజన్మ సుకృతాన్నిబట్టి కొన్ని అక్కడా యిక్కడా అచ్చుమొగం చూశేవి. కొన్ని చి. కా. బు. (చిత్తు కాగితాల బుట్ట) దాఖలయేవి. వాటి గురించి రామ్మూర్తి యెన్నడూ అంతగా పట్టించుకోలేదు. అయితే, ఒకోసారి మనం యెంత మాత్రం పట్టించుకోనివే, మనని చాలా గట్టిగా పట్టుకుంటూంటాయి.

"కథ చెప్పండీ!" అంటుంది సీత యిద్దరూ ఏకాంతంలో ఏవెన్నెలరాత్రో, ఏ నీరెండలసాయంకాలమో లాన్లో కూర్చొని ఉన్నవేళ, యింకేం మాట్లాడాలో తోచనప్పుడు.

ఆ సాయంకాలమూ అలాగే అడిగింది. వెన్నెల వచ్చింది. నిలువెత్తు చుట్టూ లేచిన హెడ్జింగ్ చాటు లాన్లో మల్లెపందిరి క్రింద గార్డెన్‌చెయిర్స్ వేసుక్కూర్చున్నా రిద్దరూ.

"కథ చెప్పరూ!"

రామూర్తి మొదలు పెట్టాడు.

"ఒక మంచమ్మాయి. ఆ మంచి అమ్మాయికి అంత మంచివాడు గాని మొగుడు. అయినా ఆ అమ్మాయి 'మొగుడు యీజీక్వల్టు దేవుడు' అని నమ్మకొని, అప్పుడప్పుడు ఆ నమ్మకం ప్రకటిస్తూ వీణమీద, దొరికితే పియానో మీద పాటలు కూడా పాడేది. యిలా బృందావన్ గార్డెన్సు లాగ, సిమ్స్ పార్కు లాగ, పబ్లిక్‌గార్డెన్స్ లాగ గడిచిపోతున్న వాళ్ల జీవితంలోకి ఆ అబ్బాయి ఆప్తమిత్రుడొకడు ప్రవేశించాడు!"

"అక్కడికి త్రిభుజం పూర్తయిందన్నమాట!"

"త్రిభుజమో, చతుర్భుజమో నీకప్పుడే యేం తెలుసు ? అడ్డు చెప్పకుండా విను ఆ రెండో అబ్బాయి మహా గొప్పవాడు, ఉత్తముడు పురాణాల్లో ఏ దేవుడ్నో పట్టుకొని పాంటు, చొక్కా తొడిగి, క్రాపు పెట్టి యీలోకంమీదికి తోలేస్తే యెలా వుంటుంది? అంత మంచివాడు మొదటి అబ్బాయికి యితనంటే అయిదు ప్రాణాలూను. యిద్దరూ గోళీ కాయల రోజుల్నించీ చాలా సన్నిహితంగా ఉండేవారు "

"ఆ అబ్బాయి మరింతకాలం యెక్కడున్నాట్ట?"

"యెక్కడో టింబక్టూలో ! అది కథకనవసరం కాని కథకోసం సమయానికొచ్చి అదుకున్నాడు వీళ్ల ఊర్లోనే మకాం. రోజూ వీళ్లింట్లోనే కాలక్షేపం అతని మంచి లక్షణాలన్ని చూసి యీ మంచి అమ్మాయి అతనంటే మంచి అభిప్రాయం యేర్పర్చుకుంది. అది ఉత్తసోదర ప్రేమ అన్న సంగతి ఆమె భర్తకి అర్థం కాలేదు. కిట్టని వాళ్ళు చెప్పిన మాటలుబట్టి వాళ్ల సంభాషణల్లో కొనమాటలు విని, అతని స్నేహితుడు ఆమెని ఏ తేలునుంచో, పామునుంచో రక్షిస్తూండడం చూసి, ఆమె ననుమానించాడు. అజ్ఞానంతో అసూయ పడ్డాడు. యింక అక్క

క్కుంది పౌర్ణమి రాత్రి లాంటి వాళ్ల సంసారంలోకి కారు మబ్బులు కమ్ముకు రాసాగాయి. అతని కసి అంతా స్నేహితుడి మీద తీర్చుకోలేక ఆమె మీద తీర్చుకో సాగాడు."

"మరి యీ రెండో అబ్బాయికి పెళ్లాం, పిల్లలు, సంసారం యేం లేవేమిటి? అస్తమానం పిల్లింటికొచ్చి కూర్చోడ మెందుకు?''

"ఆ అబ్బాయి ఆ జీవితాంతం బ్రహ్మచారిగా ఉండి పోతానని ప్రతిన బట్టాడు. అందుకు కారణాలు చాలా ఉన్నాయి. అదింకో కథ."

"ముందా కథ చెప్పండి''.

"ఆకథ, తర్వాత యింకోసారెప్పుడైనా.యివాళ్టికీ కథగావి. యిందులో శోకరసం అద్భుతంగా పోషింప బడింది. లొంప లేకపోయినా కళ్లంట, ముక్కంట తెగ కారుతాయి నీళ్లు!"

"నాకే రసమూ వొద్దు, సాంబారూవద్దు. ఆకథ కావాలి.''

రామ్మూర్తి కథ మార్చక తప్పింది గాదు.

"స్థలం చాణక్యపురి. సమయం, రంగురంగుల సాయంకాలం. పాత్రలు ఓ మంచి అమ్మాయి, యింకా మంచి అబ్బాయి. ఆ అమ్మాయిని చూసి రతీదేవి తల దించుకోవాలి. ఆమె గొంతు విప్పితే కోకిల సిగ్గుపడుతుంది. పుస్తకాలు చదువుతుంది, వ్రాస్తుంది. పాటలు పాడుతుంది. వ్రాస్తుంది. అలాగని గర్వం గ్రాము కూడా లేదు. శుభ్రంగా వంట చేస్తుంది. కష్టాలొచ్చినప్పుడల్లా దేవుడు దగ్గరకి పరుగెత్తి పాడుతుంది. ముసలి అమ్మ, నాన్న వగైరా యెవరన్నా వుంటే చక్కగా సేవ జేస్తుంది. యింత మంచి అమ్మాయి, ఆ యింకా మంచి అబ్బాయిని చూడగానే మనసిచ్చి పుచ్చుకుంది. ఆ మంచి అబ్బాయి నిజంగా చాలా మంచివాడు. అద్భుతంగా బొమ్మలు గీస్తాడు. టెన్నిస్‌లో మహా మహావాళ్లని ఓడించేస్తుంటాడు. పరీక్షల్లో విధిగా ఫస్టు పాసవడం మాత్రమే కాకుండా యింటికి రాగానే వినయంగా వాళ్లనాన్నకాళ్లకి వంగి నమస్కరించి, అమ్మని కౌగలించుకొని, అదంతా వాళ్ల భిక్ష అంటాడు. రోడ్డు మీద పోతూంటే ఎప్పుడైనా ముసలివాళ్లు, గుడ్డివాళ్లు, కుంటి వాళ్లు మరియు ఆడవాళ్లు ఆపదల్లో యిరుక్కుంటే వెతికి పట్టుకొని రక్షిస్తూంటాడు.

"మీ వర్ణన వింటూంటే నిద్రొస్తోంది! యింతెందుకు? ఆ అమ్మాయి దేశవాళీ సినిమాల్లో హీరోయిన్లాంటిది. ఆ అబ్బాయి పెళ్లికాని అమ్మాయిల నవలల్లో హీరో అంతటివాడు అంటే సరిపోదూ!'' అంటూ ఆవలించింది సీత.

"అయితే కట్ చేసి చెప్తాను విను. అమ్మాయిది అసలు వూరు కలకత్తా. అబ్బాయిది బొంబాయి.'బొంబాయిలో శివసేనవాళ్లు యితర రాష్ట్రాలవాళ్లని రానియ్యరు. ఆ ఊరు అబ్బాయిని కట్టుకొని నువ్వేం సుఖపడతావు?' అని ఆ అమ్మాయిని వాళ నాన్న కూక లేశాడు. కలకత్తాలో రోజూ హర్తాళ్, ఘెరావ్, కాల్పులు వగైరా

కష్టకాలం

జరుగుతుంటాయి. ఆ ఊరు అమ్మాయిని కట్టుకుంటే ప్రమాదం అన్నాడు అబ్బాయి నాన్న. అందుకని, అమ్మాయి అబ్బాయి కలిసి పారిపోయి, హైద్రాబాద్‌లో పెళ్లి చేసుకొని అక్కడే సెటిలయిపోవాలని నిర్ణయించుకొని, విమానానికి టిక్కట్లు కూడా కొనుక్కున్నారు. ఈసంగతి పసిగట్టిన అమ్మాయి నాన్న వెంటనే అమ్మాయిని తీసుకొని తుఫాన్ మెయిలు యెక్కేసాడు. ఆసంగతి తెలియని అబ్బాయి పాపం, పాలం వెళ్లి ఆఅమ్మాయి కోసం నిరీక్షించి నిరీక్షించి, చివరికి హతాశుడై యింటి కొచ్చి, వచ్చిన విరహ గేయాలన్ని భాషల్లోనీ పాడి, ఆఖరికి వాళ్లమ్మ బ్రతిమలాడగా భోజనం చేశాడు. భోజన మయితే చేశాడు గాని పెళ్లిమాత్రం చేసుకోనన్నాడు. జీవితంలో ఎవరన్నా ఒక్కసారే ప్రేమిస్తారన్న పరమ సత్యాన్ని యింట్లో అమ్మకి నాన్నకి బోధించి, యింకా వాళ్లు వినకపోతే, పీడ వదుల్చుకోడానికి టింబక్టూ వెళ్లిపోయాడు. కథ కంచికి. మనం బెడ్ రూంలోకి."

"యింతకీ ఆ అమ్మాయి పేరు రాధేనా?''

రామ్మూర్తి మాట్లాడలేదు. ఏ కథ యెక్కడ యెలా మొదలయినా చివరికి అక్కడే ఆగుతుంది. ఆ మాట వినగానే రామ్మూర్తి గుండెలో బృందావన్ ఎక్స్‌ప్రెస్, డక్కన్ క్వీనూ పోటీలు వేసుకు పరుగెత్తాయి.

రామ్మూర్తి వెన కెప్పుడో వ్రాసిన చాలా కథల్లో నాయిక పేరు రాధ. ఆ రాధ అనేది ఉత్తి నరసమ్మ సుబ్బమ్మ లాంటి పేరేనని, దానికి వేరే ప్రత్యేకత లేదని, బాగుంది గాబట్టి వాడ్డం జరిగిందనీ, అసలా పేరుతో మనిషెవరూ తనకి తెలియదని, రామ్మూర్తి చాలాసార్లు ప్రకటించాడు.

కాని సీత నమ్మదు.

"నేనేం అనుకోన్లెండి. ఆమెవరో యెక్కడుందో చెప్తే చూసి సంతోషిస్తాను. వీలయితే ఆవిడని కలుసుకొని స్నేహంపట్టి, ఆవిడ మంచి గుణాలు కాపీని అలవర్చుకొని తరిస్తాను.'' అంటుంది.

యింకా—

"మీ రెవర్నీ ప్రేమించలేదని నమ్మడానికి నేనేం వెర్రిదాన్నా! ఎనిమిదేళ్లు కాలేజీలో చదివారు. పెద్ద వక్త. కథలు వ్యాసాలు వ్రాస్తారు. నాటకాల్లో వేషాలు వేశారు. విద్యార్థి నాయకులు. యింతాజేసి, ఏ అమ్మాయినీ ఎరగరని ఎవర్నీ ప్రేమించలేదని ఎలా నమ్మమంటారు?'' అంటుంది.

ఏమని సమాధానం చెప్పడం?

"అన్నట్టు నీతో చదువుకున్న అమ్మాయెవరో, వసంత గదూ, యీ వూరు వచ్చిందన్నావు. ఉందా, వెళ్లి పోయిందా? ఒకసారి మన యింటికి పిలవ రాదూ?''

"అది వెళ్లిపోయి రెణ్నెల్లయింది. మాట మార్చాలని యెత్తయితే వేశారుగాని, అది నా దగ్గిర సాగదు!"

యీ సమస్య రోజురోజుకి విషమంగా పరిణమించింది. రామ్మూర్తి మనసు చెల్లా చెదరై యిరవై నాలుగ్గంటలూ యీ సంగతే ఆలోచింప సాగాడు.

డాక్టరు సుబ్బారావు రామ్మూర్తికి బాల్య మిత్రుడు. ఎం. బి. బి. యస్. అయ్యాక యింకా రకరకాల డిగ్రీలు, డిప్లొమాలు పొంది, ప్రాక్టీసు అంతగా లేక పుస్తకాలు వ్రాయసాగాడు. ముఖ్యంగా అతను వ్రాసిన "సుఖ సంసారానికి చిట్కాలు" అనే పుస్తకం చాలా ప్రసిద్ధి కెక్కింది. దాంపత్య జీవనం సుఖంగా సాగిపోవాలంటే యేం చెయ్యాలన్న విషయం పైన యెంతో పరిశోధన జేశాడు. అతని సలహా పొంది చాలా మంది దంపతులు తమ విభేదాలు మర్చిపోయి సుఖశాంతులు పొందారు.

రామ్మూర్తి సుబ్బారావు దగ్గిరకి వెళ్లి తన కొచ్చిన కష్టం చెప్పుకున్నాడు. సుబ్బారావుకి పేషెంట్సుని చూస్తే సరదా. అందులోనూ రామ్మూర్తిని వో స్నేహితుడిగా కాక, రోగిగా చూడగానే యెంతో ఉత్సాహం పుట్టుకొచ్చింది.

"భార్యాభర్తల మధ్య అభిప్రాయ భేదాలు, కలతలు రావడానికి ముఖ్యకారణం, యిద్దరి మధ్య ఎడ్జెస్ట్‌మెంటు, అంటే సర్దుబాటు లేకపోవడం యిది రెండు రకాలు, భౌతికం, మానసికం."

"ప్రస్తుతానికి భౌతికం సంగతి వదిలేసి, మానసికం సంగతి మాట్లాడుకుందాం.''

"యిద్దరు గట్టి వ్యక్తిత్వం ఉన్న మనుష్యుల మధ్య క్లాష్ అంటే వైవిధ్యం రావడం సహజం. మీ శ్రీమతికి ఏమన్నా ఖచ్చితమైన నిశ్చితాభిప్రాయా లున్నాయా?''

"అలాంటివేం ఉన్నట్టు కనబడదు. సినిమాలు చూడ్డం, కనబడ్డ అడ్డమైన పుస్తకాలూ చదవడం, వంట పేరుతో ప్రయోగాలు చెయ్యడం మధ్య మధ్య జోకుల్లాంటివి వెయ్యడం తప్పించి, యింకే గొడవ అక్కర్లేదు."

"అయితే సమస్య చాలా సూక్ష్మంగా తేల్చెయ్యొచ్చు. చాలా సంసారాల్లో జరిగేదేమంటే భార్యాభర్తలు ఒకర్నొకరు చాలా గాఢంగా ప్రేమించేసుకుంటూన్నా ఆ సంగతి ఒకరికొకరు చెప్పుకోరు. అదేలోపం. ఆమె అంటే నీ కెంతో అభిమానం, అనురాగం, ప్రేమ ఉన్నాయని ఆమెకి తెలియాలి. అంచేత వాటిని నువ్వు ఆడపాదడపా ఆ వైనం ప్రకటించాలి. అంటే ఏ పేపర్లోనో అచ్చేయించమని కాదు. నీ చర్యలు, చేష్టలు ద్వారా ఆమెకి తెలియజెయ్యాలి. అందుకు రకరకాల మార్గాలున్నాయి. ఒకటి. మొదటి తారీఖున జీతమంతా ఆమె చేతికిచ్చి యింటి నామే నడుపుతున్నట్టు భ్రమ కలగ జెయ్యడం. రెండు, ఆమెని నీతో సమానంగా చూడ్డం. ఎక్కడికన్నా పోతుంటే నువ్వో ఫర్లాంగు ముందు నడిచి ఆమె చేత పరుగు తీయించ గూడదు. నెమ్మదిగా ప్రక్కగా కబుర్లు చెబుతూ గడపాలి. మూడోది ముఖ్యమైనది. ఆమె నిన్ను తన సౌందర్యంతో, గాత్రమాధుర్యంతో సమ్మోహితుడ్ని చేసినట్టు కనబడ్డం. ఏ పార్కు

బిన్ని అసలు సిల్కు చీరలో స్వప్న లోకాల్లో ఆనందం



చీరను ధరించి
అహ్లాదాన్ని, సౌఖ్యాన్ని, అపురూప
లావణ్యతను అనుభవించాలని కోరే
సుందరాంగులంతా బిన్నీ అసలు
సిల్కు చీరలో ఆ స్వప్నాన్ని కన్నుల
పండువ చేసికొంటారు.
ఎంతో ప్రకాశవంతంగాను, దేదీప్య
మానంగాను, విశిష్టంగాను వుండే
బిన్నివారి అసలు సిల్కు చీర
మీ కల నిజం కావటమే.
బిన్ని అసలు సిల్కు చీరలు
శుద్ధమైన జార్జెట్, సాఫ్ట్ సిల్కు,
షాట్ సిల్కు

bm-4268

కష్టకాలం

లోనో, హోటళ్ళోనో, సినిమాహాళ్ళోనో నలుగురిమధ్యా ఉన్నప్పుడు, యెంతటి అవసరమ యెదురయినా కన్నెత్తి చూడగూడదు. శ్రీమతి చూస్తుండగా. పైగా, ఆమె చేతిని చేతిలోకి తీసుకోడం, కళ్ళలోకి నవ్వుతూ చూడ్డం వగైరా చేస్తేయింకా మంచిది. యెవరూ చూడనివేళ, అనుకోకుండా ఆమె చెంపనో, మెడనో యిట్టే పెదాల్తో తాకావనుకో, ఆమె ఆక్షణంలో కొద్దిగా అలగవచ్చు. కాని లోపల్లోపల మురిసిపోతుంది. యింక పుట్టినరోజు, వివాహ వార్షికం లాంటివి విధిగా వైభవంగా సెలిబ్రేట్ చెయ్యాలి. అందులోనూ సర్‌ప్రైజు ఉండాలి. వో వారంరోజులూరించి చివరికి ఏ పీచుమిఠాయో చేతిలో పెడ్తే మజాలేదు. నువ్వే బహుమతిచ్చినా యేం చేసినా ఆమె నాశ్చర్యానందాలో, ముంచెత్తాలి యింక వీటన్నిట్నీ మించి నాలుగోదింకోటుంది. అది పొగడ్త. 'నువ్వు ఠాగూర్ అంతటివాడివి' అంటే లొంగనివాళ్ళెవరూ లేరు. ఆడవాళ్ళకి అదింకా ముఖ్యం. అడపాదడపా ఆమె అందాన్ని, పాటని, వంటని, నడకని చీరకట్టుని, హెయిర్ స్టయిల్‌ని విశాల హృదయాన్ని, జోక్‌ని వేస్తుయినాసరే మార్చి మార్చి పొగుడుతుండు. యిహచూడు, నీ జీవితంలో మూడు పువ్వులు ఆరు కాయలు పూచి కాయకపోతే నన్నడుగు..''

సుబ్బారావు చాలా హుషారుగా వివరించి, యింకా వివరాలకి తన పుస్తకం చదువుకోమని, 'విత్ ది బెస్ట్ కాంప్లిమెంట్స్' సంతకంపెట్టి యిచ్చాడు.

రామ్మూర్తి ఆ చిట్కాలన్నీ తు.చ. తప్పకుండా అమలు పరిచాడు. ఒక సారి యేదో చిలిపి పని చేసినందుకు సినిమా వదిలిపెట్టి వెళ్ళి కారులో కూర్చుంది. యింకా తర్వాత యెప్పుడూ పబ్లిక్ ప్లేస్‌లో అలాంటి పని చెయ్యనని వాగ్దానం చేసిందాకా అతనితో యెక్కడికీ రాలేదు. యింకోసారి యెప్పుడో ఆమె వంట అద్భుతంగా ఉందనీ నలుడు భీముడు లాంటి వాళ్ళంతా ఆమె దగ్గిర ప్రైవేటు చెప్పించుకోవాలంటూ పొగిడాడు. ఆరోజు ఆమెవంట పొడైె అతనేదో వెక్కిరిస్తున్నాడనుకొని బాధపడి మూడు రోజులు మాట్లాడ్డం మానేసింది.

కష్టాలు గట్టెక్కడం మాటలావుంచి, సుబ్బారావు చిట్కాలు క్రొత్త కష్టాలు తెచ్చిపెట్టాయి.

సుబ్బారావు దగ్గిరకి పరుగెత్తాడు రామ్మూర్తి. కేసులో కాంప్లికేషన్సు వస్తున్నాయంటే సుబ్బారావుకి యెంతో సంబర మేసింది. యిందులో పరిశోధనావకాశాలు చాలా వున్నాయి. యిందులో పరిణామాలన్నీ తన పుస్తకంలో ఓనమూనా కేస్ స్టడీగా యిరికించ వచ్చు.

''ఒరేయ్, రాముడూ, కథ మంచి రక్తి గడుతోంది. యింతకుముందు నేను చెప్పినవన్నీ ఫెయిలయ్యాయంటే ఆశ్చర్యంగా వుంది. అయినా నిరుత్సాహ పడకు. యిది నీకేగాదు, నాక్కూడా, వోడాక్టరుగా పెద్ద సవాలు. అయితే అంతిమ విజయం మనదేనన్న గాఢ నమ్మకం నాకుంది. మనస్తత్వ శాస్త్ర ప్రకారం, రెండు మార్గాలున్నాయి. ఆ రెంటిలో యే ఒక్కటయినా సరే తప్పక పని చేస్తుంది. అయినా రెండూ చెప్తున్నాను. ఒకటి పని చెయ్యకపోతే, అప్పుడు రెండోది ప్రయోగించు. ఎప్పటికప్పుడు, ఏమవుతుందో, పరిస్థితి యెలా మారుతూందో నాకు తెలియజేస్తూవుండు.'' అంటూ రెండు పద్ధతులుపదేశించాడు సుబ్బారావు.

కొద్ది రోజులు గడిచిపోయాయి.

ఆ సాయంకాలం యింటికి రాగానే రామ్మూర్తి మొహం నిండా గాంభీర్యం పట్టించుకొని పేపరు చదవసాగాడు.

''అలా వున్నారేం?'' అంది సీత.

రామ్మూర్తి యింకా బిగిసి కూర్చున్నాడు మాట్లాడకుండా.

''మాట్లాడరేం? ఏం జరిగింది చెప్పండి! దాచడ మెందుకు?''

''దాచేది నేనుగాదు, నువ్వు.''

''ఏం దాచాను? చెప్పి ఋజువు చేశాక అప్పుడు కోపం తెచ్చుకొని శిక్ష వెయ్యొచ్చు. ముందుగా అరువు కోప మెందుకు?''

''నిన్న రాత్రి నువ్వేం పలవరిస్తున్నావో తెలుసా? యెవడో అబ్బాయి పేరు. స్పష్టంగా వినబడలేదు.''

''అబద్ధాలు చెప్పకండి. ఆడపిల్లలు పుడతారుట!'' నవ్వింది.

''నిజం చెప్పు. నువ్వు కాలేజి చదువు వెలగబెట్టావు పైగా పట్నాల్లో ఉండి, ఫాషన్లు వంటబట్టించుకున్న దానివి. నువ్వెవర్నీ ప్రేమించలేదా? పెళ్ళి చేసుకోవాలనుకో లేదా?''

''ఎందుకనుకోలేదు? ప్రేమించాను, పెళ్ళి చేసుకోవాలను కున్నాను''.

''ఎవడ్ని? యిన్నాళ్ళూ యెందుకు దాచావు?''

''యిన్నాళ్ళూ మీరడగలేదు, నేను చెప్పలేద. యిప్పుడు అడిగారు గాబట్టి చెబుతున్నాను, వినండి అతని గురించి చుట్టాలెవరో చెప్పుకుంటూ౦డగా విన్నాను. ఆతర్వాత అస్తమానం అతని గురించే ఆలోచించేదాన్ని. అతని కథలు పడ్డప్పుడల్లా కత్తిరించి అట్టే పెట్టుకొని మళ్ళీ మళ్ళీ చదివేదాన్ని. మా స్నేహితురాలి అక్కయ్య అతనితో చదువుకొంటుంటే ఆమె స్నేహం కూడా పట్టి అతని వివరాలన్నీ సేకరించాను. ఒకసారి వాళ్ళ కాలేజి మాగజిన్లో అతని ఫోటో పడితే ఆమెని బతిమాలి ఆ ఫోటో కత్తిరించి, హాండ్‌బాగ్‌లో దాచుకొని వీలయినప్పుడల్లా చూస్తుండేదాన్ని''

''ఎవడువాడు? యిప్పుడెక్కడున్నాడు? యింత కథా నడిపి ఏమెరగనట్టు నటిస్తావేం?' రామ్మూర్తికి నిజంగానే వొళ్ళు మండింది.

''ఎంత ఏకాంతమయినా పేరెలా చెప్తాను? అతనున్నది యిదుగో, యీగదిలోనే, యిక్కడే నాకెదురుగా ''

''కాయ్!'' రామ్మూర్తి తడబడ్తూ చూశాడు.

''మీసంగతేమోగాని నాకు కొయ్యడం అలవాటు లేదు. కావాలంటే ఋజువు చూపిస్తాను. యిదుగో, నేను సేకరించి వోపిగ్గా కలిపి కుట్టిన మీ కథల పుస్తకము. మీఫోటో.''

రామ్మూర్తికి, అనుకోకుండా, ఏమూల నుంచో గుర్రాన్ని తెచ్చి 'రాజా, ఆటకట్టు' అన్నట్టయింది. కథ అలా ఉన్నట్టుండి వెనక మొగం పట్టడం రామ్మూర్తి కల్లోకూడా ఊహించని విషయం.

''నాకు నిద్రొస్తోంది.'' అంటూ లేచివెళ్ళి మంచమెక్కాడు.

కొద్దికాలం పోయాక.

డాక్టరు చెప్పిన ఆఖరు పద్ధతి ఒక్కటే శరణ్యమనిపించింది. యిదివరకెప్పుడో రామ్మూర్తి ప్రేమించాడనుకొంటున్న అమ్మాయిని ఊహించుకొని అసూయ పడ్తోంది సీత. సీతకేవిధంగానూ సాటిరాని వో అమ్మాయిని చూపించి ఆమె నేతను ప్రేమించిందని చెప్తేస్తే, యీమెను తల్చుకునా తనింత అసూయ పడ్డది అని సీత నవ్వుకుంటుంది. సంసారం సుఖంగా సాగిపోతుంది. అది డాక్టరు పథకం.

''సీతా, నీకో సంగతి చెప్పాలి. యింతకాలం నువ్వడిగినా యేదో వొంకబెట్టి మాట తప్పిస్తూ వచ్చాను. కాని రోజు రోజుకీ మనం సన్నిహితమవుతున్న కొద్దీ, యీ రహస్యం ఒకటి గూడా నీకు చెప్పాలని పిస్తుంది. యిహమీదట మన యిద్దరి మధ్య యే దాపరికాలు ఉండవు''. సీతని ప్రక్కన కూర్చోబెట్టి వో ప్రశాంతమైన సాయంకాలం నెమ్మదిగా మొదలు పెట్టాడు రామ్మూర్తి.

''యిదంతా నాంది యిహ ప్రస్తావన... యేమనగా'' నవ్వింది సీత.

''నీకంతా వేళాకోళంగానే వుంటుంది. కాని యిది నిజంగా చాలా గంభీరమయిన విషయం. ఆ అమ్మాయి మన బంధువుల్లోదే. నాతో కలిసి చదివింది. స్కూల్లో వున్నప్పుడు ఉత్తినే చూసుకొనే వాళ్ళం. కాలేజికి వెళ్ళాక చాటు చాటుగా కలుసుకొని మాట్లాడుకునేవాళ్ళం. నేను పై చదువులకి వెళ్ళాక యిద్దరం ఉత్తరాలు గూడా వ్రాసుకొనేవాళ్ళం. రకరకాల కలలు గనేవాళ్ళం. గాలిమేడలు గట్టాం....''

''స్వప్న సీమల్లో విహరించారు. విరహగేయాలు పాడారు. మేఘాలు, పావురాయిలు, హంసలు, కాకులు పిగ్గైరాల ద్వారా సందేశాలు పంపుకున్నారు. కళ్ళు మూసినా తెరచినా మీకు ఆమె, ఆమెకి మీరు తప్పించి యింకేవీ కనబడ్డం మానేశాయి. అదంతా సరే. ఆతర్వాతేమయింది చెప్పండి. యిప్పుడామెక్కడుంది?''

''చెప్పడానికేముంది? లోకం, దేవుడు, విధి, సంఘం, పెద్దలు, అంతా కలిసి వోర్వలేక విజృంభించి మా ఊహా సౌధాన్ని నేలమట్టం చేశారు మారంగుల కలలన్నీ సాయంకాలం యెండల్లా చీకట్లో కలిసి పోయాయి. మాగుజ్జన గూళ్ళని దిక్కుమాలిన కెరటమొకటి దిగమింగింది ''

''చ్. చ్ చ్ పాపం! యింతకీ యేమయిందో!''

''వాళ్ళనాన్న ఆమెకి పెళ్ళి చేసేశాడు. నేనప్పుడు యెక్కడో దూరంగా వున్నాను.

ఆ అమ్మాయి మా ప్రేమ సంగతి చెప్పడానికి

పెగ్గు పడింది. ఇప్పుడామె యీ వూర్లోనే వుంది. ఈసారెప్పుడన్నా కనబడ్తే చూపిస్తాను.' ఆసారి రావడానికి యెంతో కాలం పట్టలేదు. యెవరో చుట్టాలింట్లో పెళ్ళికి పోతే ఆమె కూడా వొచ్చింది. సీతకి చూపెట్టాడు. ఆమె సన్నగా కొంచెం పళ్లెత్తుగా ఉంటుంది. రామ్మూర్తికి చాలా దూరాన్న బంధువు.

ఆతర్వాత కొన్నాళ్లు యే గొడవాలేకుండా ప్రశాంతంగా గడిచి పోయాయి. యింక కష్టాలన్నీ తీరినట్టే అనుకుంటున్నాడు రామ్మూర్తి.

వో మధ్యాహ్నంపేళ, యింకా నిద్రలేవకుండానే సీత పల్చింది. "యిగుగో, యిలా వొచ్చి యెవ రొచ్చారో చూడండి" అంటూ.

"ఎవరొచ్చారు?"

"రాధ."

రామ్మూర్తి కర్థంగాలేదు. సీత విరగబడి నవ్వ సాగింది.

"యింటికి చూడ్డానికి బంధువులొస్తే వొచ్చి పలకరించక ఆప్రశ్నలేమిటి? లేచి తొందరగా రండి. .. యిన్నాళ్లకి పాతస్నేహితుణ్ణిచూడాలని వచ్చారామె. పాపం! శుభ్రంగా మొగం కడ్గి పౌడరు పట్టించి నీటుగా తయారయి మరీ రండి.

రామ్మూర్తి కప్పుడే కొద్ది కొద్దిగా అర్థ మవ సాగింది.

"ఏమిటి నువ్వనేది? ఆమె వొచ్చిందా? యెందుకు?"

"యెందుకంత ఖంగారు? ఏం, ఆమె రాగూడదా? యెంత అయినా మీ గర్ల్‌ఫ్రెండ్, మాజీ ఫియాన్సీ".

"నుష్. గట్టిగా అనకు. అసలామె యెందు కొచ్చినట్టు?

"యెందుకు రావడమేమిటి? మిమ్మల్నిచూడా లని! నేనే పిలిచాను." సీతకి నవ్వాగడం లేదు.

"సీత, ప్లీజ్. వేళాకోళంగాదు. నేనన్నవేవీ ఆమెతో అనలేదుగద!"

"ఆ అవసరం లేక పోయింది. కాసేపు మాటలు కలిసాక ఆమె తనంతట తానే చెప్పారు, మీకిష్ట మంటే నచ్చలేదన్నారని. సరేనా, యింక రండి."

"డార్లింగ్! నువ్వు చాలా మంచిదానివిటు. ఆ గొడవలేవీ ఆమెదగ్గర యెత్తకేం!" రామ్మూర్తి బ్రతిమాలుకున్నాడు.

"నాకామాత్రం తెలియ దేమిటి? మీరే నేనేదో పసిపిల్ల నన్నట్టు చిత్ర విచిత్రంగా అబద్ధాలాడి నమ్మించాలని జూస్తున్నారు".

సరే, ఆగడం యెలాగో గడిచింది. రోజులు గడిచిపోతున్నాయి. అసలు సమస్య అలాగే వుండి పోయింది. సీత యిదివరకటికన్నా యెక్కువగా ఆ అమ్మాయి' గురించి అడగడం, యెత్తిపొడ వడం సాగించింది. యీ కష్టాల కవతలివొడ్డు అంటూ కనిపించడం లేదు.

ఒకరోజు.

మధ్యాహ్నం భోజనం దగ్గిర సీత మళ్లా ఆమాట యెత్తితే రామ్మూర్తికి కోప మొచ్చింది. విసుక్కు న్నాడు. మాట పెరిగింది. చిలికి చిలికి గాలివాన అయింది. రామ్మూర్తి మనసు పాడయింది. మధ్యాహ్నం ఆఫీసులో కూర్చున్నాడన్న మాటే గాని మనసు పనిలో లగ్నం కావడంలేదు. యీ గొడవ కెలాగో లాగ ముగింపు చెప్పాలి. యెలాగ?

యింటికి తిరిగి వస్తున్నాడు. చెయ్యి స్టీరింగ్ మీద, కళ్లు రోడ్డుమీదా ఉన్నా పరధ్యానం మూలాన త్రాగిన వాడిలాగ అటూ యిటూ తూలుతూ పోతోంది కారు.

ఉన్నట్టుండి, ఏదో క్షణాన్న ఉలిక్కిపడి చూసే సరికి

ఎదురుగ్గా వొడ్లున్నపోతుల బండి వొస్తోంది. దాన్ని తప్పించి పోవాలని దూసుకొస్తున్న సైకిల్ రిక్షా.. యిటు నుంచి మెల్లిగా నిర్లిప్తంగా నెమ రేసుకుంటూ వో అంబోతు. అటు నుంచిపరుగెత్తు కుంటూ రోడ్డుదాటాలని వస్తున్న నాలుగయి దేళ్ల కుర్రాడు.

వెంటనే బ్రేక్ నొక్కాడు. అప్పుడే గట్టిగా వాన జడికొట్టి వెలిసిందేమో, స్కిడ్ అయింది. రిక్షావాడు హఠాత్తుగా ప్రక్కకి త్రిప్పి అంబోతు మీద పడ్డాడు. కారు దున్నపోతుల బండిని అదరగొట్టి, ఫుట్ పాత్‌ని ఢీకొని ఆగింది. పిల్ల వాడు వెనక్కి తిరిగి ఉడాయించాడు. పెద్ద ప్రమాదం జరగ లేదు.

జనం చుట్టూ మూగారు. తలోమాటా అన్నారు. ఆ సన్నివేశంలోంచి బయటపడాలని తెప్ప రిల్లిచూసుకొనే సరికి రామ్మూర్తికి కాలు కదపడం కష్టమయింది. నొప్పి పుట్టింది. యింతలో వెనక నుంచి కృష్ణమూర్తి వచ్చాడు. రామ్మూర్తి కాలు క్షణ క్షణానికి ఎక్కువగా వాచసాగింది. కృష్ణమూర్తి రామ్మూర్తిని హాస్పిటల్‌కి చేర్చాడు. చిన్న ఫ్రాక్చరని, ప్లాస్టరు వేసి, కాలుకదపా కుండా కొన్నాళ్లు హాస్పిటల్లోనే ఉంటే మంచిదన్నాడు డాక్టరు.

రామ్మూర్తి మగతగా మూసుకుంటున్న కళ్లతో కిటికీలోంచి దూరంగా సీత రావడం గమనించాడు.

"నాకెవరూ తెలియదు. నాకసలు యీ ప్రేమాయణాల అనుభవం లేదు. నామాట నమ్ము సీతా." మధ్య మధ్య మూలుగుతూ అస్పష్టంగా కళ్లు మూసుకుని కలవరిస్తున్న రామూర్తిని చూడగానే సీత మనసు ద్రవించింది. కళ్లలో నీళ్లు తిరిగాయి.

"ఏమండీ, ఏమండీ" అంటూ రామ్మూర్తికి మెలుకువ తెప్పించింది.

సీతని చూడగానే రామ్మూర్తి నీరసంగా నవ్వాడు.

"సినిమాల్లో అయితే, వొంట్లో యెక్కడ దెబ్బతగిలినా తలకే ప్లస్ మార్కు పట్టీ వేస్తారు చక్కగా. యీ డాక్టర్లకి చెప్పే డైరెక్టరెవడూ లేక కాలుకి దెబ్బతగిలితే దాన్నే పట్టేశారు."

"చాల్లెండి, హాస్యం! యెంత ప్రమాదం తప్పింది. ! నేనేదో తమాషకి ఏడిపించాలని యేదో అంటే, మీరది పట్టుకు మనసు పాడుజేసు కొని యాక్సిడెంట్లు చేస్తారా?" కోపంగా బాధగా అని, వోసారి గట్టిగా చీది రుమాలో ఆ కళ్లూ, ముక్కూ తుడుచుకుంది.


"ఏడిపించడానికని ముందే చేస్తే, కాసేపు నవ్వుకొని సంతోషించేవాణ్నిగా!" అన్నాడు రామ్మూర్తి.


ఆ మర్నాడు చూడ్డానికొచ్చిన డాక్టరు సుబ్బారావు తో రామ్మూర్తి చెప్పాడు—

"ఒరేయ్, సుబ్బా, నీవు పుస్తకానికి నో అనుబంధం పెట్టి, యింక మీదట చిట్కాలన్నీ విఫల మయితే ఏ కాలో చెయ్యో విరగ్గొట్టుకొనో, యింకోలాగో హాస్పిటల్ జేరాలని వ్రాసెయ్యి. ఆదెబ్బతో విరోధాలు వగైరా లన్నీ తుడుచుకు పోతాయి! అంతకన్నా గట్టి మందింకొకటిలేదు!"

మొత్తానికి రామ్మూర్తి కాలు విరిగాక, శుక్రుడు ఆ యిల్లు ఖాళీ చేశాడు. యువతలివాడ్ని దుష్టంగా చూడ్డానికింకెవరూ దొరక లేదు.

రామ్మూర్తి కష్టాలు గట్టెక్కాయి. ●





ఎవరి వాత్సల్యం గొప్పది?

— బులుసు వేంకటరమణయ్య


తల్లిదండ్రులకు తమ బిడ్డల్నమీద వుండే వాత్సల్యం–అంటే ప్రేమ ఎంతో గొప్పది తమ బిడ్డల సుఖంకోసం ఎంతో ప్రయత్నిస్తారు. ఎన్ని బాధలయినా పడతారు. అయినా ఆ వాత్సల్యంలో తర–తమ భావాలు ఉండడం కద్దు. తండ్రికి జ్యేష్ఠపుత్రుడి మీద ప్రేమ ఎక్కువ అనీ, తల్లికి కడసారి కొడుకుపై అభిమానం అధికమనీ అంటారు. అయినా కొన్ని సందర్భాలను బట్టి చూస్తే పైతృకవాత్సల్యం మించి పైవాళ్ల వాత్సల్యం కానవస్తుంది.


రుచికుడు అనే మునికి ముగ్గురు కుమాళ్లు. పెద్దకొడుకుమీద తండ్రికి గాఢమైన ప్రేమ. కడసారి కొడుకుమీద తల్లికి ప్రేమ. మధ్యముడు శునశ్శేపుడు! అతని మీద తల్లిదండ్రులకు ఎక్కువ ప్రేమ లేదన్నమాట! ఇలావుండగా అంబరీషుడనే రాజు నరమేధాన్ని చేయదలచి యాగపశువు కోసం దేశాలు తిరగసాగాడు. ఇలా తిరుగుతూ తిరుగుతూ రుచికునివద్దకు వచ్చి, 'నీకు లక్షగోవులను యిస్తాను; యాగపశువుగా నీ కుమారుణ్ణి ఒకణ్ణి యియ్యవలసినది' అని కోరాడు. రుచికుడికి గోవులమీద ఆశ పుట్టింది. 'పెద్దకొడుకునుమాత్రం నేను ఇవ్వలేను' అన్నాడాయన. 'చిన్న కొడుకును నేనంతకన్నా యివ్వలేను' అని అతని భార్య అన్నది. ఇక— ఇద్దరికీ అక్కర్లేనివాడు మధ్యముడైన శునశ్శేపుడే కదా!

శునశ్శేపుడు సంగతిని గ్రహించి అంబరీషుడితో 'ఓరాజా! నీవు మా తండ్రికి లక్ష గోవులూ యియ్యి. నేను యాగపశువుగా వస్తున్నాను' అన్నాడు. రాజు గోవుల్ని యిచ్చి రుచికుణ్ణి తృప్తిపరచి శునశ్శేపుణ్ణి తీసుకుని వెళ్లిపోతున్నాడు. మార్గంలో వీరిని విశ్వామిత్రమహర్షి చూడడం తటస్థించింది. సంగతి యేమిటని అడిగాడాయన. 'తల్లిదండ్రులకు అక్కర్లేని నేను యీ రాజుయాగ పసువుగా వెళ్లుతున్నా' నని శునశ్శేపుడు చెప్పగా, ఆ మహాముునికి జాలి వేసింది. శునశ్శేపునికి బదులుగా తన కొడుకులలో ఒకర్ని వెళ్లవలెనని విశ్వామిత్రుడు ఆదేశించాడు. కాని, ఒక్కరూ ఇష్టపడలేదు. అప్పుడు విశ్వామిత్రుడు ఆలోచించి శునశ్శేపుడికి ఒక మంత్రాన్ని ఉపదేశించి దాన్నే జపిస్తూ వుండాలనీ, అలా చేస్తే ఏ అపాయమూ కలగదనీ చెప్పాడు. శునశ్శేపుడు యూపస్తంభానికి కట్టబడినప్పటికీ, కొద్ది క్షణాల్లో ప్రాణాలుపోయే స్థితి వచ్చినప్పటికీ–మంత్రోచ్చారణను మానలేదు. అప్పుడు దేవేంద్రుడు ప్రత్యక్షమయి, పశువిశసనం–అంటే పశువధ జరగకుండానే యాగం పరిసమాప్తమయిన ఉత్తమ ఫలాన్ని అంబరీషునికి అనుగ్రహించాడు.

రాజు, వెంటనే శునశ్శేపుని కట్లు విప్పించి, గౌరవించి పంపివేశాడు.

విశ్వామిత్రుడు కోపిష్టి అనీ, తొందరపాటు కలవాడనీ అందరూ అనుకుంటారు కాని, అతనికి ఇతరులపై వుండే వాత్సల్యం హద్దు లేనిదని యీ గాథవల్ల తెలుస్తున్నది. ●


పశ్చిమ జర్మనీలో యిటీవల జరిగిన ప్రపంచ కళా వైభవ ప్రదర్శనలో గత 30 శతాబ్దాల కళా ఖండాలని, శిల్పాలని ప్రదర్శించారు. అందులో భారతదేశం నుంచి వెళ్ళిన నటరాజ విగ్రహం అందర్నీ ఆకర్షించింది. (యు. సి. ఎస్.)



జరిగిన కథ

రెండో పెళ్లివాడయిన గోపాలంతో సుభద్ర పెళ్లి జరిగింది అతనికి ఆమెతో వయసయిన కొడుకు శ్రీనివాస్ ఉన్నాడు గోపాలం మరణం, శ్రీనివాస్ చదువు సుభద్రని కష్టాలపాలు చేశాయి, జగదీశ్ ఆమెని మోసం చేశాడు తత్ఫలితంగా ఆడపిల్లని కంటుంది ఫకీరు పంచలో ఆమెకి ఆశ్రయం లభిస్తుంది రాజేశ్వరి శ్రీనివాస్‌ని వెతుక్కుంటూ వస్తుంది ఇద్దరూ పెళ్లి చేసుకోవాలనుకుంటారు రాజేశ్వరికూడా ఉద్యోగంలో చేరింది అక్కడి పరిస్థితులు నచ్చక మళ్లీ విరమించుకున్నది ఫకీరు మరణిస్తాడు రాజేశ్వరి శ్రీనివాస్‌తో పంతంకట్టి అమ్మగారింటికి వెళ్లిపోతుంది అక్కడ దేవదాసు ఆమెతో పరిచయం పెంచుకున్నాడు

14

శ్రీనివాస్‌కి,

ప్రేమగా వ్రాసే ముకుందం నమస్కారాలు.

నీ గురించి నాకు తెలియని కబురు అంటూ లేదు నిన్ను చూస్తే నాకు బాధ, జాలి నీకే భగవంతుడు యిన్ని కష్టాలెందుకు యిచ్చాడంటావు? చూడు శ్రీనివాస్ నేను చాడీలకోరుననీ, మరేదో మరేదోఅని, అంచనా వేయకు నేను నీ శ్రేయోభిలాషిని నాటకాల్లో నారదుడిపాత్ర వేసినంత మాత్రంలో కలహ ప్రియుడిని అనుకోకు. నా కర్తవ్యం యిది అని గట్టినమ్మకం కుదురితే గానీ నేను యేవిషయాల్లోనూ జోక్యం చేసుకోను. మరోమాట. ముందు నన్ను అర్థం చేసుకో నామాటల్లో యదార్థం గ్రహించు. అంతే కానీ నన్ను తేలికగా జమకట్టకు 'యేవిటీ బోర్' అనుకోకు, అసలు విషయానికి వస్తున్నాను.

చాలారోజులకి నీ కుంటుంబానికీ రామదాసు కుటుంబానికీ మధ్య కలహాలు రూపు మాసి పోయాయనే విషయం సంతోషంగానే అనిపించింది రాజేశ్వరిగారు పుట్టింటికి రావడం నాభార్య చెప్పింది అంతవరకూ మంచిదే. ఒకవిషయం రాసిందుకు జంకుతున్నాను. అయినా తప్పదు గతంలో మీ పిన్నిని దేవదాసు కొన్నాళ్ళు వుంచుకున్నాడు. నేను దెప్పుతున్నాననుకోకు. కూలిపోయే నీ సంసారం నిలబెట్టే బాధ్యత స్నేహితుడిగా తీసుకుంటున్నాను యేమైనా అనుకో వాడితో ఆ దౌర్భాగ్యుడితో సినిమాలకీ షికార్లకీ రాజేశ్వరిగారు వెడుతున్నారంటే వాడి సహృదయాన్నిగానీ యీ ఆవిడ విశాల దృక్పథాన్నిగానీ నేను హర్షించను. దీంట్లో రామదాసు భార్య పాత్ర యెంతో వూళ్లో అందరూ చెప్పుకుంటున్నారు. చేతులు కాలకముందే జాగ్రతపడు కళ్ళు తెరచి వెంటనే బయలుదేరి వచ్చేయి.

నేను నీ వాడిని

—ముకుందం.

శ్రీనివాస్ చేతిలో వుత్తరం చదివి, రాజేశ్వరి తల వాల్చేసింది. ఒకటొకటిగా రాజమండ్రీ వెళ్లిన దగ్గరనుంచి వచ్చే వరకూ విషయాలు రాజేశ్వరి కళ్లల్లో కదిలాయి. నిజమే తను తిరిగింది దేవదాసుతో. రాజేశ్వరి కూర్చుండి పోయింది. స్తంభించి పోయినదానిలా ఆవుత్తరం, ఆ గతం కళ్ళముందు కదిలి మాయం అయ్యాయి అప్పుడు శ్రీనివాస్ తనని యేవీ అనలేదు

శ్రీనివాస్ దృఢనిశ్చయానికి వచ్చేశాడు. అతనిమాటకి తిరుగులేదు యింక రాజేశ్వరి కూడా విసిగిపోయింది అవతల అయస్కాంత శక్తి కొన్నివేల ఆశ్వీక శక్తులతో పట్టుకుని లాగుతూంటే తన కళ్లముందు మామూలు యిసుక రేణువులా కనిపిస్తున్నాడు ఈ శ్రీనివాస్ యింక తెగతెంపులు చేసుకోవడమే మంచిది .

'నారాయణ బాబుదగ్గరికి పద'

మారు మాట్లాడకుండా శ్రీనివాస్‌ని అనుసరించింది.

శ్రీనివాస్ కళ్లనీళ్లతో జరిగింది పూర్తిగా చెప్పాడు. నారాయణబాబు వూరడింపుగా అన్నారు! పోనీ శ్రీనివాస్ స్త్రీకే యిష్టంలేకపోతే సమాజం యేం చేయగలదు.

చంద్రవహిళికూడా చెప్పాడు నీ స్థితి .. ఆయస్కాంతశక్తిలా ఆవిడను నీ వైపు తిప్పుకుందుకు ప్రయత్నం చేశావు. వేనూ అడుగు తాను యేమంటుందో?'

రాజేశ్వరి యెదురుగా వచ్చి కూర్చుంది. నారాయణబాబు నెమ్మదిగా అడిగారు! 'చూడు, రాజేశ్వరీ నా తల జీవిత అనుభవాలతో

పెండిపోయింది. మా సమాజంలో యింత వరకూ ఇలా జరగలేదు. యిద్దరికీ యిష్టం అయి చేసుకున్నారు. గృహాన్ని దేనికి ఛిద్రం చేసుకుంటారు?

'పిల్లడు మీ యిద్దరి మధ్యా పాడై పోతాడు. వాడికోసం అయినా నువ్వు కాపు రాన్ని చక్కబెట్టుకోవాలి. సమిధలో దీపం లాంటి సంసారాన్ని రెండు చేతులూ అడ్డుగా పెట్టుకుని ఎప్పటికప్పుడు యేగాలి వాటూ తగలకుండా రక్షించుకుంటూ దీపాన్ని ఘనం యెక్కకుండా చూడాలి యిలా గాలి వాటుకు వదిలేస్తే ఆరిపోయి, వొత్తి కొడి గట్టుకు పోయి ఆలంబన లేని తీగలా వడిలి పోతుంది ఆలోచించు తల్లిగా నీ బాధ్యత యెంతైనా వుంది పిల్లడి విషయంలో.

'యింక నేనేవీ ఆలోచించలేను బాబు గారూ. గొర్రె తోక బెత్తెడులాంటి ఆయన జీతంతో నేను సుఖపడలేను'

'డబ్బు రక్షిస్తుందా?', నారాయణ బాబుకే ఆశ్చర్యం వేసింది.

'మీకు తెలీదు. నాకు కట్టుకుందుకు బట్టలు లేని సమయంలో దేవదాసు తెచ్చి యిచ్చిన బట్టలు చూసి ఆయన నన్ను అనరాని మాటలు అన్నారు'.

నారాయణబాబు గుబురు మీసాల చాటున వేదాంతిలా నవ్వారు 'స్త్రీ సహన మూర్తి రాజేశ్వరీ. పురుషుడు యెన్ని తప్పులు చేసినా సమర్థించుకు పోగలిగే ఔదార్యం ఆవిడకు పుట్టుకతో భగవంతుడు పెట్టాడు. కానీ పురుషుడు అలాకాదు. తనది అనుకొన్న వస్తువును తనే పూర్తిగా అనుభవించాలనుకుంటాడు ఆ వస్తువుమీద యింకొకరి నీడను కూడా పడనివ్వడు నువ్వు చేసిన పని యేమంత సబబైనది కాదు'


'మీరూ పురుషులు అందుకే వెనకేసు కుని వస్తున్నారు. నేను యింక అతనితో కాపురం చేయలేను నాకు యిష్టం లేదు'

'నీ అభిప్రాయం?' యెదురుగా అంత వరకూ తలదించుకుని కూర్చున్న శ్రీని వాస్‌ని అడిగారు నారాయణబాబు

'నేను యింక యిలా సంసారం చేయ లేను ఆవిడ యిష్టప్రకారం విడాకులకి యేర్పాటు చేయిస్తాను. పిల్లడిని మాత్రం యివ్వను నేను.'

'యేమిటో పెద్దవాళ్లం, సమాజం నిర్వ హించేవాళ్లం అనీ, నాలుగు కాపురాలు నాలుగుకాలాలపాటు నిలపాలనే అనుకుంటూ వుంటాం కానీ యేం యేంలాభం? మా ఆశయాలూ, మా ఆదర్శాలూ యిలా మట్టికొట్టుకుపోతున్నాయి. మీరింత త్వరగా యిలా చీలిపోతారని' నారాయణబాబు కళ్లల్లో నీళ్లు చిప్పిల్లాయి. ముని గోటితోవిగాటి పుస్తకాన్ని అలాగే చేతిలో వుంచుకుని లోపలికి వెళ్లిపోయారు. ఆయన కిక వాళ్లతో సంబంధం అనవసరం అని పించింది

రాజేశ్వరి పిల్లడి విషయంలో తొట్రు పడలేదు. తన భవిష్యత్ బంగారు కలశంలా వుంటుంది. అందులో బాబు పాత్రవుంటే ఆ కలశంలో వున్న అమృతం హాలాహలం కావచ్చును. తను స్వయంగా రామదాసు విషయంలో అనుభవించిందికూడా యిక పైని జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకో కూడదు బాబు తనకి పుట్టలేదను కుంటుంది కాకపోతే పురిట్లోనే సంధి కొట్టుకుపోయాడనుకొంటుంది రాజేశ్వరిలో



స్వార్థం పరవళ్ళు త్రొక్కుతూ స్త్రీలో లాలిత్యాన్ని, కరుణనీ, కరిగించేసి కఠిన శిలగా మార్చేసింది.

రెండురోజులాగి రాజమండ్రీ వెళ్ళిపోయింది బాబుని వదిలేసి. శ్రీనివాస్ స్టేషన్‌వరకూ వెళ్ళి రాజమండ్రికి టిక్కెట్టు కొనియిచ్చి బాబుతో యింటి ముఖం పట్టాడు. దారిలో నారాయణబాబు యింటిముందు ఆగాడు.

అప్పటికీ ఆయన గీతాపారాయణం చేస్తున్నారు. 'ఎవరూ శ్రీనివాసా' అన్నారు. లాంతరువత్తి పెద్దది చేస్తూ.

'అవును బాబుగారూ! శ్రీనివాస్ చేతుల్లో ముఖం దాచుకుని పసిపిల్లడిలా భోరున యేడ్చాడు. బాబు వొడిలో నిశ్చింతగా నిద్రపోతున్నాడు.

నారాయణబాబు అతని భుజంమీద చేయి వేసి మనం చేసుకొన్నదానికి ఎవ్వరో కాదు శ్రీనివాస్ యీ జన్మది యీ జన్మలోనే అనుభవించాలి. కలియుగం యింత దారుణంగా లేకపోతే పరమాత్ముడికి మరో అవతారానికి అవకాశం వుండదు' అన్నారు.

'నేనేం చేశాను బాబుగారూ?'

'నువ్వు నేమీ చేయలేదు. ఆవిడ కళ్ళకి ధన పొరలు కమ్మేస్తే ధనాశతో సర్వం మరచిపోయింది.'

'యింక నాదగ్గరికే రాదంటారా.'

'యెంత పిచ్చివాడివి. తెగతెంపులు చేసుకుని వెళ్ళిపోయాక యింకా యెందుకు

మొగలి పొదలు

ప్రాకులాడుతావు. వకీలుతో సంప్రదించు. నేను యిటువంటివాటికి ప్రోత్సాహం యివ్వకూడదు, అయినా న్యాయాన్యాయాలు ఆలోచించాల్సిన బాధ్యత నామీద వుంది. పదిమంది ఆవిడ నిన్ను పెట్టిన అవస్థలు చెప్పగా విన్నాను. అందుకే చెబుతున్నాను' శ్రీనివాస్ పదిగంటలు దాటుతూంటే యింట్లో అడుగు పెట్టాడు. రాజేశ్వరి తాలూకు జ్ఞాపకాలు అతన్ని చిత్రవధ చేస్తున్నాయి. ఒకప్పుడు రాత్రి పదిగంటలు కాగానే పళ్ళరసం, పాలు వీటితో తనని అమరలోకాలకి తీసుకువెళ్ళి అక్కడ స్వర్గ సౌఖ్యాలు చూపించింది. కానీ యిప్పుడు కొండ చివరివరకూ తీసుకుపోయి యేమరు పాటున వున్నప్పుడు కందకాల్లోకి తోసేసింది. అతని అణువణువూ బాధగా గిలగిలా కొట్టుకుంటోంది. ఒకటికి రెండుసార్లు లేచినా బాబు యేడవలేదు. పైపెచ్చు బ్రతుకులో మాధుర్యాన్ని రుచి చూసి యిప్పుడు కోల్పోయి యెక్కడా దాని తాలూకు స్మృతులైనా మిగలకపోతే శూన్యంలోకి చూస్తూ మునికాళ్ళమీద చేతులు వుంచుకుని విధీ విరామం లేకుండా కన్నీరు కారుస్తూనే వున్నాడు శ్రీనివాస్. అసలు ప్రభాకరం వుంటే రాజేశ్వరి ఆటలు సాగేవా? శ్రీనివాస్‌కే నవ్వు వచ్చింది. భవిష్యత్ యిలా

వుండాలనే కాబోలు భగవంతుడు మాయం చేశాడు మర్మం లేని ప్రభాకరాన్ని. మంచం మీద పక్క చెల్లాచెదరై పోయి వుంది. బెడ్‌రూమ్ లైట్ కాంతి యిప్పుడు మరీ చీకటిగా అనిపిస్తోంది. రోజూ యీవాల్టికి అగరొత్తుల ఘుమఘుమలతో యిల్లు ఘుమ్మెత్తి పోయేది. యేవీ ఆ రోజులు? శ్రీనివాస్ చెంప మీద చేతులు పడ్డాయి. చిన్నచిన్న చేతుల్తో బాబు తండ్రి మొహం లోకి చూస్తున్నాడు.

*　　*　　*

శ్రీనివాస్ కళ్ళ ముందు రాజమండ్రీ రైలు యెక్కే ముందు రాజేశ్వరి కదిలింది. చెదిరిన ముంగ్రుటుకలు, కొద్దిగా నీరసించిన మొహం బాబుని కన్నెత్తి కూడా చూడ లేదు. చంద్రమౌళి వొకటి రెండుసార్లు అన్నాడు. 'ఎందుకైనా మంచిది శ్రీనివాస్ దీపం వుండగా యిల్లు చక్కబెట్టుకోవాలి. రేపు నీమీదే కేసు బనాయించగలదు. కోర్టులో నిన్ను దోషిగా నిలబెట్టే సాహసం నీ భార్యకి వుంది. యిలా అంటున్నానని మరో విధంగా అనుకోకు. నీకు మనస్ఫూర్తిగా రాజేశ్వరిని వదిలేయాలని వుందా'.

శ్రీనివాస్ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి అప్రయత్నంగా: 'నాకు అసలు ఆ వుద్దేశ్యం లేదు మగవాడిని నన్ను రెచ్చగొడుతూ ఆ దేవదాస్‌తో తిరుగుతూంటే భరించ లేక పోయాను. కానీ నేను రాజేశ్వరీ వొకళ్ళని వొకళ్ళం అర్థం చేసుకున్నాకే పెళ్ళి చేసుకున్నాం. యిలా జీవితం మధ్యలో తను ఆగిపోతుందనుకోలేదు. నాకు తనని వదలి వుండగలిగే ధైర్యం, వోపికా రెండూ లేవు'.

'తనే కాదని వెళ్ళిపోయాక మవ్వేం చేయగలవు?'


'ఆ ప్రయత్నం కూడా చేశావు కద'.

'ఒకటికాదు రెండుమూడుసార్లు నేను తనని రప్పించాను. నారాయణబాబు ద్వారా తిరుమలగిరిలో వుండగా, మరోసారి రాజమండ్రిలో దేవదాసుతో తిరిగాక కూడా'

'నేనో సంగతి చెబుతాను వింటావా?' చంద్రమౌళి అన్నాడు.

'తప్పకుండా యేమిటది చెప్పవోయ్' శ్రీనివాస్ ఆత్రంగానే అడిగాడు.

'రాజేశ్వరి రెండుమూడు రోజుల్లో వెళ్ళిపోతుందని నారాయణబాబు అన్నారు.







Blue Seal TALC
Blue Seal TALC
WITH HEXACHLOROPHENE

మొగలి పొదలు

'వాళ్ళముందు తనకి యిష్టంలేదని విష
యం కాగితంమీద వ్రాయించి వుంచుకో!

'అదెందుకు?'

'నీమీద అన్యాయంగా నేరారోపణ చేసేం దుకు వీలు వుండదు ఎందుకైనా మంచిది అలా వ్రాయించి వుంచుకుంటే'

'నాకెందుకో యిష్టంలేదు చంద్రవౌళీ. పోనీ తనంతట తను పశ్చాత్తాపంతో తిరిగి రావచ్చును. అప్పుడు నేను వెళ్ళగొట్ట గలనా'

'తను వస్తుందనే అనుకుంటున్నావా'

'నాకేవిటో నమ్మకం వుంది' శ్రీనివాస్ స్వరంలోనే కనిపిస్తోంది ఆ నమ్మకం.

'పోనీ నీయెదుటే నేను మళ్ళీ కను క్కోనా'

'అలాగే'

యింట్లోకివచ్చి టేబిల్‌కి కొంచెం దూరంలోవున్న కుర్చీమీద చంద్రవౌళి కూర్చున్నాడు. శ్రీనివాస్ అతనికి దగ్గరగా చాపమీద కూర్చొని రాజేశ్వరిని పిలిచాడు. భుజంమీదుగా కొంగువేసుకుని చంద్ర వౌళికి ఏదురుగా నిలబడింది.

చంద్రవౌళి గొంతు సవరించుకుని నెమ్మదిగా అన్నాడు! 'చూడమ్మా నీమీద మాకెవరికీ యెటువంటి ద్వేషంలేదు. నీకు నిజంగా యిష్టంలేదా శ్రీనివాస్‌తో కాపు రం చేయడం' రాజేశ్వరికళ్ళు శ్రీనివాస్ వైపు మళ్ళాయి.

'శ్రీనివాస్‌కాదమ్మా చెబుత నాకు నారా యణబాబు అన్నారు నాతో. నీకు యిష్టం లేదా'

'ఆ సంగతి నారాయణబాబుతో చెప్పాను నేను'

'అయితే తెగతెంపులు చేసుకోవాలనే వుందా'

'అవును', రాజేశ్వరి చిరాకుగా అంది.

'పిల్లడు యేమైపోతాడో ఆలోచించ లేదమ్మా నువ్వు' చంద్రవౌళి నెమ్మదిగా వాకటొకటే అడుగుతూంటే రాజేశ్వరికి కోపం కట్టలు తెంచుకుంది 'ఆ విషయా లన్నీ నేనూ ఆయనా వుండగానే నారాయణ బాబు అడిగారు.'

'నేను శ్రీనివాస్‌కే కాదు నీకూ స్నేహి తుడిలాంటివాడినే. పిల్లడికోసం అయినా కాపురం నిలబెట్టుకోకూడదా'

'ప్లీజ్ మీరు యిదే చెప్పదలుచు కుంటే యింక నేను యిచ్చే సమాధానాలు యేమీలేవు'

'అయితే కోర్టుద్వారా తెంపుకోవడం మంచిదేమో ఈ సంబంధం'

'నాకు యిష్టమే'

'నీకే యిష్టంలేదా లేక శ్రీనివాస్ కూడా యీ కాపురం చేయడానికి యిష్టపడడం లేదా?'

'ఆయన సంగతి నాకు తెలీదు. నా కైతే యిష్టంలేదు'

'ఆమాట కాగితంమీద రాసి యిస్తావా'

'మీాకు అవసరమా అది'

'శ్రీనివాస్ నాకు స్నేహితుడు. అతని కోసం నేను అడుగుతున్నాను యిస్తావా రాజేశ్వరి. యిదేమీ బలవంతం కాదు, నీకు నచ్చితేనే అలా చేయి'

'నేను రాసి యిస్తాను'

శ్రీ చంద్రవౌళిగారి

సమక్షమున రాజేశ్వరి వ్రాయు లేఖార్థ ములు. నాకూ శ్రీ శ్రీనివాస్‌గారికి ఉర్వ సమాజంలో జరిగిన వివాహంలో కొన్ని కుటుంబ కలహాల కారణంగా నాకుగా నేను యీ సంబంధాన్ని త్రెంచుకోవడానికి యిష్ట పడుతున్నాను. మాతృప్రేమ చంపుకోలేని నేను మధ్యవర్తి శ్రీ చంద్రవౌళిగారి ద్వారా చిరంజీవి బాబు క్షేమ సమాచారాలు మాత్రము తెలుసుకోగోరుతున్నాను కాని శ్రీనివాస్‌గారితో నాకు యెటువంటి సంబంధమూ వ్రాతపూర్వకముగా కాని, ముఖాముఖి మాట్లాడుటగాని యిష్టము లేని కారణమున యీ విధముగా చేయనై నది.


ఇట్లు
రాజేశ్వరి.

ఉత్తరం చదివి చంద్రవౌళి అన్నాడు: 'మధ్యలో బాబు ప్రశక్తి దేనికి? నేను యివాళ యీ వూళ్లో వుంటాను రేపు మరో వూరు వెళ్ళ వచ్చును. నాకు శ్రీనివాస్ రాయడం నేను నీకు రాయడం యిది జీవితాంతం జరిగేంత లేలిక విషయం కాదు.'

'ఆయన పిల్లడిని యివ్వనంటున్నారు మరి.'

'న్యాయంగా తల్లితో పిల్లడు వుండడం రివాజు. కాని శ్రీనివాస్‌కి దూరంగా నీకు వాడిని తీసుకు పోవాలనే వుందా'.

రాజేశ్వరి ఆలోచనలో పడింది: తను మాతృప్రేమ కోసం బాబుని తీసుకుపోయి తనతో వుంచుకుంటే, మురిపించే లోకా లకి తీసుకువెళ్ళే దేవదాసు ఒప్పుకోవద్దూ. ఒకవేళ ఒప్పుకున్నా తనకి మళ్ళీ సంతానం కలగదని నమ్మకం యేమిటి? అప్పుడు దేవదాసు తన పినతండ్రి రామదాసు,



ప్రభాకరం పట్ల చూపిన దాక్షిణ్యాన్నే చూపిస్తే...

'లేదు పిల్లడిని నేను తీసుకు వెళ్లను,' రాజేశ్వరి దృఢంగా అంది.

'నువ్వు యెప్పుడు వెడుతున్నావు?' చంద్రమౌళి అడిగాడు.

'రెండు రోజుల్లో.'

'అయితే యింక మళ్లీ కనిపించవు కాబోలు. ఈ వుత్తరం నేను నీచేత బలవంతంగా రాయించానా?'

'అదేమీ లేదు. నా యిష్టపూర్వకంగానే రాశాను.'

'దయచేసి యేమీ అనుకోకు రాజేశ్వరీ ఆ విషయం కూడా యీ వుత్తరంలో చేరుస్తావా'

'అలాగే'

చంద్రమౌళిని సాగనంపి శ్రీనివాస్ బజార్లన్నీ పిచ్చివాడిలా తిరిగి తిరిగి యింటికి చేరుకున్నాడు. చంద్రమౌళి చెప్పిన లాయరుతో సంప్రదించి రాజేశ్వరికి విడాకులు యేర్పాటు కూడా చేయించాడు.

రాజేశ్వరి బండి యెక్కడం ఆ బండి చక్రాలు శ్రీనివాస్ గుండెలమీంచి పోవడం త్రుటిలో జరిగాయి. శ్రీనివాస్ చచ్చిపోలేదు. అతని అంతరాత్మ ఆ చక్రాలక్రింద చితికి పోయింది రాజేశ్వరికోసం. రాజేశ్వరి మాటలు చెవిలో రింగుమంటూనేవున్నాయి. 'జరిగింది జరిగింది. విడాకులకి త్వరగా యేర్పాట్లు చేయించండి' అని.

సంగతి పూర్తిగా విని చిన్నగా నవ్వి 'యిందులో మీ తప్పేమీ లేదు. యిది ఆవిడ రాసిన వుత్తరమేకదూ' అన్నాడు లాయరు శ్యామసుందరం.

'అవునండి' శ్రీనివాస్ జవాబు చెప్పాడు.

నోటీసు ప్రిపేరుచేయించి వుంచాను. సంతకంచేస్తే పంపేయవచ్చును.

శ్రీనివాస్ కళ్ళు నోటీసుని పరికించాయి.

పి. శ్యామసుందరం

బి. ఎ. బి. యల్.

హైద్రాబాద్-1953

యిందు మూలమున తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ శ్రీ శ్రీనివాస్‌కూ మీకు ఆర్యసమాజంలో శాస్త్రోక్తంగా జరిగిన వివాహం చట్టసమ్మతమైనదని తెలియనైనది- నాక్లయింటుకూ మీకూ జరిగిన కుటుంబ కలహాలలో మీకై మీరు కోరగా విడాకులు యిచ్చుటకు నిర్ణయమైనది. పిల్లవాడిని తండ్రితో వుంచుటకు మీకే సమ్మతము కనుక ఆవిధముగా జరుగనైనది. వీరు వ్రాతమూలకముగా తెలిపిన విధముగా పిల్లవాని క్షేమసమాచారములు

మొగలి పొదలు

మధ్యవర్తి ద్వారా తెలియజేయుటకు యెట్టి ఆక్షేపణయునూ లేదు. వీరు వీరి యిష్ట ప్రకారము చేయవచ్చును. తదుపరి విషయములు కోర్టు నిర్ణయించును.

క్లయింట్ — లాయరు

శ్రీనివాస్ — శ్యామసుందరం

సంతకం చేస్తూంటే కప్పన రాలిపడింది శ్రీనివాస్ కంటినుంచి కన్నీటి బిందువొకటి. అతని ఆలోచనలు తెగిపోయాయి. రెండుమూడు వారాల తరువాత రెండు మూడు ప్రదేశాలు తిరిగి తిరిగి నోటీసు వాపసువచ్చింది. ముకుందంరాసిన ప్రకారం రాజేశ్వరి రాజమండ్రీ పొలిమేరలు దాట లేదు. కానీ యెందుకో రకరకాల అడ్రసులు మార్చుకుని నోటీసు మళ్లీ మొదటి స్థలానికే వచ్చింది? శ్రీనివాస్‌కి అంతు పట్టలేదు రెండోసారి పంపిన నోటీసు కూడా అలాగే తిరిగి వచ్చేసింది.

చంద్రవర్లౌళి అన్నాడు 'ఆవిడ యింక యీ పేచీ' పూచీలకి కూడా యిష్టపడడం లేదేమో. ఏంచేస్తాం. అసలు దీనికి కారణం సగానికి సగం ఆవిడతల్లి పద్మావతే కనిపిస్తుంది. మిగిలిన భాగంలో సగం దేవదాసు అయితే మరో సగం రాజ్యేశ్వరి పంచుకుంది. యింక నోటీసులుకూడా అనవసరమే అనిపిస్తోంది శ్యామసుందరంగారూ అదేమాట అన్నారు శ్రీనివాస్ కాలంతో పరుగులు పెట్టాడు. రెండు, మూడూ, నాలుగువెలలు దొర్లిపోయాయి. నోటీసు పంపడంతో అధ్యాయం పూర్తి అయిపోయింది అది వాపసు రాగానే. ఆటు తరువాత రాజేశ్వరి దగ్గర నుంచి యెటువంటి కబురూ రాలేదు. శ్రీనివాస్ బాబుకి తల్లీ తండ్రీ అయ్యాడు.

'ఆవిడను అలా వదిలేయడం అంత న్యాయంగా అనిపించడం లేదు మాష్టరూ', కృష్ణప్రియ ధైర్యంచేసి అడిగింది. శ్రీనివాస్ రెప్పవేయకుండా చూస్తూ అన్నాడు.

'ఒద్దని వెళ్లిపోయాక తనని పిలిపించుకునే ఔదార్యం నాకులేదు కృష్ణా. అందరూ నేనే వదిలేశాననీ, త్రాగుడికీ తిరుగుళ్లకీ నేను చేసే ఖర్చులు పరిస్థితి వడం లేదని అంటున్నారు, పైన భగవంతుడున్నాడు తప్పెంతవరకూ నాదో నిర్ణయించేందుకు. అందరిలా నువ్వూ అనుకుంటున్నావా ?'

'ఊహూఁ అదేంలేదు మాష్టారూ. పిల్లడు తల్లికి దూరం అయ్యాడు !...'

'అది వాడి దురదృష్టంకాదు, నాది. పువ్వుల్లోపెట్టి పూజించాలనుకున్నాను. దరిద్రం యిలా చేసింది.'

'పాపం' కృష్ణప్రియ చూపులు బాబు మీదికి మళ్లాయి. కళ్లు తెరచినప్పటి నుంచీ చూస్తున్న ఆ పిల్లమీద వాడికి ప్రత్యేకం మమత లేకపోలేదు రెండు చేతులూ చాపి ముందుకి వురుకుతూంటే బిక్కమొహం వేసిన శ్రీనివాస్ చూపులకి దూరంగా బాబుని లాక్కుపోయేది.

చంద్రవర్లౌళి భార్య అన్నారు చాలా సార్లే: 'నువ్వింక పెళ్లి చేసుకోవాలోయ్ శ్రీనివాస్. యెన్నాళ్లిల్లా వొంటరిగా బ్రతుకుతావు. పిల్లడు తల్లిలేని పోషణలో మరోవిధంగా తయారయే ప్రమాదం వుంది. నువ్వు తప్పకుండా పెళ్లి చేసుకోవాలి.

విరక్తిగా నవ్వాడు శ్రీనివాస్:'ఒద్దండీ యింక యీ జీవితానికి ఆ ప్రసక్తి లేదు...'

'అదేమిటి నీకు యాభైయేళ్లు దాటాయనుకుంటున్నావా ?' మందలింపుగా అన్నాడు చంద్రవర్లౌళి.

'నాకు పిల్లని యెవరిస్తారు ?'

'సైమువస్తే నీ చుట్టూ ప్రదక్షిణం చేస్తారు.'

చంద్రవర్లౌళి అన్నమాటలు అబద్ధం కాలేదు. అత నన్నట్లుగానే వెలరోజుల్లోనే ఐదారు సంబంధాలు వచ్చాయి. శ్రీనివాస్ వేటినీ లెక్కచేయలేదు. అతని మనసులో మాటిమాటికీ ప్రత్యక్షం అవుతోంది యీ మధ్య మరీ అపురూపంగా ఒకానొక ప్రతిబింబం. రెండునెలలు గడిచాయి. శ్రీనివాస్ ఖంగారుగా రెండుబట్టలు పంచిలో వేసుకుని రాజమండ్రీ పొగలుక్కక్కే ఆవేదనతో పరుగులు పెట్టాడు. అతనికి టెలిగ్రాం వచ్చినప్పటినుంచీ అతలాకుతలం అయిపోతూనే వున్నాడు.

(ఇంకావుంది)



రూపాయికాదు ఐదుపైసలు తే చూస్తాను!

కె. రామలక్ష్మి

మీ ఆయన జీతం ఎంతో మీకు తెలుసా ? (మనలో మనమాట !) ఆయన గారి ఖర్చులు, ఇంటి ఖర్చులు కోసం ఎంతుంటాయనేనా ఊహించ కలరా ?... ఇలా అడిగితే మనదేశంలో చాలామంది స్త్రీలు వెర్రిముఖం వేయవలసిందే. ఇవన్నీ ఎవరు చెప్తారు ? అంటారు కొందరు. 'ఏవో ఏం తెస్తారో ఏం ఖర్చుపెడతారో? ఓ పావలా అడిగినప్పుడల్లా — రణగొణ ధ్వనీ, రాళ్ళవానా తప్పదు' అంటారు. 'తెలియదు కాని ఎప్పుడూ అప్పే అంటారు' అంటారు కొందరు. —ఇవే తెలియకపోతే వారు ఇంటి ఖర్చులకి న్యాయంగా ఖర్చుపెట్టవలసినది ఖర్చుకి ఇస్తున్నారా లేదా అన్నది మీ కెలా తెలుస్తుంది ?

ఇటువంటి ముఖ్యమైన విషయాలు లెక్కలు తెలియని సంసారాలు కోకొల్లలు. భర్త అసలు రాబడి ఎంతో సిసలుగా తెలియని గృహిణులు వేలకి వేలుంటారనడం అతిశయోక్తి కాదు, పచ్చి నిజం.

వీరిలో కొందరికి తెలియవలసిన అవసరం ఉండదు. భర్త జాగ్రత్తగా అన్నీ సర్దుకు పోతూండడంవల్ల, ఆయనకి భార్యమీదా ఇంటిమీదాకూడా ఆదరణా ప్రేమా ఉండడమే కాకుండా భార్య కివ్వవలసిన కనీసపు అధికారాలు, అర్హతలు యిస్తాడు కనుక. కాని ఇటువంటి దృక్పథం కల్గిన భర్తలుకూడా చాలా తక్కువమందే ఉంటారు...అందుకనే చాలామంది స్త్రీలు సంసారాలని చాలీచాలని ఖర్చులతో నెట్టుకు రావడానికి సతమతమై పోతారు.

'వారికి జీతం ఎంత వస్తుందో తెలియదు. ఎప్పుడు ఇంటిఖర్చులకే లేదంటారు —సిగరెట్లు పేకాట, ఒయా ఊరొచ్చాక తాగుడు, యింకా మరయితే పరాయిస్త్రీలు —వీటన్నిటికీ డబ్బు ఎలా వస్తుందో? అడిగే ధైర్యం లేదు నాకు' ... ఇటువంటి భార్యలకి నెల నెలా ఒక యుద్ధమే — ఇల్లు గడవ బెట్టడం. ఏ నెలలో నైనా ఎక్కువ కావలసిన అవసరంవస్తే (ఏకుటుంబంలో రాదీ అవసరం ?) ఎక్కువ అడక్క తప్పదు...కాని ఎలా ?

అడగడం అన్నది చాలా దయనీయమైన పరిస్థితే. కాని ఆడవారికి తప్పదు. తల్లికి సర్వసామాన్యం అనిపించే ఖర్చు తండ్రికలా కనిపించదు. పిల్లల అవసరాలు తల్లికి తెలిసినంత క్షుణ్ణంగా తండ్రికి ఎప్పుడూ దూరంగా ఉండేవారికెలా తెలుస్తాయి? ఇటువంటి స్త్రీలే కొత్తచీరలకోసం ముఖం వాచిపోతారు. పాతవాటికి కొత్తరంగులేనా అద్దించాలంటే భర్తనెలా అడగాలని బాధ పడిపోతారు...అడిగితే తధిగిణతోం ప్రారంభం అవుతుందని భయం.

ఇటువంటి నిస్సహాయులైన స్త్రీలకి పేక కలరాగా ప్రతిరోజూ గడుస్తుంది నెల రోజుల రేషనుకి సరిపడే డబ్బు హాయిగా పేకాటకి ఆట్టే పెట్టుకుంటాడు భర్త!

'పిల్లల్ని కనగానే సరి అనుకుంటారు, వారికి ఖర్చేముంటుందనుకునే ఈమగవారి కెలా చెప్పడం' అంటుందో సోదరి. నిజమే పురిటి ఖర్చుతో పిల్లలఖర్చు తేలిందని భ్రమపడతారు కొందరు.

కుటుంబాలు హాయిగా సాగాలంటె భార్యాభర్తలు రాబడి పోబడులు కష్టసుఖాల్లాగే కలబోసుకోవాలి ఎంతరాబడో సరిగా చెప్తే ఖర్చులు ప్లాను చేసుకుందుకేనా వీలుంటుంది. వివాహం పార్ట్నర్‌షిప్. అంటే 'నేనెందుకివ్వాలి' అని అడిగే భర్తలకి బదులు చెప్పడంఎలా? 'నేను సంపాదిస్తున్నాను అది నాది ఆవిడకేం హక్కుంది? ఇంటిఖర్చుకి పిల్లలఖర్చుకి నేనిచ్చేది చాలు— అదే గొప్పదానికి.' అనే భర్తకెలా సమాధానం చెప్పాలి. మగవాడలా అనుకోడానికి హక్కున్నవాడే కాని అదెప్పుడు? ఏకాకిగా ఉన్నప్పుడు. అటువంటి వ్యక్తి పెళ్ళిచేసుకోకూడదు. స్వేచ్ఛగా సంపాదన ఖర్చు చేసుకుంటూ బ్రతకాలి. సంపాదిస్తున్న భార్య లెక్కువవుతున్న ఈరోజుల్లో భర్తలు కొంచెం భావవిస్తరణ జరపుకుని కలుపుగోలుతనం అలవరచుకోకపోతే ఇద్దరూ నష్టపోతారు. 'నీ జీతం ఇంటికి ఖర్చుపెట్టు. నా జీతం నా ఖర్చుకి కావాలంటే' ఎన్నాళ్ళు సహిస్తుంది ఏ భార్య అయినా.

భర్తల దృక్పథంలో సంపాదనలేని భార్యకి కష్టపడి సంపాదించిన డబ్బు ఉట్టినే ఎందుకివ్వాలి— అనిపించవచ్చు. కాని సంసారంలో దాపరికానికి చోటులేదు. అదే కనక ఏర్పడితే — నెమ్మదిగా నరకానికి దారి సరుస్తున్నట్టే.

'ఈ నెలలో అయిదురూపాయ లివ్వండి. జాకెట్టుబట్ట కొంటాను' అన్నభార్యకి డబ్బులేకుంటే సద్ది చెప్పాలి. లేదా చూద్దాంలే అనాలి. అంతేగాని 'కష్టపడి సంపాదించే నాకు తెలుస్తుంది డబ్బువిలువ. నీ ముఖం నీకేం తెలుస్తుంది? ఐదు రూపాయలట! ఎక్కడేనా అయిదుపైసలు తే చూస్తాను' అని ఛాలెంజి చేయడం ఎందుకు? —ఎవరేనావింటే నవ్వుతారు. ●

ఇరవైఏళ్ళ తరువాత...

ఆర్. యం. చిదంబరం



నరసింహం దగ్గర్నుంచి వుత్తరం వస్తుందని, జగన్నాథం కల్లోకూడా అనుకోలేదు.

.. అందులోనూ ఇరవై సంవత్సరాల తరువాత ! .

గతానికీ, వర్తమానానికీ మధ్య వంతెనలా ఆ వుత్తరం !

మనస్సంతా ఒక్కసారిగా మొద్దుబారటం వలన, రెండు నిమిషాలపాటు రాతి బొమ్మలా కూర్చుండి పోయాడు. ఇంత కాలంగా గతాన్ని మర్చిపోదామని విశ్వ ప్రయత్నాలుచేసి, విజయపుటంచుల్ని చేరుకున్న తను మళ్లీ సముద్రంలోకి విసిరి వేయబడ్డాడు.

నరసింహం రాశాడు :—

'నువ్వు కులాసాగా వున్నావని నమ్ముతున్నా నిన్ను చూట్టానికి ప్రయత్నించక పోవటం వలనకాని, వుత్తర ప్రత్యుత్తరాలు జరపనందువలన కాని, నిన్ను మర్చి పోయానని ఎన్నడూ అనుకోకు నిన్ను తలచుకోని రోజు లేదు జగన్నాథ మనే పెదనాన్న వున్నాడని మాలతితో కూడా చెప్పాను మనిద్దరికి తెలిసిన కారణాలచేత, నీ వునికి తెలియదని అబద్ధమాడాను లేక పోతే, నా అవుసరం, అనుమతి లేకుండా తనే స్వయంగావచ్చి నిన్ను చూసేదేమో! . దాని మనసలాంటిది . అచ్చం సీతలాగే ననుకో ! ఈ వుత్తరం ఎందుకు రాస్తున్నానంటే, మాలతికి రేపు పెళ్లి. ముహూర్తం వేళకన్నా నువ్వు వస్తావని నా దృఢ విశ్వాసం పెదనాన్నను, పెద్దమ్మను చూడొచ్చని మాలతితోకూడా చెప్పాను. ఎక్కడ వున్నారో తెలియదని ఎందుకు బొంకావని నిలదీసి అడుగుతుందేమోనని భయపడ్డాను కాని నూతన జీవితంలో అడుగు పెట్టే వుత్సాహంలో ఆ సంగతి మరచిపోయింది. పెదనాన్న నెలరోజులైనా యిక్కడ వుండాలంది.. మీ రిద్దరూ తప్పకుండా రావాలి నాకు ఆశాభంగం కలిగించకు నీకు మళ్లీ ఏమన్నా పిల్లలా? . ఆ శుభవార్తకూడా వీనుల విందుగా రేపు వినిపించి, కనులవిందుగా కనుపిస్తుందనుకుంటాను నాకు మాలతి ఒక్కర్తేననుకో.. అది నీ భాగ్యంతో చల్లగా వుంటే అదే చాలు . తతిమా వివరాలు వేరుగా ... నా అడ్రసు కింద రాస్తున్నా ..'

జగన్నాథం శుభలేఖ చూశాడు.

ముహూర్తం పది గంటలకు . పెళ్లికొడుకు ఎం బి బి యస్ డాక్టరు—

'మాలతి అదృష్టవంతురాలు' అని ఒకటికి పదిసార్లనుకున్నాడు.

ఏదో తన కూతురికి పెళ్లి జరగబోతున్నట్టు సంబరపడ్డాడు

ఓ మూలపడి మూలుగుతున్న గడియారం అయిదున్నరందిి.

అంటే, రామాపురంపోయే ఎక్స్ప్రెస్ బండికి రెండున్నరగంటల వ్యవధిమాత్రమే వుందన్నమాట! అది రేపు ఉదయం తొమ్మిదిన్నరకు చేరుకుంటుంది.

ముహూర్తానికి అందుకోవచ్చు

ళార అక్షింతలు వేయొచ్చు:

నరసింహం కోరికను మన్నించక తప్పదు.

జగన్నాథం ఆవుత్తరంమడచి జాగ్రత్తగా పర్సులో భద్రపరిచాడు. పెట్టెతెరచి, ఆ నెల జీతంలో ఖర్చులు పోగా మిగిలిన యాభై రూపాయలు తీసుకున్నాడు.

ఇరవై సంవత్సరాల తరువాత తను చూడబోతున్న మాలతి — పెళ్లికూతురు మాలతి—ఎలా వుంటుందోనని వూహాగానాలు చేశాడు...

అన్నట్టు, పెళ్లికి వట్టిచేతులతో వెడితే ఎలా ? దారి ఖర్చులకు ఇరవై రూపాయలుపోను, మిగతా ముప్పై రూపాయలలో ఏంకొనటం ?

జగన్నాథం ఆలోచనలో పడ్డాడు.

సిల్కుచీర ?...వద్దు వద్దు ... మాలతికి పట్టుచీరలు కోకొల్లగా వచ్చి పడతాయి...మిట్టమధ్యాన్నపు సూర్యుడిముందు చిన్న మూనెదీపంలా తన కానుక... వెండి గిన్నె...పట్టు రవికగుడ్డ...ఎవర్‌సిల్వర్‌లో ఏదైనా...అబ్బే ... ఆయనకేదీ నచ్చలేదు. చివరికి ఓ నిర్ణయానికి వచ్చి గబగబ సంచీలో బట్టలు సర్దుకున్నారు. ఉన్న వాటిలో రెండు మంచిపంచెలు...ఓ ఖద్దరు చొక్కా—ఉత్తరీయం...చొక్కా కుబొత్తాలు రెండే వున్నాయి. అయినా ఫరవాలేదు. దారిలో కొనుక్కోవచ్చు...లేకపోతే బండిలో, వందమంది లక్షన్నర సామాన్లు అమ్మటానికి వస్తారు. అందులో ఈ అల్పవస్తు వుండకపోతుందా ఏవిటి ? ... పొద్దున్న వండిన అన్నం మేకుల్లావున్నా, మజ్జిగ పోసుకుతిని, తలుపు తాళంవేసి బయలుదేరారు.

వద్దనుకున్నా, గతం ముందుకువచ్చి, 'నన్ను మరవలే' వంది.

* * *

జగన్నాథం ఎలిమెంటరీ స్కూలుటీచరు. నరసింహం తాలూకాఫీసులో గుమస్తా — ఆర్థికంగా మాత్రమే కాక, గుణగణాల్లో కూడా యిద్దరూ సమానస్థాయిలో పయనించారు. ఎదురెదురిళ్లల్లో వుంటూ తమ స్నేహితాన్ని మరింత దృఢతరం చేసుకున్నారు. నరసింహం, జగన్నాథంకంటె పదేళ్లు చిన్న — ఎక్కడైనా, బయట ఏ ఒకర్ని ఒంటరిగా చూసినా దారిన పోయేవారు ముక్కుమీద వేలేసుకునేవారు.

'ఇద్దరికీ అంతటి అనుబంధం...పొత్తు:

జగన్నాథానికి సంతానంలేదు. కలుగుతుందన్న ఆశ కూడా చిగర్చటం మానుకుంది.

నరసింహానికి ఒక్కగా నొక్క కూతురు సీత. ఆ తరువాత పది సంవత్సరాలు దొర్లినా, ఆమెకు పోటీగా తమ్ముడుకాని, చెల్లెలుకాని పుట్టలేదు.

సీత బుద్ధిమంతురాలు— సూక్ష్మగ్రాహి. చురుగ్గా, చక చకా, లేడిపిల్లలా గంతులేస్తూ క్షణం తీరికలేకుండా తిరిగేది. క్లాసులో ఫస్టు...

అందంలో నూటికి నూరు — ఎప్పుడూ జగన్నాథం యింట్లోనే వుండేది. ఆయన దగ్గర్నుంచి సంస్కృతశ్లోకాలు అర్థసమేతంగా నేర్చుకునేది. భగవద్గీత...భాగవతం కరతలామలక మైంది. ఒక్కరోజు ఆమె కనిపించకపోతే దంపతులు తల్లడిల్లిపోయేవారు. ఒకసారి, సీత ఎవరో బంధువుల పెళ్లికి పొరుగూరు వెళ్లి రెండురోజుల దాకా తిరిగిరాలేదు ... తనభార్య ఆ రెండు రోజులూ పస్తు పడుకుందని నరసింహంతో చెప్పుకుని జగన్నాథం పగలబడి నవ్వాడు. ఒక్కొక్కప్పుడు సీత జగన్నాథం కూతురేమోననికూడా నరసింహం అనుకునేవాడు.

ఆర్థికంగా సంఘంలో తనకున్నస్థితిని గుర్తించ గలిగింది ఒక్క నరసింహం మాత్రమే. చిన్నచిన్న వ్యాపారాలుచేసి కొద్దో గొప్పో గడించసాగాడు. జగన్నాథాన్ని కూడా తన త్రోవలోకి తీసుకురావాలని విశ్వప్రయత్నం చేశాడు.

'నాకూ వ్యాపారానికీ పడదోయ్!... అయినా డబ్బుకూడ బెట్టుకుని నేను చేసేదేముంది? పిల్లాజెల్లా ?...నీసంగతి వేరు— సీతకు అనాటి జనకమహారాజు చేసినట్టు వైభవంగా పెళ్లిచేయనక్కర్లేదా? ... అందుకుని ఖజానా, తద్దినం బ్రాహ్మడి బొజ్జలా పెద్దది కావలసిందే!'

ఈమాటలు విన్న నరసింహం విరగబడి నవ్వాడు.

'భలేవాడివే నువ్వు ... అయితే మాసీత కూడా అరణ్యవాసంచేసి, లంకకు వెళ్లి అన్నికష్టాలూ అనుభవించా లంటావా?...'

జగన్నాథంకూడా నవ్వాడు.

సీతకూడా ఆమాటలు విన్నట్టుంది.

'పెద్దన్నగారు తోడువస్తే అరణ్యమేమిటి? ... సముద్రాన్నికూడా దాటేస్తా' అంది.

జగన్నాథం కళ్లు చెమర్చాయి.

అతని ఆప్యాయత చూసిన నరసింహం కూడా కళ్లు తుడుచుకున్నాడు.

చల్లగావుండే వాళ్లనుచూస్తే మనుష్యులకేకాక, దేవుడిక్కూడా కళ్లు కుడతాయి కాబోలు!...

కాకపోతే అనాటి సంఘటన!...

ఝల్లుకుంటోనే శరీరమంతా గడగడలాడుతోంది. మెదడు మొద్దుబారి ఆలోచించటం మానుకుంది.

ఆ రక్తపుమడుగు—ఆర్తనాదం—గుండెలు బ్రద్దలయ్యేలా ఏడుపులు—తలలు బాదుకోటం...

అమ్మో!...వద్దు...ఆలోచించవద్దు'గతం మహా చెడ్డది.

జగన్నాథం మరింత త్వరగా నడవసాగారు.

బజారు చేరుకొనేసరికి ఏడు కావస్తోంది. అనుకున్న ప్రకారం మాలతికి బహుమతి కొనిక్కుని స్టేషను చేరుకునేసరికి ఏడున్నరైంది.

రైలు మరో అరగంటకు వచ్చేస్తుంది. ఆ బహుమతిని ఆదరంగా ఒకటికి పదిసార్లు పరీక్షగా చూశారు. తను ఎంచుకున్న వస్తువు సరైందా కాదాని తనకి తాను వాదించుకుని 'సరే'నని తృప్తిపడ్డారు. టిక్కట్టు తీసుకుని ప్లాటుఫారం మీదకు వచ్చారు.

రైలు సరిగ్గా సమయానికి వచ్చింది.

'ఇదొక శుభసూచన... ముహూర్తానికి అందుకోగలను' అనుకున్నారు

రైలు వెలుగును విడచి, చీకట్లోకి పరుగెత్త సాగింది.

ఆ పెట్టెలో ఎక్కువమంది ప్రయాణీకులు లేరు. ఆయనకూర్చున్న బెంచిలో మనిషి, రైలు కదలగానే పైకిపోయి నిద్రకోసం తపస్సు ప్రారంభించాడు.

జగన్నాథం కూడా నడుం వాల్చాడు. కాలాన్ని చంపేందుకు నిద్రకంటె ఉత్తమమైన ఆయుధం లేదు. కాని, బలవంతంగా కళ్లుమళ్లీ గతంలోకి వెళ్లాయి.

బెజవాడలో తమ్ముడి దగ్గరుంటున్న చెల్లాయికి పెళ్లి నిశ్చయమైంది. జగన్నాథం భార్యతో బయలుదేరాడు.

'పెదనాన్నా !...ఎక్కడికి వయనం ? నాతో చెప్పకుండా వెళ్ళిపోతున్నారుకదూ ! ...మీకూ, నాకూ యిక మాటల్లేవు.' అని సీత బుంగమూతి పెట్టింది

జగన్నాథం సంగతి వివరించాడు.

'బెజవాడ చూడాలని నేనుకూడా ఎంతో సరదా పడుతున్నా. కృష్ణా నదిమీది వంతెన, రైలు పరుగెడుతుంటే అటూ యిటూ కదలుతుందటగా ! ... అది చూడాలి ... కొండమీది అమ్మవారిగుడి ... పట్నం కదా...ఇంకా ఎన్నో వింతలుంటాయి ...నన్నుకూడా తీసికెళ్ళండి పెదనాన్నా ! పెద్దమ్మా ! నువ్వన్నా నచ్చజెప్పవూ ?' అంటూ బతిమాలింది.

'దాన్నికూడా రానివ్వండి ... ఈ అయిదారు రోజులు దాన్ని చూడకుండా ఎలా వుండగలనోనని, నా కిప్పుడే బెంగగావుంది.' అంది పెద్దమ్మ.

'నాకూ అంతే ననుకో ... కాని ఎలా!? ... మీ నాన్న ఒప్పుకోడు పెద్దయ్యాక వెళ్ళొచ్చు...మీ నాన్నతో చెప్పి నీకు బెజవాడ మొగుణ్ణి తెమ్మంటానులే !... ప్రస్తుతానికి అల్లరి చేయకు... క్లాసులో పాఠాలుకూడా పోతాయి' అని సముదాయించటానికి యత్నించారు.

సీత ఏడుపు లంకించుకుంది.

'సరే !...నీ నాటకం కట్టిపెట్టు ... జగన్నాథం !...నీ కూతుర్ని ... అవును... నీ కూతుర్ని నీతో తీసికెళ్ళు బాబూ!... బెజవాడలోనే వదిలేసి వచ్చేయి. తిరిగిరావక్కర్లేదు ... పెంకిపిల్ల' అన్నాడు నరసింహం.

'ఓస్...నాకేం భయం లేదు. అక్కడే హాయిగా ఏదైనా పెద్దబడిలో చదువుకుంటాను. ఈ వూరు నాకేం నచ్చలేదు' అని ఎదుర్కొంది సీత.

అందరూ నవ్వులో మునిగిపోయారు.

జరిగినదంతా నెమరు వేసుకుంటున్న జగన్నాథానికి కన్నీరు ఆగిందికాదు.

'బాలవాక్యం బ్రహ్మవాక్య మంటారు... తిరిగిరానని సరదా కంది నిజంగానే తిరిగిరాలేదు.' అని కుమిలి కుమిలి ఏడ్చాడు.

పెట్టెలోని ఒకరిద్దరు ఆయనవంక జాలిగా చూశారు.

'ఏం కష్టం వచ్చిపడిందో ఏమో!...ముసిలాడు!' అనుకున్నారు.

ఇరవై ఏళ్ల తరువాత...

చెల్లెలు పెళ్ళైనతరువాత సీతను తీసుకుని బెజవాడంతా చూపించటానికి బయలుదేరాడు. ముచ్చటపడ్డ కృష్ణావంతెన చూపి తిరిగి వస్తుంటే ఆ సంఘటన జరిగింది!

పొంచివున్న క్రూరమృగంలా ఓ నల్లటి కారు ఆమెను ఢీకొంది. మలుపు తిరుగుతుంటే సీత పదడుగులు ముందుకు పోయింది. దుడుకుతనం ఎక్కువ. పెదనాన్న కంటే త్వరగా ఇల్లుచేరుకోగలనన్న పంతం, ఒక్కసారి వచ్చిన త్రోవ తనకు సుపరిచితమైందన్న విశ్వాసం—

సీత గట్టిగా కేకేసింది.

జగన్నాథం కొయ్యబారి పోయాడు. ఆయనగుండె ఆగిపోయింది ఏమీతోచలేదు.

ఏం జరిగింది—జరుగుతున్నది కూడా తెలియలేదు.

జనం పోగయ్యారు.

కొంచెం తేరుకునేసరికి సీతను వెనక సీట్లో వుంచుకుని, కారు బయలు దేరటానికి సిద్ధంగావుంది.

ఆయన లోపలి అడుగుపెట్టగానే శరవేగంతో కదలిపోయింది.

జగన్నాథం ఆరక్తపు మడుగుచూసి గజగజలాడి పోయాడు.

సీత కెలాంటి గాయం తగిలిందో ఆయనకు తెలియదు. డ్రైవింగు చేస్తున్న ఆవ్యక్తినిచూశాడు...పాతికేళ్ళ యువకుడు—శ్రీమంతుడిలా వున్నాడు ... ఏవిటో తన వెర్రి ఆలోచనలు! ... అతనెవరైతే తనకెందుకు?... సీతపాలిటి యముడు ... సీత ఎందుకో బతకదన్న భావం కలిగింది.

'అయ్యో ! సీతా ! ... నన్ను మోసం చేయకు ... నరసింహానికి నేనేం జవాబు చెప్పను ? భగవంతుడా ! ... కావాలంటే నా ప్రాణం తీసికెళ్ళు. నా పరువు దక్కించు...నేను జీవచ్ఛవాన్ని — జీవితంలో నా కెలాంటి ఆశలు-కోరికలు లేవు. భవిష్యత్తు అసలే లేదు. నే నెందుకు బతికున్నానో నాకే తెలియదు...నరసింహం అలాక్కాదు ఇప్పుడిప్పుడే బతుకును తన బానిసగా చేసుకోటం నేర్చుకుంటున్నాడు. అతనికి సీత ఓ ఆరని దీపం. భగవంతుడా !... వద్దు ... వద్దు ... ఆమెను బతకనీ—'

అంటూ నెత్తి బాదుకున్నాడు.

కాని అనుకున్నదంతా జరిగితే జీవితానికర్థం లేదు. సంఘర్షణలు—ఆశాభంగాలు—ఓటమి—విజయం — అన్నీ వుంటేనే 'రేపు' మీద నమ్మకం వుంటుంది. హాస్పిటల్‌లో డాక్టర్లందరూ ప్రయత్నించి ఓడిపోయారు.

సీత పోయింది.

టెలిగ్రాం అందుకుని, నరసింహం దంపతులు వచ్చిపడ్డారు.

'నువ్వు హంతకుడివి ... నాకూతుర్ని చంపావు.' అని ఎగిరిపడ్డారు.

గుండెనిండా ఆవేదనను, దుఃఖాన్ని ఎవరో ఒకరిమీద, ఏదోవిధంగా మళ్ళించకపోతే అతనుకూడా సీతను వెంబడించవలసిందే !

జగన్నాథం తలవంచుకుని, నిలబడ్డాడు. నరసింహం తన్ను పీకపిసికి చంపినా బాగుండు ననిపించింది

'కన్న కడుపుకుకాని ఈ బాధ అర్థంకాదు...నువ్వూ కనబోతున్నావు ... నీకూ ఈ గతేపట్టి అనుభవిస్తావు.' అని శపించే ధోరణిలో అన్నాడు. అవును.

చిరకాలం తరువాత కల్లోకూడా ఆశించని ఆ శుభదినం ఇంకా మూడు నెలల దూరంలో వుంది...జగన్నాథం తండ్రి కాబోతున్నాడు.

బెజవాడనుంచి తిరిగివచ్చాక నరసింహం జగన్నాథంతో మాట్లాడటం మానుకున్నాడు. జగన్నాథానికి అప్పుడప్పుడు ఆత్మహత్య చేసుకుందా మనిపించేది... కాని ఏపాపం ఎరుగని తన భార్యకు, ఆపుట్టబోయే పసికందుకు దిక్కెవరు? వాళ్ళకు అన్యాయం చేసేందుకు తనకు హక్కులేదు.

ఆయన్ని చూడగానే నరసింహం ముఖం అటు తిప్పుకున్నాడు.

'నరసింహం!...నేను కావాలని సీతను చంపలేదు.ఆనిజం నీకు తెలుసు...విధి బలీయమని నీకు తెలియనిది కాదు. ప్రతిక్షణం అగ్నిగుండంలోపడి మలమల మాడిపోతున్నట్టుంది...రాత్రింబగళ్ళు నిద్రలేదు... నాతప్పిదానికి ప్రాయశ్చిత్తం చేసుకుందామని వచ్చాను...' అంటూ అతనికాళ్ళు పట్టుకున్నాడు.

నరసింహం చివాల్నలేచి దూరంగా వెళ్ళి


జి-11 తో
తయారయిన
సింథాల్
మిమ్ములను, మిగతవానికంటె,
కాపాడును
సింథాల్ టాయిలెట్ పౌడరుయందు గల జి-11 (హెక్సాక్లోరాఫీన్) హానికరమైన, క్రిములను నిర్మూలించు, అసమాన పదార్థము. చెమటతో కూడిన దుర్గంధమును నిరోధించును. మిమ్ములను రోజెల్లా సువాసనతో హాయిగా ఉంచును.
NEW
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
WITH G11
INTERPUB/GCP/

నిలబడి ఆయన్ని కిటికీలా చూశాడు!

'జగన్నాథం!... ఈ టక్కరి వేషాలన్నీ ఎందుకు?...నీ స్నేహితం నాకక్కర్లేదు... నీదగ్గర్నుండి నేనేమీ ఆశించటం లేదు. నా సీత పోయినందుకు, నీ దగ్గర్నుండి నేనేమి రాబట్టుకోవాలని నువ్వనుకుంటు న్నావో నాకు తెలియదు... ఒకవేళ రొఖ్ఖ మేదైనా ముట్టజెబుతామనుకుంటున్నావేమో!

జగన్నాథం మరో ఇరవైయేళ్ళు నెత్తి కెత్తి శివమాడుతున్నట్టు కృంగిపోయారు.

'రామ ! ... రామ ! ... నరసింహం ! అలాంటి మాటనకు. వివేకంతో మాట్లాడు నేను కావాలని సీతను చంపలేదని బాహాటంగా నువ్వు ఒప్పుకోకపోయినా, లోలోన గ్రహించే వుంటావు ... అదీకాక, ఇచ్చేందుకు నా దగ్గర ఒక్కెక్కడుంది ?...

.. నేను ఓ విషయం చెబుదామని వచ్చాను...'

'నువ్వేం చెప్పనక్కర్లేదు ... నేను వినదల్చుకోలేదు. నీకూ-నాకూ ఎలాంటి అనుబంధమూ లేదు. నీ ముఖం నాకు చూపించకు...మెడపట్టి గెంటేముందు, మర్యాదగా నువ్వే వెళ్లిపో !...' అని గద్దించాడు.

జగన్నాథం తలవంచుకున్నాడు.

'ఏదో ప్రాయశ్చిత్త మంటున్నావు ... నా సీతను నాకు తిరిగివ్వగలవా ?...'

'ఇవ్వలేను...నువ్వేకాదు.. దేవుడు కూడా యివ్వలేడు. నాకు వెర్రెత్తించకు...' అనరిచాడు ... జగన్నాథం వౌనంగా బయటికి వచ్చాడు...

'ఎదురు బెంచీ మీద పడుకున్న ప్రయాణికుడి చేతి వాచిలో పదైంది.

'బండి ఇప్పటికే గంట లేటు...' అన్నారెవరో.

అలా రుద్రమూర్తిలా తాండవమాడిన నరసింహం తిరిగి తనతో జత కలుస్తాడని ఆయన ఎన్నడూ వూహించలేదు.

కాని...

వెలరోజుల తరువాత నరసింహం తనంతట తనే వచ్చాడు.

జగన్నాథం రెండుచేతులూ పట్టుకుని, "నన్ను క్షమించు...సీత పోయిన దుఃఖంలో ఏదో అన్నాను. అవన్నీ మనస్సులో వుంచుకోకు. నువ్వన్నట్టు దీనికంతకూ ఎవరూ కారకులుకారు ... ఇంట్లో ఏ వస్తువు చూసినా, దాని జ్ఞాపకం వస్తోంది. దాని బట్టలన్నీ కంటికక్కనపడని చోట దాచేసినా, ఎలాగో ఓ పట్టు పరికిణీ కనపడింది. ఆ రోజంతా ఏడుస్తూ కూర్చున్నాననుకో... అది వేళకు తిండి తినటం మానేసింది... జగన్నాథం! నాకో ఆలోచన తట్టింది. అది ఎంతవరకూ సరైందో నువ్వు చెప్పాలి... నీ సలహా మీద నడచుకుంటాను... ఓ అనాథను పెంచుకుందామనుకుంటున్నా. నాకింకా పిల్లలు పుడతారన్న నమ్మకం లేదు...' అన్నాడు.

జగన్నాథం వెంటనే జవాబు చెప్పలేకపోయాడు.

'నరసింహం!... నాకు వారం రోజులు గడువీయి. ఆలోచించి చెబుతాను.'

నరసింహం సరేనన్నాడు.

కాని మాలతి రాకతో నరసింహానికి, దిక్కులేని ఏ బిడ్డనో పెంచుకోవలసిన అవుసరం లేకపోయింది. జగన్నాథం కూడా, ఆ చిన్నారి పసికందు పెరిగి పెద్దదై, సీతకు మల్లే తన్ను విడవకుండా, ఆప్యాయత పెంపొందించుకుంటుందని ఆశతో ఎదురు చూశాడు.

కాని విధి మళ్లీ వక్రించింది.

నరసింహం రామాపురం వెళ్లిపోయాడు. అక్కడ ఓ మిల్లు కొన్నాడు. రెండుమూడు కంపెనీలలో భాగస్థుడిగా చేరాడు.

పోతూపోతూ ఓ చిన్న హెచ్చరిక విసిరి మరీ పోయాడు.

'చూడు జగన్నాథం!...దేవుడి దయవలన నాకు మాలతి దొరికింది. లేకపోతే నా ఎడారి జీవితమేమయ్యేదో!...నువ్వన్నట్టు ఎవరైనా పెంచుకున్నా, నాలుగూ తెలిసి వచ్చాక నేను తండ్రిని కానన్న నిజం తెలిసిపోతుంది ... అప్పుడు మనసులెలా మారుతాయో వూహించలేం...మాలతి ఇక్కడ పెరిగితే సీతలాగ హఠాత్తుగా నన్ను మోసగిస్తుందేమోనని నాకెందుకో భయంగా వుంది. ఈవూరు విడిచిపోవటానికదే ముఖ్య కారణం...ఒక్కొక్కప్పుడు సీతను నువ్వే చంపావనిపిస్తుంది... ఆ భావాన్ని అణచుకోవాలని ఎంతో ప్రయత్నిస్తున్నాననుకో... ఇంతకూ నిన్ను కోరేదేమిటంటే, నువ్వు నన్నూ, ఈ మాలతిని మర్చిపో— వాళ్ళనికి తెలుసుకుని, నన్ను కలుసుకునేందుకు ప్రయత్నించకు... అలా చేస్తే నేను మంచి మనిషిగా వుండలేను ... సహృదయంతో అర్థం చేసుకో— మనం స్నేహితులుగా విడిపోదాం...'

ఆనాడు విడిపోయిన మిత్రులు, ఇరవై సంవత్సరాలయినా కలుసుకోలేదు.

జగన్నాథం మిత్రుడి చివరికోరికను మనసులో రాతిలా పదిలపరచుకుని మన్నించారు ... మాలతినిమాత్రం ఆయన మరవలేకపోయారు. పసికందుగా వున్నప్పుడు చూడడమేకాని, పెరిగిపెద్దయ్యాక ఎలా వుంటుందో తెలియదు ... కాలేజీలోకూడా చదివుంటుంది...

* * *

రైలు, రామాపురం పదిన్నరకు చేరుకుంది.

ముహూర్తం పదిగంటలకు — స్నానం చేసేందుకు సమయంలేదు. త్వరత్వరగా బట్టలు మార్చుకుని టాక్సీలో బయలుదేరాడు. డ్రైవరు మంచివాడుకనక, ఒక్క అరగంటమాత్రం, సందులు గొందులు తిప్పి, చివరకు ఓ పెద్ద బంగళాముందు ఆగాడు ... పదిరూపాయలు ఛార్జి తీసుకున్నాడు. అతను తన్ను మోసగించాడా లేదని ఆలోచించి నిర్ణయించేందుకు, కయ్యానికి కాలు దువ్వేందుకు సమయం లేదు.

ముహూర్తం వేళ దాటిపోయింది... ఆశీర్వాదాన్నికన్నా అందుకోవాలి.

కళ్లెత్తి ఆ సుందరభవనం వంకా చూశాక్కాని మాలతి జీవితంలో ఎలాంటి ఔన్నత్యాన్ని అందుకోగలిగిందో ఆయన సరిగ్గా లెక్క తేల్చుకోలేకపోయారు.

రంగురంగుల తోరణాలు గాలికి రెపరెపలాడుతున్నాయి. పెళ్లికళ వున్నా, పరికొత్తగా లేదు... ఎందుచేతనో ఏమో!...బాజా భజంత్రీల ఆమాకీ లేదు. కాంపౌండు నిండా పెద్దపెద్ద రంగురంగుకార్లు...పచ్చిపోయే పెద్దమనుష్యులు పట్టుచీరల తళతళలు— మెరిసిపోయే రాళ్లదుద్దులు...నెక్లసులు... ఉంగరాలు ... సంబరమంతా ఒకచోటచేరి చప్పట్లు చరచినట్టు గలగలమనేనవ్వులు... అలా వూహిస్తూ జగన్నాథం కాంపౌండు గోడదాటి లోపల అడుగుపెట్టారు. ఆయన ఎదురుచూసిన ఏ ఒక్కటీ కనిపించలేదు...

వినిపించలేదు!

అక్కడక్కడ ఒకరిద్దరు మనుష్యులు మాత్రం తొందర తొందరగా నడుస్తూ కనిపించారు.

ఒకవేళ టాక్సీవాడు పొరపాటుగా మరో యింటో వదలి పోలేదుకదా!

అంతా అయోమయంగా కనపడింది.

ఐశ్వర్యంతో గర్వంగా నవ్వుతున్న ఆవాతావరణంలో ఆయన తృణప్రాయంగా తన్ను అంచనావేసుకుని సిగ్గుపడ్డాడు. పంచె కున్నకుట్లు కనపడకుండా అతి జాగ్రత్తగా గోచి పోసికట్టుకున్నా, బయటికనిపిస్తా యేమోనని భయంగానే వుంది.

ఉన్నట్టుండి ఆయన కళ్ళు చెమ్మగిల్లాయి

'అవును ... మాలతి అదృష్టవంతురాలు!...అయితే నాకెందుకీ ఆనందం? సీత మీది అనురాగం నన్నిలా పలికిస్తోందిగావాలు!... అనుకున్నారు యాభైగజాలు నడిచాక హాలుదగ్గరకొచ్చి ఆగిపోయారు.

ఓ యువకుడు తీరిగ్గా సిగరెట్టు కాలుస్తూ, ట్రాన్సిస్టర్ సంగీతం వింటూ తన్మయుడవుతున్నాడు.

ఆయన్ని ఎగాదిగా చూసి 'ఎవరుకావాలి మీకు?...' అనడిగాడు!

'ఒకవేళ ఇతనే మాలతి భర్తేమో!... ఛ అదెలా అవుతుంది?' అనుకున్నారు.

'ఇది నరసింహం ఇల్లేనాండి?...'

'ఇల్లేమిటండి? ..భవనం అనండి...అవునవును. ఆయన స్వంతంగా కట్టిన భవంతి...నరసింహ భవనం!' అంటూ ఏదో 'విట్' విసిరినట్టు పెద్దగా నవ్వాడు.

'అతని కూతురు మాలతి పెళ్ళి...'

'అవును...జరిగిపోయింది. అసలు మీరెవరు?...రండి...ఇలా కూర్చోండి' అంటూ ఓ కుర్చీ చూపించాడు. జగన్నాధానికి ఏదో అర్థంకాని భయం వేసింది.

'అతని స్నేహితుణి ... నాపేరు జగన్నాథం...మేం విడిపోయి ఇరవైసంవత్సరాలు కావస్తోంది... కూతురు పెళ్ళికి తప్పకుండా రావాలని రాశాడు...పెళ్ళి ఇవేళే కదా !... ముహూర్తం పదిగంటలకని రాశాడు...పెళ్ళి సందడి కొంచెం కూడా లేదే !'

అరెరె!...మీరు ఒక్కరోజు మాత్రం ఆలస్యంగావచ్చారండి .. అదంతా ఓ చిన్న కథ...ముందు రిఫ్రెష్‌మెంట్ కానివ్వండి... ఒరేయ్ వెంకన్నా!...కొంచెం కాఫీ, టిఫిన్ త్వరగా తీసుకురా!...పెళ్ళికొడుక్కి తండ్రి లేడు. తాతే అతన్ని పెంచి పెద్దచేశాడు. మొన్న సాయంత్రము అందరూ ఇక్కడకు వచ్చారు...ఆ తాతగారికివున్నట్టుండి జబ్బు చేసింది. ఏదో గుండెలో నొప్పిలాంటిదనుకోండి. దాంతో ఆయన, ఈ ఒక్కగానొక్క మనవడి పెళ్ళి చూడకుండానే కన్ను మూస్తారేమోనని పెళ్ళి నిన్ననే జరిపేశారు. అదేం చిత్రమోకాని, ఆ మూడుముళ్ళు పడగానే ఆయన వుక్కు ముక్కలా లేచి కూర్చున్నారు. అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు ..ఇంతకంటె చిత్రవిచిత్రమైన సంఘటనలు లోకంలో ఎన్నో జరుగుతుంటే, ఇందులో అలా నోరు తెరచుకుని కళ్ళప్పగించి చూడవలసిన అవసరమేమీలేదని నేను మామూలుగానే వుండిపోయాను' కాఫీ, టిఫిన్లు వచ్చాయి.

ఆకలిగా వుండబట్టి కాఫీ అందుకున్నారు.

'ఇంతకూ మాలతి ఏది? నరసింహం కనిపించడేం? ... అమ్మాయిని చూసి నాలుగు అక్షింతలువేసి ఆశీర్వదిద్దామని ఇంత దూరం వచ్చాను.'

'చంపేశారు...ఆమాట ముందే అనకూడదటండి?...మాలతి అత్తారింటికి - ఐమీన్ - తాతగారింటికి పదకొండున్నర బండిలో వెడుతోంది...అప్పుడే పదకొండుంబావైంది. పదినిమిషాల్లో ఎలాగైనా స్టేషను చేరుకోవచ్చు...పదండి...ఈ పల్లెటూరి మనుష్యులంతా ఇంతే' అని కారువైపు పరుగెత్తాడు. జగన్నాథం కాఫీగ్లాసు అలాగే వుంచి అతన్ని వెంబడించాడు.

రైలు బయలుదేరటానికి రెండు నిమిషాలున్నదనగా స్టేషను చేరుకున్నారు.

ఆరైలు బయలుదేరే ప్లాటుఫారానికి వెళ్ళాలంటే ఓవర్‌బ్రిడ్జిమీదుగా వెళ్ళాలి.

యువకుడు జగన్నాధాన్ని లాక్కుంటూ పరుగెత్తాడు...

గార్డు విజిల్ వూదాడు.

'ఇంక లాభంలేదు ..అదుగో ... ఆఫస్టు క్లాసు కంపార్టుమెంటు దగ్గర చూడండి.

ఈ జనసమర్దాన్ని చీల్చుకుని మనం అక్కడ చేరుకునేలోగా బండి కదలిపోతుంది...'


జగన్నాథం ఆత్రంగా చూశాడు.

ముందు నరసింహం కనిపించాడు. జుత్తుబాగా నెరసింది. మనిషిబాగా లావెక్కాడు. వేళ్ళకున్న రాళ్ళ వుంగరాలు ధగధగ మన్నాయి అతని కడుగుదూరంలో ఓ అమ్మాయి నిలబడుంది.

పొడుగ్గా, ఎర్రగా, అందంగా వుంది చూపుల్లో గాఢమైన గాంభీర్యం కనపడింది. ఆకుపచ్చ జరీఅంచు పట్టుచీర సూర్యరశ్మికి చిత్ర విచిత్రంగా మెరిసింది. మెళ్ళో నగలు విలిపిగా నవ్వాయి.

'అవును ..ఆమె మాలతి!...'

'అచ్చం రతీదేవిలా వుంది!...' అనుకున్నారు జగన్నాథం.



అందరూ పెట్టెలోకి వెళ్ళిపోయారు. రైలు కదిలింది.

'నరసింహం కూడా వెడుతున్నాడా?...'

'అవును మరి ... ఒక్కగా నొక్క కూతురు — దంపతులు కూడా వెళ్ళి కూతురు కాపరం చేయటం కళ్ళారా చూసి తిరిగి వస్తారు.'

జగన్నాథం వుత్తరీయం నోటి కడ్డం పెట్టుకుని వెక్కి వెక్కి ఏడవ సాగారు.

'ఏమైందండీ?...ఏమైంది?... ఆ తాత గారి లాగ మీక్కూడా ఏదన్నా వ్యాధి పట్టుకుందా ఏం?...' అని యువకుడు కంగారు పడ్డాడు.

జగన్నాథం ఏదో చెప్పాలని నోరు తెరవ బోయారు...

కాని ఎవరో నోరు నొక్కేశారు.

అవును...ఆ రహస్యం ఎలా బయట పెట్టగలడు? మాలతి తన కూతురని, నరసింహం కూతురు కాదని...సీత చావుకు —నరసింహం గుండె కోతకు—తను కారకు డనని, అందుకు ప్రాయశ్చిత్తంగా తన ఒక్కగా నొక్క సంతానాన్ని త్యాగం చేశా నని...చెప్పలేడు...చెప్పకూడదు.అంతేకాదు.. ఆమెను గురించి తలపెట్ట కూడదు. తనకూ, ఆమెకూ ఎలాంటి అనుబంధమూ లేదు. మాలతి కేవలం తన స్నేహితుడి కూతురు ... అంతే ... అసలు ఈ పెళ్ళికి

ఇరవై ఏళ్ల తరువాత...

తను వచ్చి వుండకూడదు...తను మాలతిని త్యాగం చేయటం కూడా ఒకందుకు మంచి దైంది. తన దగ్గర వుంటే, ఎలిమెంటరీ స్కూలు మేష్టర్నో—ఆఫీసు ప్యూనునో—మరెవర్నో—పెళ్ళి చేసుకునుండేది...ఇలాంటి వైభవాన్ని అనుభవించటం మాట అటుంచి, చూసేందు క్కూడా నోచుకునుండదు ... అంతా మన మంచికే నన్నారు.

'ఈ ముసిలాడు ఇలాగే గుండె ఆగి చస్తే నేనేం చేసేది భగవంతుడా?... ఇదేం పరీక్ష...' అని యువకుడు బెంబేలు పడి పోతున్నాడు.

జగన్నాథం ఏడుపు మాని, ధైర్యాన్ని తిరిగి తెచ్చుకున్నాడు.

'కంగారుపడకు నాయనా!..నాకేంలేదు... ఏదో మాలతిని చాలాకాలం తరువాత చూసిన సంతోషంలో కన్నీరు ఆగింది కాదు...నాకో చిన్న వుపకారం చేసిపెట్ట గలవా?'

'తప్పకుండా ... అలా ఆ బెంచీమీద కూర్చుందాం—పదండి—మీరు వున్నట్టుండి మూర్ఛపోతే ఏంచేసేది?'

'భయపడకు.. నాగుండెకాయిలాంటిది... అసలు రాయేననుకో...నేను ఈ తిరుగు బండికే మావూరు వెడుతున్నా'

'అదేమిటి? నరసింహంగారు మూడు రోజుల్లో తిరిగివస్తారు...ఆయన్ని చూడ కుండా వెళ్లటమేమిటి? ఆయన కీసంగతి తెలిస్తే నన్ను నిలువునా నరికేస్తారు... అదంతా కుదరదు...'

'అలాంటిదేం జరగదు... అతనికి నా తత్వం బాగా తెలుసు. అతనిమాట మన్నించి వచ్చానని చెప్పు... మాలతి పెళ్ళి చూసే అదృష్టం లేకపోయింది...'

'సరేసరే!...ఇందాకా లోకంలో ఎన్నో విచిత్రాలు జరుగుతున్నాయన్నాను. ఇది అన్నింటికి మకుటంలా వుంది...'

'ఆమెకు బహూకరిద్దామని ఈ పుస్తకం తెచ్చాను. నరసింహానికిస్తే ఆమె కందజేస్తాడు.'

యువకుడు పుస్తకం అందుకుని పేజీలు తిరగేశాడు.

'మీకొంచెం జ్ఞానదృష్టిలాంటిది కూడా వుందనుకుంటాను ... మాలతి సంస్కృతంలో దిట్ట...ఆసంగతి మీకెలా తెలిసిందో మరి!'

జగన్నాథం నవ్వుకున్నారు. తనకు మాత్రం ఆ ప్రశ్నకు జవాబు తెలిస్తేగా!

'మరి నేను సెలవు తీసుకుంటాను... నీకు చాలా శ్రమిచ్చాను.. నన్ను క్షమించు.'

'మీరు పెద్దవారు ! ... అలా అన కూడదు ఇంతకూ మీరేవూరెళ్లాలి?...' జగన్నాథం చెప్పాడు.


'పన్నెండున్నరక్కాని మీ రైలు రాదు. స్నానం అదీచేసి భోంచేసి వెళ్ళండి—క్షణంలో తీసికెళ్ళి, క్షణంలో తీసు కొస్తాను. పెళ్ళింట భోంచేసినట్టూ అవుతుంది.

'వద్దునాయనా! ... కాఫీ తాగాముగా!... చాలు...అన్నట్టు మరో సంగతి కూడా నర సింహంచెవిని వేయి...'

జగన్నాథం చెప్పాలా, వద్దా అని ఓనిమిషం తటపటాయించారు.

'నాభార్య చనిపోయి పదిసంవత్సరాలైం దని, నేను ఒంటరిగానే వుంటున్నానని చెప్పు...వస్తాను మరి...' అంటూ బ్రిడ్జి దిగసాగారు.

బరువుగా అడుగులువేస్తూ, ఆ చేతి సంచీతో, మూర్తీభవించిన శోకంలా నడచి పోతున్న ఆయన్ని చూడగానే ఆయువకుడి కళ్ళు కూడా అశ్రుపూరితాలయ్యాయి. ●



రాబిన్ బ్లూ
ప్రపంచమంతటా చాలా హెచ్చుగా అమ్మబడుతున్న నీలి

ప్రపంచమంతటా స్వచ్ఛమైన అల్ట్రా మెరైన్ నీలి. వస్త్రాలకు తెలుపుదనాన్ని చేకూర్చడంలో సాటిలేనిదిగాను రాబిన్ బ్లూ బహుళ ప్రఖ్యాతి పొందివున్నది.

ప్రకృతిసిద్ధమైన కంటికింపుగావుండే తెలుపుదనాన్ని చేకూర్చగల నికార్సయిన నీలి రాబిన్ బ్లూ. ఒక పొట్లంతో ఎన్నోసార్లు వస్త్రాల నుతుకవచ్చు. రాబిన్ బ్లూ వస్త్రాలకు చెరుపు చెయదని జ్ఞాపకం వుంచుకోండి.

నకిలీ వాటిని గమనించండి. అచ్చమైన రాబిన్ బ్లూ కోరి తీసికోండి.





మీ వస్త్రాలకు ప్రకృతిసిద్ధమైన,
కంటికింపుగావుండే తెల్లదనాన్ని
రాబిన్ బ్లూ
చేకూర్చుగలదు



ARBC 29 TEL

ఆశ్రయం

నాటకం

ఆదివిష్ణు



(గత సంచిక తరువాయి)

మూడవ భాగం

(ఇది నెలరోజుల తర్వాత చెన్నకేశవులి మేడలోనే జరిగిన ఉదంతం మేడలో మునుపటి హంగులన్నీ వున్నా, అక్కడ దిగులు కాపురం చేస్తోంది సీతఫోటో, మధ్యగుమ్మం మీద వ్రేళ్లాడుతోంది ఆఫోటోకి దండవేసేరు మేడమెట్లు దిగుతూ చెన్నకేశవులు సీత ఫోటోవేపు చూసేడు మెట్ల మీదనే నించుని సుబ్బారావుని పిలిచేడు)

చెన్న సుబ్బారావ్ తొరగారా!

సుబ్బా (ప్రక్కగదిలోంచి సుబ్బారావు సూట్ కేసుతో సహా హాల్లోకి వచ్చేడు) పిలిచేవా బాబాయ్?

చెన్న పిలవడంకాదురా, గొంతు పగిలేట్టు అరిచేను మా అమ్మఫోటోకి దండ వేసింది ఎవడ్రా?

సుబ్బా నేనుకాదు బాబాయ్

చెన్న చక్రపాణిగాడేనా?

సుబ్బా అవును సీతకి దండవేసి, కళ్లలో నీళ్లు నింపుకుని పదినిమిషాలపాటు బొమ్మలా నించున్నాడు గూడాను

చెన్న కాల్చి పారేస్తానని చెప్పు అది వున్నన్నాళ్లూ దాని వుసురు పోసుకున్నాడ్రా వాడు అది పోయిందిగా, ఇక దండలేయడం మొదలెట్టాడు వాడు హంతకుడు పక్కామర్డరర్ పిస్తోలు, కత్తి, విషాల్తో మనుషుల్ని చంపడు వాడు కేవలం, వాడి మాటల్తోనే చంపేయగల మొనగాడు దండలేస్తాడా దగాకోర్! వాడిని నమ్మి వాడి మాయమాటలకి మత్తెక్కి కన్న కూతురు ఉసురు పోసుకున్నాను తీసేయ్ ఆదండ ఆపుణ్యాత్మురాలికి వాడెవడు దండ వేయడానికి? తీసి పారేయ్

సుబ్బా (దండతీసి చెన్నకేశవులికిస్తూ అన్నాడు) పోనీ, నువ్వు వేయ్ బాబాయ్

చెన్న (తన చేతులు చూచుకున్నాడు) వొద్దురా సుబ్బారావు! ఈ చేతులు గూడా పాపంచేసుకున్నాయి నేనూ దుర్మార్గుడినే దండవేయడం నాచాతగాదు ఒకపని చెయ్యి అది బతికున్నాళ్లు నీతోనూ, సత్యంతోనూ మనసు విప్పి మాటాడింది మీయిద్దరే దానికి స్నేహితులు నువ్వే దండ వేయ్

సుబ్బా (అదేదండని సీత ఫోటోకి వేసేడు) ఇవాళైతే వేసేను గానీ, రోజూ ఎలా బాబాయ్? ఈఇంట్లో వుండేది నువ్వా, బావగారూను మీ యిద్దర్లోనే.

చెన్న బావగారెవడ్రా సన్నాసి! నాకూతుర్తో వాడూ చచ్చేడు. ఇక ఈయింట్లో వాడికి స్థానం లేదు తెలిసిందా?

సుబ్బా అదేంమాట? నీకతను అన్ని విధాలా సాయపడిన మనిషి

చెన్న అదిగో— ఆసాయంతోనే నన్నుముంచేడు ఆపేరుతోనే నాకూతురిగొంతు కోసేడు మహాతల్లి! ఎక్కడ కన్నుమూసిందో ఏమో? ఒరేయ్. నీతోనూ ఏం చెప్పిందికాదా?

సుబ్బా ఆరోజు ,సీత అందర్తోనూ చెప్పింది గదా బాబాయ్ తన శవాన్ని సైతం మనకిదక్కనివ్వనని

చెన్న అయిపోయిందిరా? అంతా అయిపోయింది ఇక్కడ సుఖాల్నీ, దర్జాల్నీ అన్నింటిని తనతోనే తీసుకు పోయింది ఇక మిగిలింది చీకటి చీకటి

సుబ్బా మనసు కుదుట పరుచుకోవాలి బాబాయ్ ఎన్నాళ్లని పోయిన వాళ్లగురించి బాధపడతాం చెప్పు?

చెన్న (మళ్ళా మేడెక్కుతూ అన్నాడు) ఒరేయ్ నామనసేం బాగోలేదురా దాసువస్తే కిందే కూచోబెట్టు మేడమీదికి పంపకు నేను ఏకాంతంగా కూచోవాలి

సుబ్బా రైలుకి వేళయింది నేను వెళ్లిపోవాలి

చెన్న వెళ్లిపోతానంటావా? అవున్లే ఇక్కడ సీత లేదుగదూ! వెళ్లిపోక ఏం చేస్తావులే! అవున్రా అబ్బీ! నువ్వు చెప్పింది నిజం

(నీరసంగా నవ్వేసి మేడ మీదికి వెళ్లిపోయేడు అతనలా వెళ్లగానే బయటనుంచి దాసు వొచ్చేడు దాసు చెన్నకేశవుల్ని అనుసరించ బోయేడుగానీ, సుబ్బారావు అతన్ని పట్టుకుని ఆపేడు.)

సుబ్బా: ఇప్పుడు వెళ్లకండి బాబాయి మనసు బాగోలేదు

దాసు (సుబ్బారావుని ఎగదిగా చూసేడు) నేనాయన పెర్సనల్ అసిస్టెంట్ని

సుబ్బా తెలుసండిబాబూ! మిమ్మల్ని మేడమీదికి రావద్దని నాతో చెప్పేడు.

దాసు వారం రోజుల్నుంచీ చూస్తున్నాను.

సుబ్బా ఏవిటో?

దాసు ఇక్కడివరస ఏం బాగోలేదు గొంతుమీద కూచున్న వ్యవహారాలు చాలావున్నాయి

సుబ్బా వుంటాయిమరి! గాని దాసుగారూ! ఇవన్నీ బాబాయికి తెలీకూడదు సీత పోవడంతో గొప్ప షాక్ తినేసేడు

దాసు ఇవాళ శోభనాద్రిగారింటో డిన్నరుందిసార్!

సుబ్బా తిన్నగా మీరొక్కరే వెళ్లండి స్వామీ!

(దాసు, ఏం చాతగాక తలపట్టుకు కూచున్నాడు)

సుబ్బా ఎంచక్కా మీయింటికి వెళ్లిపోగూడదూ?

దాసు వారంరోజుల్నుంచీ అదేచేస్తున్నాను కాని సార్, మనకి చేతినిండా పన్లేకపోతే తోచి చావదు.

సుబ్బా అంతేనా? లేక మీ హోదా పెరగదా?

దాసు హోదా? (తేలిగ్గా నవ్వేడు కాలుమీద కాలు

వేసుకూర్చున్నాడు.)మన హోదాకేవిటిభంగం? మనహోదా మీకుందేమో చెప్పండి చూద్దాం

సుబ్బా: లేదు బాబూ! కేవలం గుమాస్తాగాడిని

దాసు: అల్లారండి దారికి. మీజీతం మీకేమైనా సరిపోతుందా?

సుబ్బా: సరిపెట్టుకుంటున్నాను. ఏవో నాలుగు ట్యూషన్లు గూడా చెప్పుకుంటున్నాన్లెండి.

దాసు: ఎవరికి? పిల్లకాయలకేగా? వెరీబేడ్. ఇక్కడ మనం గూడా ట్యూషన్లు చెబుతాం. ఎవరి కనుకున్నారు? పిల్లకాయలకి కాదు. యమ్మెల్యే బాబులకు చెబుతాం. ఒక ఎమ్మెల్యే వున్నారు. పేరు చెప్పను. గురువుగారికి అఆలు నేర్పింది నేను. తెలుగైంతర్వాత—మోజుకొద్దీ—ఇంగ్లీషు నేర్ప మన్నాడు. ఆల్‌రైటని ఏబీ సీలునేర్ప డం ప్రారంభించేను. ఇవాళే 'కె' దిద్దు కుంటున్నాడు. 'తొరగాచెప్పు పంతులు. ఇంతాలస్యమేంటి?' అంటాడు. ఫర్లేదుసార్ 'కె' అంటే ఏవిటనుకున్నారు? సగం అక్షరా లొచ్చినట్లు లెక్క. ఈఎన్నికలకి ఇక్కడికిచాలు. మిగతా సగం వొచ్చే ఎన్నికలో నేర్చుకోవచ్చావ టాని నచ్చ చెప్పేను. మానవుడు నోరెత్తలేదు. ఆయనే గనక 'జడ్' వరకూ నేర్చుకుంటే మనల్ని నోరెత్త నివ్వడు. అది వేరే విషయం. మన చేతిలోనే వాళ్ల పిలక లుండాలి. అది గురువుగారి పాఠం. !

సుబ్బా: బావగారేగా? పాపం బావగారి రోజులు బాలేదు. బాబాయికీ బావగారికీ క్షణం పడిచావడం లేదు.

దాసు: మామా అల్లుళ్ల తగాదాలు ఎన్నాళ్లుం టాయిలెండి. మన ఎరికలో మహా మహా వాళ్లే రాజీ కొచ్చేస్తున్నాను. ఉదాహరణకి, నాదగ్గిర అఆలు నేర్చుకున్న ఎమ్మెల్యే గారు రోజా కొకర్తో తగాదాపడి, రోజుకో పార్టీ మారి ఖంగారు పడుతున్నా—ఎవరూ అయన్ని 'ఛీ, ఫో' అని కసిరి కొట్టలేదు తెలుసా?

సుబ్బా: అన్నట్లు దాసుగారూ! మీ శిష్యుడికి అక్షరాలు నేర్పడమేనా లేక ముష్టి యుద్ధాలూ కుస్తీలూ, కసరత్తులూ అవన్నీ నేర్పుతున్నారా?

దాసు: జోక్ చేస్తున్నారు.

సుబ్బా: కాదుబాబూ నిజమే చెబుతున్నాను. ప్రభు త్వాలు పడిపోవడం మీరు వినడం లేదా దాసుగారూ? అక్కడెక్కడో రాళ్లు రువ్వుకుం టున్నార్ట, చొక్కాలు చింపుకుని ముష్టి యుద్ధాలు చేస్తున్నార్ట. కుస్తీలు పడు తున్నార్ట, ఒకటా బాబూ?

దాసు: అప్రమాదాలగురించి నాకు చెప్పకండి. ఆవిష యాలు మనం మాటాడుకోకూడదు. విద్యా దానమన్నారు అది మహా గొప్పదానం గనక మనం చేసి పారేస్తున్నాం.

(చక్రపాణి లాల్చీ పైజమాతో లోపలికొచ్చేడు అతన్ని చూచి మాటలాపేరు. చక్రపాణి సీత ఫోటో వేపు భారంగా చూచి ఓమూలకుర్చీలో కూర్చుచున్నాడు. అతనికి సుబ్బారావుసూటు కేసు కనుపించింది.)

చక్ర: వెళ్లిపోతున్నావా సుబ్బారావూ?

సుబ్బా: (సూటు కేసు పుచ్చుకున్నాడు.) అవును బావగారూ! మీరొచ్చే వరకూ వుంటే మీగ్గూడా చెప్పి పోవచ్చు గదాని మీకోసమే ఎదురు చూస్తున్నాను. మీరొచ్చేరుగా. శెలవు. ఇక వెళ్లొస్తాను. వొస్తానండి దాసుగారూ! బాబాయి మేడదిగొస్తే నేను వెళ్లినట్లు చెప్పండి.

(సుబ్బారావు వెళ్లిపోయేడు. దాసు గుమ్మం వరకూ వెళ్లి మళ్లా చక్రపాణివేపు నడిచేడు.)

దాసు: అద్దంలో చూచుకో ఎంత నీరసించిపోయేవో?

చక్ర: అదిసరేగానీ నేను చెప్పింది తెచ్చావా?

దాసు: (జేబు తడుంకొని అన్నాడు) తెచ్చేను.

చక్ర: గుడ్. ఇవాళ ప్రళయం జరుగబోతోంది దాసూ!

దాసు: నాకేవిటో భయంగా వుంది పాణి!

చక్ర: చిత్రమేవిటంటే భయంభయమంటూనే నువ్వెన్నో సాహసాలు చేయడానికి సిద్ధపడు తున్నావు. నీ పవర్ అలాంటిది. ఇవాళ్టితో మావకీ నాకూ మధ్య లావాదేవీలు పూర్తవ్వాలి సీత పోయినందుకు ఆయనొక్కడే కాదు ఏడ్చేది. ఇవతల నేనేంత కుమిలిపోతున్నానో తెలుసా?— నామాటవిని నాతో మావయ్య రాజీకొచ్చేడా సరేసరి. లేదూ—

దాసు: చెప్పకరా బాబూ!నువ్వుత్తరౌడీవైపోతున్నావు

చక్ర: (నవ్వేడు) ఇంకెక్కడ రౌడీ ? సీతచావుతో ఈరౌడీ నవనాడులూ కృంగిపోయేయి దాసూ! ఈపులి కోరలూడ బెరికింది సీత. నన్ను పెద్ద ఇబ్బందిలో ఒదిలి వెళ్లిపోయింది. కాని, ఈమలుపు నేను వూహించలేదు. ఏవిటోరా దాసూ, అనుక్షణం సీత నాకు గుర్తుకొస్తోంది. శపించిందేమొ, సుఖం లేకుండా చేస్తోంది.

(మేడ మీద శబ్దమైంది.)

దాసు: ష్. గట్టిగా మాటాడకు. ఆయన దిగొ స్తున్నాడల్లే వుంది.

చెన్న: సుబ్బారావ్: నాకు సీత కనుపించిందిరా. సీత కనుపించింది.

(గబ గబాకిందికి దిగొచ్చేడు. దాసునిచూస్తూ అన్నాడు.)

చెన్న: దాసూ! నాకు సీతకనుపించిందోయ్. మనతోటలో రావిచెట్టు పక్కన నిలబడి ఏడుస్తూ కనిపించింది. చూస్తున్నంతలో, నాతల్లి మళ్లీ మాయమై పోయిందోయ్.

దాసు: సార్! మీరు కాసేపు కూచోండి. మీమనసు కుదుట బరుచుకోండి.

(చక్రపాణి లేచి నించున్నాడు. చెన్నకేశవులు కూచున్నాడు.)

చక్ర: నేనూ, సీత స్మృతులనుంచి తప్పించుకో లేక పోతున్నాను.

చెన్న: నువ్వు నోర్మూయ్. నువ్వు మాటాడకు సీతకి నీకూ సంబంధమేవిటసలు? నన్ను ఆశ్రయించే నిమిత్తమే సీతని వుపయోగించు కున్నావు. అంతే. ఏపాపం ఎరగని సీత అన్యా యమై పోయింది. సీత పేరెత్తడానిగ్గూడా నీకు హక్కులేదు. తెలుసా? దాసూ, అతన్ని నాతో మాటాడొద్దని చెప్పు.

(అప్పుడు ఫోన్ మోగింది. దాసు ఫోను తీసుకున్నాడు. విన్నాడు.)

దాసు: (చక్రపాణిని ఉద్దేశించి) మిస్ మంజుల నిన్ను పిలుస్తోంది.

చెన్న: (మంజుల పేరు వినగానే రుద్రుడయ్యేడు) ఏది ఇలా యివ్వు (ఫోన్ పుచ్చుకుని గట్టిగా అరిచేడు.) ఇదో అమ్మాయ్... వాళ్ల దగ్గి రుంచుకునే ఫోన్ చేసావా?....వాళ్లదగ్గి రుంచుకొనే ఫోన్ చేసేవా అంటున్నాను. జాగ్రత్త. కాల్చి పారేయగలను. వింటున్నావా ఛ.... ముండా ఫోన్ పెట్టు. మళ్లాయిల్లాంటి బుద్ధితక్కువ పనులుచేసేవంటే అతన్నీ నిన్నూ ఫాన్సీ కార్నర్ సెంటర్లోనించోబెట్టి కాల్చి పారేస్తాను. ఫోన్ పెట్టేయ్. (ఫోన్‌పెట్టేస్తూ అన్నాడు.) వెధవదర్జా యిదీనూ. ఆముండా, ఈరౌడీ— వీళ్లిద్దరే దాసూ— నాకూతుర్ని పొట్టె పెట్టు కున్నది.

చక్ర: మావగారూ!

చెన్న: ఖబడ్దార్! మన బంధుత్వం సీతతోనే పోయింది. నన్నాపేరుతో పిలిస్తే నేనూరు కోను. ఒళ్లు చీరేస్తాను. నాకూతురి గొంతు కోసిందినువ్వుకాదూ?

చక్ర: (కోపం వొచ్చింది). అప్రయత్నంలో మీరూ చేరేరు.

చెన్న: నోర్మూయ్.

చక్ర. నో..నేను నోరుమూసుక్కూచోడానికి వీల్లేదు. మనం ఇవాళ కొన్ని నిజాలు మాటాడుకోడం మంచిది. మీరన్నట్టు మీ ఆశ్రయం చేరేనిమి త్తమే నేను కొన్ని త్యాగాలు చేసేను. మేన మామ కూతుర్ని కాదన్నాను. నన్ను పెంచి పెద్దచేసిన అన్నయ్యని గెటవుట్ అన్నాను. చివరికి మీసీతని కట్టుకున్నాను. ఇప్పుడు మన మధ్య ఆసీతలేదు. మనల్నిద్దర్నీ అన్యాయం చేసి చచ్చి వూరుకుంది. సీత చచ్చి పుణ్యం కట్టుకుంది. నేను గాని, మీరుగాని, ఇలా దూర దూరంగా బతికి సుఖపడేది అబద్ధం. ముందీ మాటకి వొప్పుకోండి.

చెన్న: నేనొప్పుకోను. సీత చావుతోనాకు సంబంధం లేదు. కేవలం నీ అమానుషత్వం భరించలేకనే సీత పోయింది. దాని బతుక్కినువ్వు క్లాస్‌వన్ విలన్‌గాడివి.

చక్ర: (నవ్వేడు—విద్వేలాసంగా)

చెన్న: నల్లిలా నవ్వుతావెందుకు? నేనంటూన్న మాటలు నీకు పువ్వులల్లే తగుల్తున్నాయ్ తప్ప శూలాల్లా లేవు. అదే మరొకడైతే ఉరేసుకు చచ్చేవాడు. నీకు మానభిమానాం బొత్తిగా లేవు గనకే ఛీ కొట్టినాఈ గడప దాటి వెళ్లడం లేదు.

చక్ర: ఎక్కడికి వెళ్లను?

చెన్న: ఏమో., అదినాకు తెలీదు. ఇక్కడొద్దంటు న్నాను.

చ(క: ఇవాళమీరు గాకపోతే, నాకెవరుసార్ దిక్కు? సీతని పెళ్ళి చేసుకున్న మర్నాటి నుంచే దేవుడి లాటి అన్నయ్యని దూరం చేసుకున్నాను. ఇప్పుడు మళ్ళా ఏంమొహం పెట్టుకొని మా అన్నయ్య దగ్గరికి వెడతాను. ?

చెన్న: ఇంకేం చెప్పకు. రెండు రోజులు గడువిస్తాను. ఏదోఒక దారి చూచుకొని వెళ్ళిపోవడం నీకూ నాకూ మంచిది. దాసూ! నేను మేడ మీదకి వెడతాను. ఇంకోతడవ....ఎవరది?... మంజూగదూ. అది ఫోన్‌చేసినట్టు తెలిస్తే దాని అంతు చూస్తానని చెప్పు.

(మేడమీదికి వెళ్ళిపోయేడు క్షణాలు విరామం.)

చ(క: రెండు రోజులు టైమిచ్చేట్ట ఫూల్! నన్ను అన్యాయం చేయాలనుకున్న మనిషి బతికి బయట పడలేదింతవరకూ. మావా! నీ అంతుచూచిగాని నేనిక్కడ్నుంచి కదలను తెలుసా? ఇవాళకాపోతే, రేపైనా దారికొస్తావని నెల్లాళ్ళుగా నీచావుకి వాయిదా వేస్తూ వొచ్చేను. రాస్కెల్!నాకు అల్టిమేటమ్ ఇచ్చేపాటి మనిషివా? (సీత ఫోటోవేపు నడుస్తూ అన్నాడు.) నాబతుకు నీబతుకుతో ముడి పడినట్టు తెలుసుకోలేకపోయేను సీతా! క్షమించు. మీనాన్న నామీదకత్తిగట్టేడు. కట్టు బట్టల్తో నన్ను వీధిలోకి తోలేస్తున్నాడు. నువ్వంటే నాకీ అవమానం జరిగేదా. ఆత్మసాక్షిగా నువ్వు చావాలని కోరుకోలేదు నేను. కాని కాని, ఇవాళ మీనాన్న చావుకినేనే కారణమవుతున్నాను. సీతా, నువ్వేంబాధపడకు ఎవడిచావు ఎవడిచేతుల్లో రాసి పెట్టివుందో సరిగ్గా అలాగే జరిగి తీరుతుంది. గనక మీ నాన్నని చంపే తప్పు నాదికాదు. అలారాసి పెట్టిన దేవుడిదే తప్పు. ఫిలసాఫికల్‌గా ఇదంతా 'మాయ' అని చెబుతున్నాను. నన్నూ, నా దుర్మార్గాన్నీ క్షమించు సీతా! క్షమించు.

(గ్లాసులో (బ్రాందీపోంచుకుని, కొంచెంచప్పరించి, వొచ్చి సోఫాలో కూచున్నాడు. ఆగ్లాసుని చేతుల్తో రాస్తూ దాసుతో అన్నాడు).

ఆశ్రయం

చ(క. లాభంలేదురా దాసూ! చేయిదాటిపోయేడు. మావరోజా ఇవాళ్టితో పండిపోయింది.

దాసు: గట్టిగా అరవకుపాణి! నాకేవిటో దడగావుంది.

చ(క: నువ్వు తెచ్చింది ఇలా ఇవ్వు.

(దాసు, పాణికి ఓపొట్లం మిచ్చేడు. దాన్ని ఆప్యాయంగా చూస్తూ పాణి అడిగేడు.)

చ(క: ఎంత ముద్దొస్తుందిరా! ఏక్లాస్‌పాయిజనా?

దాసు: పేగులెక్కడివక్కడ మసై పోతాయి.

చ(క: ఈపాణి నీకెన్నడూ అన్యాయం చేయలేదు. తమ్ముడూ! ఇంకా బాగుపడిపోతావు. నిజం చెప్పేదా దాసు! నీలో యింకా మంచితనం చావలేదు. గనుక కొంచెం భంగారు నీకు. మనం ఎన్నెన్ని ప్లాన్స్ వేశాం గాదురా? ఇవాల్టితో నాప్లాన్స్‌కీ, నీసేవలకీ గుడ్‌బై.

(విషాన్ని (బాందీ సీసాలో కలిపి అన్నాడు)

చ(క: ఇది పుచ్చుకుని మావయ్య ఫినిష్. ఇది ఆత్మహత్య, హత్యా?—అవన్నీ నాకొదిలెయ్. అందులో నీసాయం అక్కర్లేదు. వెళ్ళి, మావయ్యని మెల్లిగా కిందికి లాక్కురా. పానీయం ఇద్దాం. నేను వెళ్ళి పోతున్నానని ఆమనిషికి తెలిస్తే గబ గబా మేడదిగి కిందికొస్తాడు. వెళ్ళి పోతున్నానని చెప్పు. వెళ్ళు. క్విక్.

(దాసు గుటకలు మింగుతూ మేడెక్కేడు. కాసేపటికి మేడమీది నుండి మాటలు వినిపించేయి.)

చెన్న: ఏవంటున్నాడు వాడు? వెళ్ళిపోతానంటున్నాడా?

(చ(కపాణి నవ్వుకుంటూగదిలోకి వెళ్ళేడు)

దాసు: వెళ్ళే (ప్రయత్నంలోనే వున్నాడండి.

చెన్న: నిజమే?

దాసు: కావలిస్తే, వొచ్చి చూడండనారా ఎల్లాగగా శోభనాద్రిగారింట్లో ఉన్నరు టైమూ అయిందిగా. రండి.

(ఇద్దరూ మేడదిగుతూండగా చ(కపాణిసూటుకేసుతో గదిలోంచి బయటకొచ్చేడు. వాళ్ళి ద్దర్నీ చూచి అన్నాడు—బాధగా)

చ(క: వెళ్ళొస్తాను మావగారూ!...దాసూవెళ్ళొస్తా!

దాసు: ఎక్కడికి?

చ(క: నాకు తెలీదు. ఎక్కడికైనా వెళ్ళిపోడానికి సిద్ధపడ్డాను. మీ అందరికీ దూరంగా వెళ్ళి బతుకుతాను.

దాసు: పాణి!

చెన్న: నువ్వు బతిమలాడకు. అతన్నివెళ్ళపోనివ్వు.

చ(క: ఏజన్మలో పాపం చేసుకున్నానోగాని దాసూ! ఇవాళ ఏకాకినై పోయేను.

చెన్న: కాకులూ, కుక్కలని ఉపన్యాసం చెప్పకోయ్. నాకు వొళ్ళుమంట. ఉపన్యాసాల్లో పుట్టి పెరుగుతున్న వాళ్ళము. మాకు చెప్పకు. వెళ్ళిపోతానంటున్నావు. చాలామంచి విషయమే చెప్పావు. చాలా సంతోషంగా వుంది. వెళ్ళిపో.

(చ(కపాణి సీతఫోటోవేపు చూచి, ఏదోగుర్తువొచ్చిన వాడిలా నటించేడు. సూటుకేసుని కిందనుంచి అన్నాడు.)

చ(క: మాపెళ్ళి ఫోటోలు గదిలో మరిచిపోయేను తెచ్చుకుంటాను.

(గదిలోకి వెళ్ళేడు)

చెన్న: (అనుమానం వొచ్చింది) వీడసలు వెళ్ళిపోతాడంటావా దాసూ!

దాసు: వెళ్ళేట్టే వున్నాడు సార్!

(విషం కలిపిన (బాందీని గ్లాసులో పోంచి తీసుకొచ్చి చెన్నకేశవులికిచ్చాడు.)

దాసు: పుచ్చుకోండి.

చెన్న: ఏంపుచ్చుకోడమో! ముండాశనిగాడు ఈయిల్లొదిలిపోతె, ఆనక పీపాలే పుచ్చుకోవచ్చు. వాడిని వెళ్ళిపోనివ్వు.

దాసు: (కులాసాగా నవ్వేడు) అతను వెళ్ళిపోతాడులెండి. అభయం మీకక్కర్లేదు. పుచ్చుకోండి. తర్వాత ఘనమైన డిన్నరు వుండనే వుంది.

చెన్న: పుచ్చుకోమంటావు. (రెండు గుటకలువేసి దాసువేపు తిరిగి అన్నాడు) ఏమిటోయ్‌దాసూ! కొంచెం కొత్తగా వుందే? (గ్లాసుని పూర్తి చేసేడు. ఖాళీగ్లాసుని దాసుతీసుకున్నాడు. మళ్ళానింపి ఇచ్చేడు. చెన్నకేశవులు రెండో తడవగూడా తాగేడు) అబ్బ దీందుంపతెగ. మనిషిని తోసి పారేస్తుంది. ఏం పవరూ!

(గబగబా వచ్చి సోఫాలో కూచున్నాడు).


(చ(కపాణి వుత్తచేతుల్తో తిరిగొచ్చేడు. అతన్ని చూచి చెన్నకేశవులు అన్నాడు)

చెన్న: ఫోటోలని వెళ్ళి ఖాళీ చేతుల్తో తిరిగొచ్చేవ్? ఏవిటి కథ.

చ(క: (మెత్తగా నవ్వేడు)

చెన్న: పొద్దస్తమానం అంతసహ్యంగా నవ్వడంకంటే వేరే పన్లేదా ఏం? దాసూ, కథేవిటో కనుక్కో.

చ(క: ఏంలేదు మావగారూ! మీకథ అడ్డంతిరిగింది.



చెన్న: అడ్డం తిరగడమేమిటి నీ తలకాయ్! ఇన్నాళ్లూ నిలువుగా నడిచిందా?

చక్ర: గుడ్ బై మావా! యూ ఆర్ గోయింగ్ టు హెల్!

చెన్న: అంటే?

చక్ర: నరకానికి వెడుతున్నారు. మరో రెండు నిముషాల్లో ఆ సోఫాలో కళ్లు మూసి, మూడో నిమిషంలో నరకంలో కళ్లు విప్పుతారు. (నవ్వేడు)

చెన్న: (చిరాకు కలిగింది.) ఏవిటా వెధవనవ్వు. అవు ముందు, తిన్నగాచెప్పు.

చక్ర: మిస్టర్ చెన్నకేశవులూ!

చెన్న: పళ్లూడ గొడతాను. ప్రజల్లా మాటాడకు. చిరాకు నాకు.

చక్ర: కొద్దిసేపట్లో మీరు చచ్చేది ఖాయం. మీరు త్రాగింది బ్రాందీ కాదు. విషం. ఆ విషాన్ని తీసుకొచ్చింది మీ అంగరక్షకుడు దాసు— థేంక్స్ దాసూ— ప్రయోగించింది నేను. థేంక్స్ దాసూ!

చెన్న: (చేతిలోని గ్లాసు కిందపడిపోయింది) టు వి...

ఆశ్రయం

ఏమిటిది? మోసం. విషం కలుపుతావా దాసూ? నీకు నేనేం అన్యాయం చేశాను? అమ్మమ్మ ఎంత పని చేశావురా దాసూ! (గట్టిగా అరిచేడు) దాసూ!

(దాసు తలొంచుకున్నాడు)

చెన్న: మాటాడరా వెధవా! ముందు ఫోన్‌చెయ్యి, పోలీసుల్ని, డాక్టర్ని అందర్ని రమ్మను. ఎంత నమ్మక ద్రోహంరా దాసూ!

(దాసు ఫోన్‌మీద చేయి పెట్టేడు. చక్రపాణి ఆచేతిని తొలగించేడు)

చక్ర: గిలగిలా తన్నుకు చచ్చేముందు నాకు క్షమాపణ చెప్పు మిస్టర్ చెన్నకేశవులు, నా గొప్పతనాన్ని మెచ్చుకొని మరీ చావు. సంతోషిస్తాను.

చెన్న: దాసూ!

దాసు: సార్!

చెన్న: ఫోన్ చేయరా బడుద్ధాయ్.

దాసు: ఫోన్‌తో అవసరం లేదుసార్!

చెన్న: మీకుట్ర కాల్చి పారేయనూ! ఎందుకురా వేళాకోళం. ఫోన్ చేయరా గాడిద!

దాసు: ఈ ప్రపంచంలో సార్! అంతటా పాణిలే వుంటారనుకోకండి. మంచి వాళ్లూ వున్నారు. నాకు మీమీదగాని, మీకు నామీద గాని పగలేదు. ఒక విధంగా నన్ను ఉద్ధరించింది మీరే! మిమ్మల్ని చంపుకునేంత ఫూల్‌నా సార్ నేను? నేను తెచ్చింది విషమని బ్రాందీలోకలిపి మీకివ్వమన్నాడు పాణి. అతని కుట్రేమిటో మీరు స్వయంగా చూడాలనే అభిప్రాయంతో నేనీ నాటకం ఆడేను. నేను తెచ్చింది విషంకాదు. మీకేం ఫర్లేదు. మీకంత నమ్మకం లేకపోతే, నేనూ ఈ బ్రాందినే తాగుతాను. చూడండి. (ఆ సీసాలోని బ్రాందినే గటగటా తాగేడు మూతి తుడుచుకున్నాడు) ఒరేయ్ పాణి! నిన్ను దెబ్బ తీసేన్రా. క్షమించు. ఈ విద్యలో ఎబీసీలు నేర్పిన మాష్టారువి. ఇవాళే గురుదక్షిణ సమర్పించుకున్నాను. గుర్తుందిట్రా పాణి! నీమోచేతి నీళ్లుతాగే ఫూల్‌నని నన్ను నిర్లక్ష్యం చేసేవ్. దానికి నేను సిగ్గుపడి చావలేదు. నీ అల్పత్వం ఒక సహృదయుడ్ని మింగుతుందంటే— ఇవాళ యింత ఎదిగిన మనిషిని గనుక సహించలేక పోయేను.

(చక్రపాణి కోపంతో వూగిపోయేడు)

చక్ర: స్కౌండ్రల్! నన్ను దెబ్బ తీస్తావుట్రా!

(దాసుమీదికి దూకబోయేడు. దాసు తప్పుకుని చక్రపాణిని చాచి కొట్టేడు. చక్రపాణి గుమ్మంమీద పడిపోయేడు)

దాసు: ఎదిగిపోయాన్రా! నిన్నుమించి ఎదిగేను. నా మీద చెయ్యెత్తితే, నీరక్తాన్ని చూస్తాను.

చెన్న: (లేచినించున్నాడు) సెహభాష్ దాసూ! వెధవని పచ్చడిచేసి బయటికి తొయ్. అమ్మమ్మ...మనిషి ప్రాణాలే తీయబోయేడు. వీడ్ని జన్మలో నమ్మరాదు.

(ఫోన్ మోగింది. దాసుపుచ్చుకున్నాడు. కాసేపు విన్నాడు. మవుత్‌పీస్‌మూసి చెన్నకేశవులుతో అన్నాడు)

దాసు: డిన్నర్‌కి రావలసిన వాళ్లంతా ఒచ్చేరుట.... మనదే ఆలస్యం..

చెన్న: ఒచ్చేస్తున్నామని చెప్పు.

దాసు: ఇదిగో ఇప్పుడే ఒస్తున్నాంసార్....థేంక్యూ. (ఫోన్‌పెట్టేసేడు)

చెన్న: (చక్రపాణితో) నాకింత ద్రోహం తలపెట్టిన నిన్ను క్షమించగలుగుతున్నానంటే, అది కేవలం మా పెద్దల అదృష్టం. వెళ్లిపో పాణి! మళ్లా ఈజీవితంలో నాకు నీ మొహం చూపకు. ఇప్పుడు మేము అర్జంటుగా బయటకు పోతున్నాం. మళ్లా మేమిక్కడికి ఒచ్చే వేళకి నువ్వుండకూడదు. ఉంటే —నీప్రాణానికే ముప్పు. రా, దాసూ! వెడదాం.

(ఇద్దరూ వెళ్లిపోయేరు. కారు కదలిన శబ్దమైంది. చక్రపాణి ఇందాకటి బ్రాందిసీసా వాసన చూసేడు. మిగిలిన బ్రాందీనంతా ఒక గుక్కలో తాగేసి, కసిగా అన్నాడు.)

చక్ర: మోసం. దగా. కుట్ర. దాసొరేయ్‌నిన్ను పెంచింది నేనురా! నేను. ఆఫ్టరాల్ నీడిగ్రీ నిన్ను ఉద్ధరించేదిట్రా? ఆ డిగ్రీతో గుమాస్తాగాడివై అడుక్కుతినే వాడివి. విశ్వాసంలేని జంతువ్విరా నువ్వు. ఎదిగిపోయేవా? ఈ మావకి విన్నికల్లో సాయపడ్డది నేను. మీరిద్దరూ కలిసి నాపి దెబ్బ తీస్తారుట్రా. ఛీ... మీ బతుకులు తగులబడిపోను. సాయం చేసిన మనుష్యుల్నే మరిచిపోయే పురుగుల్లా మీరు! ఐ హేట్ యు రాస్కెల్స్. (సీత ఫొటోచూచి అన్నాడు) ఎన్నాళ్లో కష్టపడి అందమైన వల తయారు చేసేను. ఆ వలలో మీరంతా చిక్కేరని సంబరపడ్డాను. చివరికి సీతా, నేనే ఫూల్‌నైపోయేను నావలలో నేనే యిరుక్కున్నాను. పిటీ! (ఒక నిశ్చయానికి ఒచ్చేడు) సీతా— —నాకు సరైన పనిష్మెంట్ నేనే నిర్ణయించుకున్నాను. ఈ పురుగుల చేత నాకు పనిష్మెంట్ దొరకదు. (లోపలికి వెళ్లి పెట్రోలు డబ్బా పట్టుకొచ్చేడు) నేనేలాగు చావాలి. నా చావువల్ల నష్టం నాకొక్కడికేకాదు. ఈ ఇంట్లో పెట్రోలు పోస్తాను. విలువైన వస్తువులూ, డబ్బూ, కాగితాలూ, ఫైళ్లూ—ఇంత పెద్ద మేడా—అన్నింటికీ నిప్పంటిస్తాను. (పెట్రోలు పోయడం ప్రారంభించేడు) ఇక్కడ భగభగమండే మంటల్లో, కాలిపోతూన్న మీనాన్న ఐశ్వర్యంతో పాటూ నేనూ మసైపోతాను. నేనొక్కడ్నీ చావను. ఈ ఇంట్లో ఒక్క వస్తువునీ భద్రంగా వుంచను ఫినిష్..... ఇవాళిక్కడ సర్వనాశనం. (పిచ్చిగా నవ్వేస్తూ— మేడమీదికి పరుగెత్తి అక్కడ గూడా పెట్రోలు పోసి కిందకి దిగొచ్చేడు) ఇవాళ తరీకేమిటో తెలీదు. ఈరోజుతో ఈ ప్లాన్స్ మాస్టర్ బతుక్కి జనగణమన... సీతా.... ఒచ్చేస్తున్నా. నిన్ను కలుసుకుంటాను. అక్కడ మాత్రం సీతా, నిన్ను పువ్వుల్లో పెట్టి గౌరవిస్తాను.

(అగ్గిపెట్టి తీయబోతుండగా సత్యం అకస్మాత్తుగా అక్కడికొచ్చి, అగ్గిపెట్టిని లాక్కున్నాడు.)

సత్య: నీకు పిచ్చెక్కింది కాబోలు!

చక్ర: వెళ్లిపో సత్యం! మీరంతా దేవుళ్లు. ఈ యింటి

ట్లోకి మీరు రాకూడదు. చేతులెత్తి నమస్కారం చేస్తాను. వెళ్లిపో. ప్లీజ్.... వెళ్లిపో.

సత్య: చాలా మారిపోయేవు పాణీ!

చక్ర: సీతలేదు సత్యం. అందుచేత నాకిక్కడ చోటు లేదు. ఇక్కడ మనుషుల్ని నేనే పెంచేను. వాళ్లేమో విశ్వాసంలేనిఘాతకులైయ్యేరు. నన్నిప్పుడు వీధులపాలు గమ్మని ఈగని తోలుతున్నట్టు తోలుతున్నారు. సీతలేని నా బతుకులో ఇకసుఖం లేదని తెలుసుకున్నాను సత్యం!

సత్య: చాలా ఆలస్యంగా తెలుసుకున్నావు. మొదట్నుంచీ మా హెచ్చరికలు నువ్వు వినలేదు. నీ అహమే నిన్నోడించింది. మహామేధావినని విర్రవీగేవు. చూడిప్పుడు. పోనీలే పాణీ! అయిందేదో అయిపోయింది. నా వెంటరా, ఈ ప్రపంచం చాలా విశాలమైంది. ఎక్కడో చోట బతక్కపోలేవు. ఒచ్చేయ్.

చక్ర: రాను. నేనెక్కడికీ రాను. నేనిక్కడ, ఇప్పుడే చావాలి. నేను జీవితానికి భయపడి చావడం లేదు. బతకడమెలారా దేవుడా అని బాధపడటంలేదు. దేవతని పోగొట్టుకుని, అల్పులతో అవమానం పొందినందుకే చచ్చిపోతున్నాను. తెలసా? కాని సత్యం— నేను సీతలాగా ఎక్కడో చావను. ఇక్కడున్న ఇన్ని హంగులమధ్య మహారాజులా చస్తాను. వెళ్లిపో సత్యం. కాలాన్ని వృధా చేయనివ్వకు. ఆ అగ్గిపెట్టిచ్చి నీ దారిని నువ్వు వెళ్లు. నిమిషాలమీద పని. ఆకాశాన్నంటే మంటలు. నిక్షేపంలాంటి మేడకి నిప్పంటుకున్నదని తెలిసి మావగుండె ఆగి చస్తాడు. వెళ్లిపో సత్యం. నా ప్రయత్నానికి అడ్డు రావద్దు.

సత్య: నామాటమీద నీకెప్పట్నుంచో నిర్లక్ష్యంగదూ?

చక్ర: ఇవాళ ఆ రూల్‌ని అతిక్రమించలేను. నన్ను చావనివ్వు.

సత్య: నిజంగానే చస్తావా?

చక్ర: అయిదు నిమిషాలాగి ఒస్తే ఆ ప్రశ్న నా శవాన్నే అడిగేవాడివి. లేకపోతే ఈ ప్రయత్నమంతా ఎందుకట? ఒక ఆడకూతురిని ఉసురు పెట్టేనోయ్. దానికి ప్రాయశ్చిత్తం యివాళ చేసుకుంటున్నాను.

(అకస్మాత్తుగా సీతపాడేపాట చక్రపాణికి వినిపించింది)

చక్ర: (గట్టిగా అరిచేడు) సత్యం!

సత్య: ఏమిటీ?

చక్ర: పాట. సీతపాట. సీత ఎక్కడ్నుంచో పాడుతోంది. నా సీత పాడుతుందోయ్. సీతా! (పరుగెత్తబోయేడు. కాని సత్యం అతన్ని పట్టుకు ఆపేడు.)

సత్య: ఎక్కడికి ?

చక్ర : సీత దగ్గిరకి. సీత పాడింది. నీకు వినపళ్లేదా?

సత్య : లేదు. అదంతా నీ భ్రమ. ఇంకెక్కడిసీత.

చక్ర: సీత పాటని నేనంత తొరగా మరచిపోలేను. సీతే పాడింది. రావోయ్ సత్యం.

సత్య: నిన్ను చూస్తుంటే జాలి కలుగుతోంది. ఇంత ప్రేమనీ ఎలా దాచుకున్నావ్ పాణీ? ఇంత ప్రేమనీ సీతకి అందజేసివుంటే మీ బతుకులో వెన్నెల నిండేదిగదూ?

చక్ర: అంతేనంటావా? ఇదంతా నా భ్రమేనా? సీత పాటకాదా? సీత రాలేదా? (ఏడుపొచ్చింది) సీతా! ఐ యామె ఫూల్! పాపిని.....నాకు గుర్తుకురాకు సీతా.

(మళ్లా అతనికి సీత పాట వినిపించడంతో పిచ్చెక్కినట్టయింది. సత్యాన్ని బతిమిలాడే ధోరణితో అడిగేడు.)

చక్ర: ఇప్పుడేమంటావ్? ఇప్పుడు నీకూ వినిపించిందా సత్యం? వినిపించిందని చెప్పవోయ్.... నా సీత బతికేవుందని చెప్పు. నా కోసం..... చెప్పవోయ్. (గాద్గదికంగా అన్నాడు) నాకు పిచ్చెక్కుతోంది సత్యం. సీత శాపం పెట్టింది.

సత్య: (చక్రపాణిని కూచో పెట్టేడు) ఇవాళ నీలో ఇంత గొప్ప మార్పు కలిగినందుకు ఆశ్చర్యపోవడమేకాదు, ఆనందిస్తున్నాను. సీతపట్ల నీ ప్రేమని గుర్తించింతర్వాత మనసూగిపోతోంది. ఈ స్థితి సీతకి తెలియజేయాలి.

చక్ర: సీతకి చెబుతావా? సీత?

సత్య: బతికేవుంది.

(చక్రపాణి చివాలున లేచి నించున్నాడు.)

చక్ర: ఎక్కడ?

సత్య: ఈ ఇంట్లో సీతకి సుఖంలేని విషయం నేనూ సుబ్బారావూ గమనించాం. ఆనాడు సీత మనందరిలోనూ అన్నది, బతకలేనని. మీ కెవ్వరికీ తెలీకుండా సీతని సుబ్బారావు తీసుకెళ్లిపోయేడు. సీత చచ్చిపోయినట్టుగా వాతావరణం సృష్టించడం మహా సుళువైపోయింది.

చక్ర: సీతా! (గట్టిగా పిలిచేడు) సీతా.......(పరుగెత్తి వెళ్లపోయేడు. గుమ్మంలో సీతా, సుబ్బారావూ నించున్నారు. చక్రపాణి కళ్లల్లో నీళ్లు గిర్రున తిరిగేయి. గబ గబా వెళ్లి సీత చేతుల్ని పుచ్చుకున్నాడు.) సీతా క్షమించు. నేను అల్పుణ్ణి సీతా......క్షమించు.

(సీత, తప్పన్నట్టు సైగచేసి చక్రపాణిపాదాల్ని తాకింది.)

సుబ్బా: కొంచెం లేటయితే బావగారూ! ఇక్కడ లంకాదహనం సీను చూచేవాళ్లము.

(ఫోన్ మోగింది. చక్రపాణి ఫోన్ తీసుకున్నాడు. రెండు క్షణాలు విన్నాడు.)

చక్ర: స్టాపిట్.....ఇంతవరకూ మీరు మాటాడింది చక్రపాణితోనే. మామలేడు. మామ సంగతి తెలీదు. క్షీరసాగరంగాలూ! మరో విషయం— రేపట్నుంచి ఈ ఫోన్‌లో మీరు నా గొంతు వినలేరు.....అదంతె. (ఫోన్ పెట్టేడు. సూటుకేసు పుచ్చుకున్నాడు.) పద సీతా! నీ యిష్టమొచ్చిన చోటుకి వెడదాం. ఈ నరకం మనకొద్దు. సత్యం—నేను సాధు జంతువునయ్యే నన్న నమ్మకం నీ కిప్పటికైనా కలుగుతే, నాకో మంచి దారి చూపించి పుణ్యం కట్టుకో. రండి. పోదాం.

(వాళ్లంతా కదిలి వెళ్లబోతుండగా చెన్నకేశవులు దారిలో ఎదురొచ్చేడు.)

చెన్న: దాసూ! ఏమిటోయ్ ఇది? డిన్నరన్నావ్. తరేపదమన్నాను. దార్లో కారు వెనక్కి తిప్పి ఇంటికన్నావ్. కానివ్వు నీ యిష్టమన్నాను. ఇక్కడీ విద్వారం నీకు ముందే తెలుసా?

దాసు: ఈ విద్వారం తెరీదుగాని సార్! పాణిగాడు ప్రమాద మేదోచేస్తాడనే బెంగతో ఇంటికివెడదామన్నాను. అంతె.

(సీత చేతిని పుచ్చుకుని చక్రపాణి బయటికి వెళ్లబోయేడు. చక్రపాణి చేతిలోని సూటుకేసు లాక్కుని చెన్నకేశవులు మేడ మెట్లెక్కుతూ అన్నాడు.)


చెన్న: దాసూ! తలుపులు బిగించు. ఎవర్నీ వెళ్లనీకు. అల్లుడు ఇంటినిండా పెట్రోలుపోసినట్టున్నాడు. కడిగించు. ఇది నరకంకాదు—స్వర్గమని మీ ఫ్రండుతో చెప్పు. అంతే. ఎవరైనా ఈ ఇంట్లోంచి కదిలేరా? నిన్ను కాల్చిపారేస్తాను. తలుపెయ్ ముందు.

(తెరపడిపోయింది!)

(అయిపోయింది) ●

[ఈ నాటకం ప్రదర్శించదలుచుకున్న వారికి రచయిత అనుమతి ఎంతైనా అవసరం! చట్టం మాటకాదుగానీ, రచయితని గుర్తుంచుకోడం మంచిది.

—రచయిత]



వారఫలం

13-9-1968 శుక్రవారం మొదలు 19-9-1968 గురువారం వరకు

మేషం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. విద్యా, వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం: ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సంతోషకరమైన వార్తలను వింటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిథునం: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది. మీ తాలూకు వస్తువులుపోయే ప్రమాదం ఉంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

కర్కాటకం: వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడుతాయి. వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. పాటివారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

తుల: కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ పడినా, ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అనుకోని చికాకులకు గురి కాగలరు. వ్యాపారంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. పాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

ధనుస్సు: మీకు యిష్టం లేకపోయినా, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవలసి వస్తుంది. వ్యాపారంలో పాటివారితో పోటీ పెరుగుతుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడుతాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

మకరం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పాటివారితో మాట పట్టింపులు తగవు. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.


కుంభం: మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మీనం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయాణంద్వారా కార్యసాధన చేయ్యగలరు. విద్యా, వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

— మహేష్



తల్లిదండ్రుల్లారా

యోచించుకోండి, మీ పిల్లలకు

అవసరమైనవన్నీ ఇస్తున్నారా ?

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్‌తో

ఓ సేవింగ్స్ అక్కౌంట్‌గానీ వుంటే
మీరు కించపడనక్కరలేదు





నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్‌లో ఓ సేవింగ్స్ అక్కౌంట్ ప్రారంభించడమే సక్రమ మార్గం. ఏమంటే! మీ పిల్లలు పెరిగి పెద్దయ్యేనాటికి మిమ్మల్ని సిద్ధంగా వుంచుతుంది. మీ అమ్మాయి పెండ్లి నాటికి కాయా చేయా కూర్చుకొనేలా చేస్తుంది. మీ పిల్లల ముఖ్యావసరాలను 'లేదు, కాదు' అనకుండా తీర్చవచ్చు. చీకూ చింతా లేకుండా హాయిగా కాలక్షేపం చేస్తారు. దయచేయండి. ఈ వారంలోనే మమ్మల్ని కలుసుకోండి. ప్రారంభించడానికి 5/-లు లే చాలు.


నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

(యునైటెడ్ కింగ్‌డమ్‌లో స్థాపితం
సభ్యుల బాధ్యత పరిమితం)

తర తమ భేదంలేని బ్యాంక్

"చీకూ చింతా లేకుండా డబ్బు దాచుకోండి" అనే చిన్న పుస్తకాన్ని ఉచితంగా పొందండి. మీ సమీపంలో వున్న నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ బ్రాంచికి వ్రాసి తెప్పించుకోండి.

NGB-20A/68 TEL



జరిగిన కథ

సుజాత టీచరుగా పని చేస్తూ నానేసి శ్రైపు నేర్చుకున్నది. అన్నపూర్ణా ఇంజనీరింగు వర్క్సులో శ్రైపిస్టుగా చేరింది. ఆ కంపెనీ అధిపతి నీలకంఠం. అతని కొడుకు శ్రీధర్. శ్రీధర్‌ని ఎక్కడో చూసినట్టు అనిపిస్తోంది సుజాతకి. సూర్యం సుజాతకి మేనబావ. ఆమెని వెతుక్కుంటూ వస్తాడు. వాళ్ళిద్దరికీ పెళ్ళి చెయ్యాలని తలిదండ్రులు చిన్నప్పుడే అనుకున్నారు. సూర్యం అందంగా వుండడు. చదువు కూడా అబ్బలేదు. సుజాత అతన్ని తప్పించుకు తిరుగుతూ వుంటుంది. మొదట్లో ఏదో అనుకున్నా, తర్వాతర్వాత సుజాతని సూర్యానికివ్వాలనే ఆలోచనని విరమించుకున్నారు ఆమె తల్లిదండ్రులు. ఈ ఆలోచన ఆమె చదువుకు ఆసరా అయింది.

5

ఉదయం పదిగంటలు కావస్తోంది — గేటుదాటి లోపలికి వస్తున్న సీతాపతిగారు కారు దిగుతున్న శ్రీధర్‌ని చూసి తెల్లబోయాడు. ఒక్కక్షణం—మళ్ళీ అంతలోనే తేరుకుని అతన్ని విష్‌చేసె, 'వెధవబస్సు మధ్యలో చెడిపోయింది, ఆలశ్యం అయిపోయింది' అని, అతను అడిగినా అడగకపోయినా తనే సంజాయిషీ ఇచ్చుకుంటున్నట్టూ, తనలో తనే అనుకుంటున్నట్టూ కాస్త పైకే అన్నాడు.

'ఫరవాలేదు' అని, శ్రీధర్ ముందు నడుస్తూంటే అతనివెంటే ఆఫీసులోకి వెళ్ళాడు.

అదివరలో ఎప్పుడయినా పనిమీద నీలకంఠంగారు బొంబాయో ఢిల్లీయో వెళ్ళవలసి వస్తే ఆ నాలుగు రోజులు ఆఫీసు విషయాలు సీతాపతిగారే చూసుకునే వారు. శ్రీధర్ ఇంతవరకూ ఆఫీసు విషయాలలో తల దూర్చలేదు — ఎప్పుడయినా ఆఫీసుకి వచ్చినా, తండ్రిగదిలో కూర్చుని కాస్సేపు కబుర్లుచెప్పి వెళ్ళిపోవటమేకాని మరే విషయాలలోనూ జోక్యం కలిగించుకునే వాడు కాదు – అందుకు కారణం తండ్రి అతనికింకా ఏ బాధ్యతా అప్పగించకుండా అన్ని విషయాలూ స్వయంగా చూసుకుంటూండమే తప్ప – శ్రీధర్ అలసత్వం ఆసక్తి లేకపోవటం ఎంతమాత్రంకాదు.

'ఇప్పుడు ఆయన తిరిగి వచ్చేసరికి చాలా రోజులు పడుతుంది—ఏం ఏర్పాటు చేస్తారో—కొడుకు చదువు పూర్తయిపోయిందిగా అతనికే అప్పగించి వెళ్తారేమో' అనుకున్నాడు సీతాపతిగారు. చివరికి జరిగిందికూడ అంతే.

'బాబుకి అన్ని విషయాలూ చెప్పాను. మీరుకూడ జాగ్రత్తగా చూసుకుంటూ వుండండి. అవసరంఅయితే నాకు కేబుల్ చెయ్యండి' అంటూ సీతాపతిగారిని మరోసారి హెచ్చరించి ఆముందురోజే ప్లేను ఎక్కారు నీలకంఠంగారు.

'కుర్రాడు' మెల్లిగా ఆడుతూ పాడుతూ వచ్చి వెళ్ళిపోతాడు. తండ్రిలా అన్ని విషయాలు చూసుకునే ఓపిక ఇతని కెక్కడుంటుందీ-ఆయనేదో చాదస్తంగా చెప్పాడు కాని అవన్నీ ఈ కాలంకుర్రాళ్ళు పట్టించుకుంటారా.' అనుకుని తనే రోజూ కన్న కాస్త ఆలశ్యంగావచ్చాడు. అందుకే ఠంచనుగా, పదిగంటలు కొడుతూంటే ఆఫీసులో అడుగుపెట్టిన శ్రీధర్‌నిచూచి బిక్కచచ్చిపోయాడు.

పొద్దుట తీసుకువెళ్ళిన ఆయన్ని చాలాసేపు కూర్చోపెట్టి ఆఫీసు విషయాలు ఫ్యాక్టరీ విషయాలుఅన్నీ అడిగి తెలుసుకున్నాడు శ్రీధర్ — ఒకవేళ ఎక్కడైనా ఏదైనా అనుమానం వచ్చినా ఈసారికి ఎలాగో పోనిద్దాం అన్న ధోరణి అతని కెంతమాత్రం నచ్చదని తెలిసిపోయింది సీతాపతిగారికి.

'ఈ విషయాలు అంత ముఖ్యమయినవి కావు. నాన్నగారు ఉన్నప్పుడుకూడా నేనే ఏదో వ్రాసేస్తూండే వాడిని. మీరు అనవసరంగా హైరానపడికండి.' అని చెప్పాలని ఒకటిరెండుసార్లు నోటిచివరిదాకా వచ్చింది ఆయనకి. తనకి చాలాకాలంగా ఆ కుటుంబంతోకూడా పరిచయం ఉన్నప్పటికీ, శ్రీధర్ బాగా చిన్నవాడూ అనుభవంలేనివాడూ అయినప్పటికీ అతను తనయజమాని అన్నభావం నోరువిప్పి ఏదీ చెప్పనివ్వలేదు. అందుకే అతను అడిగిన ప్రతీదీ విపులంగానూ ఓపికగానూ చెప్పక తప్పలేదు.

'ఏమో అనుకున్నాను—ఇంతవరకూ ఏమీ పట్టించుకోకుండా చీకూ చింతా లేకుండా తిరిగినా ఇప్పుడు భారంఅంతా ఒక్కసారి నెత్తిమీద పెట్టుకున్నాడు. కొద్దిరోజులలోనే తండ్రినిమించిన దక్షత సంపాదిస్తాడు' అనుకున్నాడు సీతాపతిగారు నాలుగురోజులు గడిచేసరికి—

ఎప్పటిలా పెన్నూ పుస్తకం తీసుకుని మేనేజరు గదివేపు నడిచిన సుజాత లోపలికి వెళ్ళాలో వెళ్ళకూడదో అర్థం చేసుకోలేక గుమ్మందగ్గరే నిలబడిపోయింది ఒక్కక్షణం.

సీతాపతిగారు ఎవరితోనో టెలిఫోన్‌లో మాట్లాడుతున్నారు. 'అంటే, మీ యిం

టికి నాలుగిళ్ళ అవతలవుంటున్న సత్యవతమ్మ మా ఆవిడే '

కిసుక్కున రాబోయిన నవ్వుని ఆపుకుని టేబిల్ దగ్గరికి వెళ్ళి దానిమీదవున్న ఇండస్ట్రీ అండ్ ట్రేడ్ జర్నల్ పేజీలు ఇటూ అటూ కదిలిస్తూ ఎడ్వర్టయిజ్మెంట్లు చూస్తూ వుండిపోయింది

'ఆ ఆ. ఆ ఎర్రమేడలోనే వుంటాం కాస్త ఎవరినైనా పంపించి మా వాళ్ళ నోసారి పిలిపిస్తారా ఎవరూలేరా, అయ్యో ఎలా మరి. శ్రమ అనుకోకపోతే మీరే కాస్త వెళ్ళి చెప్పి రాగలరా — మరేంలేదు. కొంచెం అర్జెంటు విషయం. మా అమ్మాయికి ప్రొద్దుటినుండి బాగుండలేదు ఎలా గుందోనని ఆదుర్దా వెలలునిండిన మనిషి లెండి. ఆస్పత్రికి తీసుకువెళ్ళాలో ఏమిటో. ఇంట్లో ఇంకెవరూ మొగవాళ్ళు లేరు అవసరం అయితే నేనే వెళ్దామని ... అహ పనిమనిషి వచ్చిందా. పంపించండి అయితే నన్ను లైనుమీదే వుండమంటారా .. అహ సరే మా వాళ్ళకి నెంబరు తెలుసు వాళ్ళనే చెయ్యమనండి మీకు చాలా శ్రమ ఇచ్చాను' అని ఫోను పెట్టేశాడు.

'ఈయనదంతా చాదస్తం అంతగా అవసరం అయితే వాళ్ళు చెయ్యరా. నెంబరు తెలుసనంటూనే వున్నారు—అయిన దానికీ కానిదానికీ మరొకరికి ఇబ్బంది కలిగించటం ఎందుకని తోచదు కొంతమందికి.' అనుకుంది సుజాత.

'వ్రాసుకోమ్మా' అంటూ చెప్పటం మొదలు పెట్టాడు. కాస్సేపటిలో ఫోను మ్రోగింది—


'అహ నువ్వా—అక్కయ్య కెలాగుంది ... సరే పోనీ ఓసారి ఆస్పత్రికి తీసుకువెళ్దాం. అమ్మనివాళ్ళని సిద్ధంగా వుండమను,' అని ఫోను పెట్టేసి,

'డాక్టరికి చూపించటం మంచిదంటుందిట మా ఆవిడ—సరే ఈ రెండుఉత్తరాలుకూడ నేను డిక్టేటుచేసి, వారితో చెప్పి వెళ్ళిపోతాను. నువ్వు టైపు చేసి తీసుకువెళ్ళి సంతకాలు పెట్టించు' అని గబ గబ వుత్తరాలను చెప్పేసి, మూలనున్న గొడుగు, ఆలమారులో ఉన్న టిఫిన్ డబ్బా తీసుకుని హడావిడిగా వెళ్ళిపోయాడు ఆయన—

చూస్తున్న ఫైలు ప్రక్కకి పెట్టి సుజాత చేతిలో ఉత్తరాలు అందుకున్నాడు శ్రీధర్. అతను ఒక్కొక్క ఉత్తరమేచదివి సంతకం పెడుతూంటే, అదితీసి ప్రక్కన పెడుతోంది సుజాత — అన్నీ అయిపోయాక ఆ కాగితాలు తీసుకుని ఆమె వచ్చేయబోతూంటే 'కూర్చోండి' అంటూ కుర్చీ చూపించి 'అవాళ ఆఫీసులో మొదటిసారి మిమ్మల్ని చూడగానే ఎక్కడో చూసినట్లే వుందనిపించింది కాని వెంటనే గుర్తు రాలేదు—ఆతరువాత జ్ఞాపకం వచ్చింది' అని అతను చెప్తుంటే,

'ఔను నాకూ తరువాత గుర్తువచ్చింది—మీదయవల్ల అవాళ కాస్తంతలో పెద్ద ప్రమాదం తప్పింది' అంది సుజాత బిడియంగా కుర్చీలో ఒదిగి కూర్చుని

'కళ్ళూ చెవులూ మూసుకున్నవాడిలా తిన్నగా కారుక్రిందకే వచ్చేశాడు—ఎక్కడైనా ఏదైనా ఏక్సిడెంటు జరిగేసరికి



అక్కడజేరిన నలుగురూ ముందుకారు వాళ్ళనే దుయ్యబడతారు—కారు ఎక్కేసరికి కళ్ళు నెత్తిమీదికొచ్చాయని, భూమి మీద మరే వస్తువు కనిపించకుండా పోతోందని తప్పంతా కారు డ్రైవరుమీదే తోసెయ్యటానికి ప్రయత్నిస్తారు—మరో దగ్గరైతే ఏం చేసేవాడోకాని నన్ను చూడగానే వాడూ తప్పు ఒప్పేసుకున్నాడు—వాడు మాయింట్లో కొన్నాళ్ళు పనిచేశాడు లెండి.' టేబిలు మీది పేపరువెయిటు ఇటూ అటూ కదిలిస్తూ అతను అలా మాట్లాడుతూంటే తను ఇంక మౌనంగా వుండటం భావ్యం కాదనిపించి.

'అవునట—మీ అమ్మగారు ఎంతోదయతో చూసుకునేవారనీ చదువు అదీకూడ చెప్పివారనీ అన్నాడు.' అంది.

'నౌకర్లందర్నీ అమ్మ దయగానేచూసేది. ఆ అదృష్టాన్నీ అర్హతనీ వాడే పోగొట్టుకున్నాడు.'

'ఎందుకు మానేశాడో కారణం చెప్పలేదు కాని జరిగిందానికి వాడు చాలా బాధపడుతున్నట్టే కనిపించాడు.'

'హు! కారణం ఏమోహం పెట్టుకుని చెప్తాడు— అమ్మ నగలన్నీ కాజెయ్యాలని ప్రయత్నించాడు...'

'దొంగతనమా!' సుజాత పై ప్రాణాలు పైనే పోయాయి. అప్రయత్నంగా ఆమె చేతులు మెడలోని ఒంటిపేట గొలుసుని తడుముకున్నాయి. కళ్ళు చేతిగాజులని చూసుకున్నాయి.

'ఏం ఇప్పుడు భయం వేస్తోందా.' ఆమె అంతర్యాన్ని చదివినట్లే అడిగాడు శ్రీధర్.

'భయంకాదూ—దొంగాడిరిక్షాలో ఎక్కి వచ్చానని తలుచుకుంటూంటే ఇప్పుడు కూడ వళ్ళు జలదరిస్తోంది—చీకటి పడిపోయింది. రోడ్డుమీద జనసంచారం అంతగా లేదు—వాడు ఏ దారుణమైనా తలపెట్టినా ఏం చెయ్యగలిగేదాన్ని...

'ఛ వాడంత చెడ్డవాడుకాదు— చాల మంచిగానే వుండేవాడు. కాలం ఖర్మం అలా కలిసివచ్చి వాడిచేత ఆదారుణం చేయించాయి అవాళ—తరువాత నాలుగైదుసార్లు కనిపించాడు —కష్టపడి సంపాదించుకుని, ఉన్నవాడు కడుపునిండాతిని, లేనివాడు అర్ధాకలితోనే ఎడుకుంటున్నానని చెప్పుకున్నాడు— కడుపునిండినా నిండక పోయినా అలా తల


సుజాత

ఎత్తుకుని ధైర్యంగా తిరగగలుగుతున్నందుకే వాడికి చాల సంతోషంగా వుంది...'

'అంటే?' అతని మాటలకి వెంటనే అర్థం స్ఫురించక తెల్లబోయింది సుజాత.

'ఈ దొంగవెధవని ఏమైనాసరే పోలీసులకి అప్పగిస్తాను. అంటూ నాన్నగారు పట్టుపట్టారు—తప్పుచేసినవాడిని శిక్షించకుండా వదిలేస్తే వాడికి మనం లోకువయిపోవటమే కాదు. శిక్ష లేకపోవటంతో దొంగతనం ఎంతో సులభమైన పని అని వాడికి అనిపించి అవకాశం దొరికితే మళ్ళీ అదే పని చేస్తాడు. వాడిమీద దయ చూపించటం వల్ల మనకి తెలియకుండానే మనం వాడికి ప్రోత్సాహం ఇస్తున్నట్లవుతుంది అంటూ నేనూ వాదించాను — అయితే అమ్మది అతి మెత్తని మనస్సు. ఎవరు బాధపడుతున్నా చూడలేక పోయేది. అందునా వాళ్ల బాధలకి మనం కారణం కావటానికి ఆవిడెంత మాత్రం సమ్మతించలేదు—

ఇప్పటికే సిగ్గుతో పశ్చాత్తాపంతో సగం చచ్చిపోయాడు ఇంక జన్మలో వాడు అలాంటిపని చెయ్యడు — ఇప్పుడోసారి పోలీసుల దృష్టిలో పడేశామంటే ఇంక మళ్ళీ మంచి మనిషిగా బ్రతికే అవకాశమే వుండదు. వీడు దొంగ అని ఓముద్ర పడేసి ఎక్కడ ఏదొంగతనం జరిగినా ముందు ఈ పాత నేరస్థులనే పట్టుకుంటూవుంటారు. అలాంటి వాడికి ఎక్కడా జీవనోపాధి దొరకదు—అలాంటి పరిస్థితులకి తట్టుకోలేక, నీతిగా బ్రతికేమార్గం కనిపించక, చివరికి దొంగగానే బ్రతకాల్సి వస్తుంది ఒకోసారి— అలాంటి పరిస్థితి రాకపోయినా ఇప్పటిలా



తలఎత్తుకు తిరిగే అవకాశంమాత్రం వుండదు—మన వస్తువులు మనకి దొరికాయి ఇంక ఏంగొడవ చెయ్యకండి. అంటూ ఆవిడ ఒకటే పట్టు - చివరికి ఏమీ అనలేక రిపోర్టు ఇవ్వలేదు కాని పనిలో వుంచటానికి మాత్రం ఒప్పుకోలేదు నాన్నగారు— అందుకు ఒప్పుకోక తప్పలేదు అమ్మకి — పదిమందిలోనూ తన బ్రతుకు అల్లరి కాకుండా అలా గుట్టుగా పోనిచ్చినందుకు వాడు అప్పుడు ఏమనుకున్నాడో నాకు తెలియదు కాని తరువాత కనిపించినప్పుడు అదేవిషయం గురించి చెప్పి అమ్మ దయవల్ల ఈ నాడు ఇలా మర్యాదగా తల ఎత్తుకుని తిరుగుతున్నానని చెప్పుకున్నప్పుడుమాత్రం అమ్మ చూపించిన ఔదార్యానికి ఎంతవిలువవుందో అర్థం అయింది' తల్లిని గూర్చిన తలపులతో అతని గొంతు రుద్ధమయింది. అది బయటపడటంఇష్టం లేని వాడిలా చటుక్కున మాటలు ఆపి చేతివాచీ చూసుకుని లేచి.

'నేను ఫ్యాక్టరీకి వెళ్తున్నాను — వచ్చేసరికి ఆలశ్యం కావచ్చు—పని అయిపోగానే మీరంతా వెళ్లిపొండి' అంటూ కుర్చీవెనక వున్న కోటు తీసుకున్నారు.

అతను చెప్తున్నదంతా ఆశ్చర్యంగాను ఆసక్తిగానూ వింటూ కూర్చుండిపోయిన సుజాత అతను లేవగానే తనూలేచి, అతను చెప్పినదానికి.

'ఓ. కె. సర్.' అని సమాధానం చెప్పి ఇవతలకి వచ్చేసింది.

* * *

మధ్యాహ్నంనుండి కురిసిన వాన అప్పుడే తెరిపి ఇచ్చింది. సన్నటి మబ్బుతెర చాటునున్న సూర్యబింబం తన ఉనికిని తెలియపరచు కోటానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఆ నీరెండలో పరిసరాలన్నీ వింతరంగులో మెరుస్తున్నాయి—రోడ్డంతా తడి తడిగా వుంది. సీటు తడవకుండా పరదాకట్టి 'సవారీ' కోసం చూస్తూ నిలబడ్డారు రిక్షావాళ్ళు.

ఆఫీసులో పని ముగించుకుని అంతా బయటకు వచ్చారు.


'బస్సుకోసం కాచుకుని ఉన్నానంటే ఈ లోగా మళ్ళీ వాన మొత్తేసిందంటే మొన్నటిలా తడిసి ముద్దయిపోతాను.' అనుకుని రిక్షాఎక్కి కూర్చుంది సుజాత.



పాండ్స్ ఫేస్ పౌడర్‌తో వనితల ముఖము గంటల కొలది మనోహరమైన వర్ఛస్సుతో వుంటుంది

అందు వలననే చాలమంది స్త్రీలు ఏ యితర పౌడర్ కంటే పాండ్స్ ఫేస్ పౌడర్‌నే వాడుతున్నారు

పాండ్స్ ఫేస్ పౌడర్, దాని ప్రత్యేక ఫార్ములా వలన యితర ఫేస్ పౌడర్‌ల కన్నా చాలాసేపు చర్మము మీద నిలిచి వుంటుంది. అతి మెత్తటి పాండ్స్ ఫేస్ పౌడర్ చర్మము మీద సునాయాసంగా సరిసమానంగా అంటి మీ ముఖమునకు మెరుగులు దిద్దుతుంది.



పాండ్స్ ఫేస్ పౌడర్ అందరి చర్మకాంతితో చక్కగా కలిసిపోయేలా వివిధ రంగులలో లభిస్తుంది: నేచురల్, రాషెల్, గోల్డెన్ రాషెల్, పీచ్ మరియు తెలుపు. అది అనువైన మూడు సైజులలో లభిస్తుంది— చిన్నది, మధ్య సైజు, పెద్దది.

పాండ్స్ ఫేస్ పౌడరు—ప్రపంచమంతటా అందకత్తెలు వాడే ఫేస్ పౌడర్!

(చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమిత బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)



సుజాత

'సీతాపతిగారి కూతురికి ఎలావుందో — ఎలా వుండడం ఏమిటి? నెలలు నిండాయని చెప్పాడుగా. మనవడో మనవరాలో పుట్టారని రేపు ఆఫీసుకి శుభవార్త పట్టుకొస్తారు' అనుకుంది.

సీతాపతిగారు గుర్తు వచ్చేసరికి ఆయన అన్నపూర్ణమ్మని గురించి చెప్పిన విషయాలు గుర్తు వచ్చాయి 'మహా దొడ్డ యిల్లాలు. అంతులేని ఐశ్వర్యంతో తుల తూగుతున్నా అహంభావం అతిశయం లేని నిరాడంబర జీవి. నూటికీ కోటికీ ఎక్కడో ఒకరుంటారు అలాంటి వాళ్ళు.' అన్నారు సీతాపతిగారు ఆవిడ్నిగురించి చెప్తూ.

మధ్యాహ్నం శ్రీధర్ చెప్పిన విషయాలు గుర్తు వచ్చాయి. ఆమె మాటలకి విలువ ఇచ్చి ఆచరణలో పెట్టే భర్త, కొడుకు. నిజంగా ఆమె చాలా అదృష్టవంతురాలు అనుకుంది.

కాని ఆమె జీవితంలో వున్నది అదృష్టం ఒక్కటే కాదని, ఆమె మనస్సుని అప్పుడప్పుడు కలుక్కుమనిపించే అనుభవాలు అనుభూతులు ఆమె అంతర్యాన్ని ఆవరించుకునివుండేవన్న విషయం చాలా కొద్దిమందికే తెలుసు—ఎంతటి భోగభాగ్యాలలో తుల తూగుతున్నా, సకల సౌభాగ్యాలతో కలకలలాడుతున్నా, ఆడదాని అంతరంగపు అట్టడుగుపొరలో ఎక్కడో అక్కడ రవంత ఆవేదన, అశాంతి గూడుకట్టుకుని వుంటాయన్నదానికి అన్నపూర్ణమ్మ జీవితం ఒక ఉదాహరణ—

సామాన్య కుటుంబంలో పుట్టిన ఆ దంపతులు ఎన్నో ఒడిదుడుకులని ఎదుర్కొన్న తరువాతనే ఈ అంతస్తుని చేరుకున్నారనేది సుజాతకి తెలియదు—సీతాపతిగారు ప్రత్యక్షంగా చూడకపోయినా కొంతవరకు విని వున్నాడు.

ఆరోజుల్లో ధనాభావం ఒక్కటే కాకుండా అనేకవిధాల శని వాళ్ళని పట్టుకుని పీడించింది—వరసగా నలుగురు పిల్లలు పురిటిలోనే చచ్చిపోయారు హఠాత్తుగా ఏదో ముంచుకువచ్చి—ఏజన్మలోనో చేసుకున్నపాపం ఇలా కట్టికుడుపుతోంది అని కుమిలిపోయేవారు — గర్భశోకంతోనూ, కాన్పులవల్లా అన్నపూర్ణ మానసికంగానూ శారీరకంగానూకూడ బలహీనమైపోయింది—

పరిసరాలలో అశాంతికో కురిడా తృప్తినివిషయా లలో అనంతృప్తి కూడ నీలకంఠాన్ని కృంగ దీస్తుండేది. చివరికి 'ఇంక ఈ నౌకరీ నావల్లకాదు—స్వంతంగా ఏదైనా చూసు కుంటాను' అని పెట్టుబడికోసం తడుము కుంటున్న భర్తకి ధైర్యంచెప్తూ తనదగ్గర వున్న కాస్త బంగారం తీసి ఇచ్చింది ఆమె.

అలా మొదలయిన చిన్నవ్యాపారం క్రమంగా పుంజుకుంది. అతను పట్టిం దంతా బంగారం అయింది. బ్యాంకిలో నిలవలు పెరిగాయి. ఇళ్ళూ వాకిళ్ళూ అమరాయి.

'ఉన్న ఉద్యోగం వదులుకుని లాటరీ లాంటి వ్యాపారంలో దిగాడు. అందులో మంచి చెడ్డలు తెలియవు—పెళ్ళాంవంటిమీద నగలైనా లేకుండా అవన్నీ అమ్మిపెట్టాడు. సొత్తం అంతా తుడిచిపెట్టుకు పోతుంది.' అంటూ చాటుగా అతన్ని గురించి అనుకున్న బంధువులంతా తరువాత అతనిస్థితి చూసి అతని అదృష్టాన్నీ చాకచక్యాన్నీ ఆకాశానికి ఎత్తి పొగడటం ప్రారంభించారు.

'మా అబ్బాయికి ఉద్యోగం వేయించాలి—నువ్వు తలుచుకుంటే క్షణంలో అయిపో తుంది. నీ పలుకుబడి అలాంటిది' అంటూ ముఖస్తుతి చేసేవాళ్ళ చుట్టూ పెరిగారు.

ఎక్కడో తన మానాన తను ఉద్యోగం చేసుకుంటూ గుట్టుగా కాలక్షేపం చేస్తున్న తమ్ముడు అన్నగారి స్థితిగతులు మారటం చూసి,

'అన్నయ్యా, ఈ దిక్కుమాలిన ఉద్యో గంలో నాకు సుఖం శాంతి లేకుండా వుంది—ఆత్మగౌరవాన్ని అనుక్షణం పణంగా పెట్టి జీవచ్ఛవంలా బ్రతకవలసి వస్తోంది. ఎన్ని చేసినా గొర్రెతోక బ్రతుకే అయిపోయింది—అందుకనే నేనూ నీలా వ్యాపారంలో దిగుదా మనుకుంటున్నాను. నాకు ఏ విషయం బొత్తిగా తెలియదు. నీదగ్గిరికే వచ్చేస్తాను. ఇద్దరం కలిసి ఒకరికొకరం సాయంగా ఇంకా బాగా పెద్దవ్యాపారం చెయ్యొచ్చును' అంటూ ఉత్తరం వ్రాసి, అన్నగారి సమా ధానానికి ఎదురయినా చూడకుండా ఉద్యోగానికిఓనెల్లాళ్ళ శలవుపెట్టి నలుగురు పిల్లలూ భార్యతోపాటు ఊడిపడ్డాడు — తెల్లబోయి తనవంక చూస్తున్న అన్నగారితో 'పిల్లలికి శలవిచ్చేశారు. అందుకని నీఉత్తరం రాకపోయినా బయలుదేరి వచ్చేశా. సరదాగా కొన్నాళ్ళుండి వెళ్ళవచ్చునని' అంటూ పంజాయిషీకూడ ఇచ్చేశారు.

కాని అతను వేసే ప్రశ్నలు; అన్ని విష యాలపట్ల అతను కనబరచే కుతూహలం అతను కేవలం శెలవలు గడపటానికే రాలే దని అతను చూచి వ్యాపారంలో జొరబడ టానికే వచ్చాడని అనిపించింది నీలకంఠం గారికి. 'నేను అవసరానికి మించిన ఔదార్యం కనబరిచినా లేక ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా వీడు నన్ను మింగేస్తాడు' అను కున్నాడు.

ఇవాళ కాస్త బాగుపడు తున్నానని ఓ మూల సంబర పడుతున్నా గడిచిపోయిన కాలం, ఆ బీదతనంలో తను పడిన కష్టాలు అప్పుడప్పుడు గుర్తువచ్చి ఆ సంతోష సమయంలో కూడ ఊపిరి తిరగనిచ్చేవి కావు. ఒకవేళ ఖర్మంచాలక ఎప్పుడైనా ఈ ఉన్నదంతా పోగొట్టుకోటం అనేది సంభవిస్తే మళ్ళీ అలాంటి జీవితం గడ పటం తన తరంకాదు అని గజ గజ లాడి పోయేవాడు — ఇవాళ తనని పొగుడుతూ చుట్టూ చేరిన బంధువులూ తమ్ముడూ వీళ్ళంతా, అలాంటిరోజు వస్తే మళ్ళీ తన మొహంకూడ చూడరని ఆయనకి తెలుసు. అందుకే ఎవరికి కోపం వచ్చినాసరే డబ్బు విషయంలో తన జాగ్రత్తలో తను వుండి, తనకి చేతనయిన సహాయం చేస్తూ ఆద రికీ దూరంగా వుండటానికే నిశ్చయించు కున్నారు.

తమ్ముడికి ఆయన చెప్పిన సమాధానం కూడ అలాంటిదే 'ఇక్కడేదో జరుగుతుం దామని ఉన్న ఉద్యోగం వదులుకుని నువ్వు రావటం ఏం బాగుండలేదు — వ్యాపారంలో ఎప్పుడేం జరుగుతుందో చెప్పలేం — ఇది

మహీధరోక్తులు

మహీధర నళినీమోహనరావు

శ్రీకరంబటంచు శ్రీయను నక్షరం
బాదినిలుప-నిక్క మయ్యెనేని
తెలుగు కవులనేల వలచెరా పెద్దమ్మ?
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

కచకుచాదులను కవులు మున్నురచింప
మేలు మేలటంచు మెచ్చినారు
నేడు నేను పలుక నిందింతు రేలకో ?
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

తేనెలొలుకు తేటతెలుగుమాటలుకూర్చి
కవిత లల్లవలయు చవులుపుట్ట
గతుకు రాళ్ళబండి గతికైత కాల్పనా?
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

మూరుమూలపదము లేరినాలుగు కంటి
పాదములను గూర్చ పద్యమగునె ?
పాదసంఖ్య నాల్గు వసరంబునకు నైన
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

నవిపులైనవారి సామర్థ్య మేపాటి
దనెడు పిచ్చి సందియంబు వలదు
తస్కరునకొసంగ తాళంపు జెవిమేలు
హృదయవర్తి యిదా మహీధరోక్తి.



వారిజాక్షులందు వైవాహికము లందు
ప్రాణ విత్తమాన భంగమందు
బొంకవచ్చునంద్రు—బొంకెప్పుడికతప్పు
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

వ్యంగ్యహాస్య మిళిత పద్యరత్న శతమ్ము
తీర్చి దండగుచ్చి తెచ్చినాడ
అందుకోగదమ్మ ఆంధ్రభాషా యోష !
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

నా స్వంత విషయం. ఇందులో లాభం వచ్చినా నష్టంవచ్చినా భరించటానికి నేను సిద్ధంగా వున్నాను. అంతేకాని నిన్నునమ్ముకుని వచ్చాను నా గతేం కాను, అని అనక నువ్వు నన్ను నిలదీస్తే జవాబు చెప్పుకోవలసిన పరిస్థితిని కల్పించుకోటానికి నేను సిద్ధంగా లేను' అవేశాడు నిర్మొహమ్మాటంగా.

మరీ అంత అంటీ ముట్టనట్లు వుంటే లోకం మనల్నే ఆడిపోసుకుంటుందండీ-పోనీ నెల నెలా కాస్త డబ్బయినా పంపించండి జీతం చాలటం లేదేమో' అంటూ చాటున నచ్చ చెప్పటానికి ప్రయత్నించింది అన్నపూర్ణమ్మ.

కస్సుమన్నాడు నీలకంఠం గారు. 'లోకులు కాకులు అని మన పెద్దలు ఏనాడో చెప్పారు. అలాంటి లోకం ఏమనుకున్నా నేను లెక్కచెయ్యను — అయినా నేనెంత ఇస్తేమాత్రం వాడి దరిద్రం తీరుతుందంటావు-ఫస్టుతారీకు వచ్చేసరికి అప్పు వున్నట్లునేను డబ్బుపంపించటం దాన్నివాడు

సుజాత

ఇష్టం వచ్చినట్లు తగలెయ్యటం నాకు నచ్చదు. అలా నేనెంత సహాయం చేసినా కనిపించదు. అంతా బూడిదలోపోసిన పన్నీరే అవుతుంది-ఆ పిల్లలు పెద్దవాళ్లయ్యాక చదువు ఖర్చు భరిస్తాను. ఆడపిల్లలకి తన తాహతుకి తగిన సంబంధాలు చూసుకుంటే పెళ్ళిఖర్చు భరిస్తాను. ఇంక అంతకన్న నావల్ల కాదు' అవేశాడు.

ఎవరూ వినకుండా తమ్ముడికి మరో సలహాకూడా ఇచ్చాడు 'ఇప్పటికి ఉన్న ఈ నలుగురూ ప్రయోజకులై సుఖంగా బ్రతకగలిగితే చాలు. ఇంకనైనా ఏడాక్టరునయినా సంప్రతించి మరి పిల్లలు పుట్టకుండా జాగ్రత్తపడు,' అని

అది వింటూనే అన్నగారిమీదకి తారాజువ్వలా లేచాడతను. 'నా పిల్లల బరువు నువ్వేం మొయ్యక్కర్లేదులే-వాళ్ళకి భగవంతుడే ఏదో దారి చూపిస్తాడు. నువ్వు చదువులు చెప్పించక్కర్లేదు పెళ్ళిళ్ళు చెయ్యక్కర్లేదు' అని కౌగిరించుకుని ఆపేక్ష అభిమానంలేని కర్కోటకుడవే నింద అన్నగారినెత్తిన వడేసి లేచి చక్కాపోయాడు. తరువాత అతను వీళ్లదగ్గరా వాళ్లదగ్గరా అన్నమాటలు నీలకంఠంగారి మనసు పూర్తిగా విరిగిపోయేలా చేశాయి.

'నలుగురు పిల్లలు పురిటిలోనే మన్నులో కలిసి పోయారు — ఏజన్మలో ఏపాపం చేశామో ఇప్పుడైనా కాస్త మంచిగా వుందామన్న జ్ఞానంలేదు-అయిన వాళ్లందర్నీ కాలదన్నుకుని ఆవున్న ఒక్కడికోసం ఇంత తాపత్రయపడుతున్నారు-పోన్లే వాళ్లనే బాగుపడని' అని అతను కసిగా అన్న మాటలు నీలకంఠంగారిలో ఆగ్రహాన్ని రేకెత్తిస్తే అన్నపూర్ణమ్మ హృదయం మరిది వుసురుతగులుతుందని ఆరాటపడిపోయింది. అందుకు పరిహారంగా అతనికి ఏదైనా సహాయం చెయ్యమని ఆవిడ చెప్పిన మాటలు ఒక్కటికూడ ఆయన చెవిని పెట్టనే లేదు.

(ఇంకా వుంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎమ్. వై, ఈమని

నేనొక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయికి తెలుగు రాదు. మన రాష్ట్రం కాదు. నాకు ఏమి చేయాలో తెలియడం లేదు, పెళ్ళి చేసుకొంటే ఇంటి దగ్గర వాళ్ళతో ఏమి తంటా వస్తుందోనని.

భాష రాకపోడం అడ్డు కాదు. ఇద్దరికీ తెలిసిన ఏ ఇంగ్లీషో ఉంటుంది. ఇక ఆర్థికంగా స్వాతంత్ర్యులయిన మీరు అంత భయపడ్డం దేనికి ?

వి. వి. ఎస్. ఆర్, తుని

పాపాయి పావురాయి పాపాల పాలు కానివ్వను. కాపాడుకో.

మరి కానియ్యండి!

ఈర్ష్య ద్వేషం అసూయావీటికి గల భేదం?

ఈర్ష్య ఓర్వలేనితనం, ద్వేషం మింగలేనితనం అసూయ చూడలేనితనం.

పరువుకూ ప్రతిష్ఠకూ గల వ్యత్యాసం?

పరువు ఇంటా బయటా కాపాడుకోవాలి. ప్రతిష్ఠ నలుగురిలోనూ పెంచుకోవాలి.

జి. పి, బందరు

నా స్నేహితురాలు పెళ్ళిచేసుకొని అత్తవారింటికి వెళ్ళిపోయింది. ముగ్గురు పిల్లలు కలిగేక భర్త ఆమెను వదిలేసినారు. ఎందుచేత? ఆమె లోపమా ? భర్త లోపమా ?

మన కెలా తెలుస్తుంది చిట్టితల్లీ. భార్యా భర్తల మధ్య తేడాలకి కారణాలు వాళ్ళిద్దరికే తెలియాలి గాని.... పై వాళ్ళ కసలు తెలియవు. అర్థం కావు.

కె. ఎల్. ఆర్, కాకినాడ

కొందరి కిద్దరు భార్యలెందుకండీ ?

న్యాయానికి ఒక మగవాడికి ఐదుగురు భార్యలు కావాలిట తమ్ముడూ—సినిమా హీరోయిన్‌లాంటి దొకతె, ఇంట్లో అన్నీ అందించటానికి ఒకతె, వంట చేసి పెట్టడాని కొకతె, తమ కబుర్లు మాట్లాడకుండా వినడానికొకతె, జబ్బుచేస్తే నర్సుగా ఒకతె! దేముడి దయవల్ల చాలామందిలో ఇవన్నీ కలిసి ఉండడంవల్ల కొందరు ఒక్కభార్యతోనే సరిపెట్టుకో కల్గుతున్నారుట!

వి. ఎల్. డి, రాజమండ్రి

రాజకీయవేత్తకి నిర్వచనం ఏమిటండీ ?

ప్రతిజ్ఞలతో వ్యాపారం చేసేవాడని చెప్పుకుందామా ?

ఆర్. జె. ఎల్, రాజమండ్రి

స్త్రీ జీవితం అరిటాకుతో పోలుస్తారు. అంత అల్పమైనదనా?

కాదు. అరిటాకు ముల్లుమీద పడ్డా, ముల్లు అరిటాకుకి తగిలినా బాధ పడేది అరిటాకే. అలాగే స్త్రీ కూడా తప్పెవరిదైనా జీవితంలో బాధపడేది ఆడదే. అందుకే జాగ్రత్త అని హెచ్చరిస్తారు.

ఎన్. సి. ఎన్. కాకినాడ

నిజం నిప్పులాంటి దన్నారు. నిప్పు ప్రమాదకరం. అల్లాగే నిజం కూడా ప్రమాదాన్నే సూచిస్తుంది కదా? నా అభిప్రాయంతో ఏకీభవిస్తారా?

నిప్పు మంచికీ, చెడుకీ ఉపయోగించవచ్చు. అలాగే నిజం కూడాను. కొన్ని సందర్భాలలో ఎంత నిజాన్ని అయినా డిప్లొమేటిక్‌గా చెప్పకపోతే కొంప అంటుకుంటాయి. అందుకే వాటిని జాగ్రత్తగా వాడమనడం కాబోలు.

ఎస్. ఎమ్. వి. బిహెచ్, ఇచ్ఛాపురం

గర్భ నిరోధమునకు మాత్రలు కని పెట్టారు కదా! మరి ఫామిలీ ప్లానింగు ఎందుకు చేసుకోవాలండి?

పిల్లి అంటేనే మార్జాలం రెడ్డిగారూ! గర్భ నిరోధం ఫామిలీ ప్లానింగూ ఒకటే—మాత్రలు ఒక పద్ధతి, ఆపరేషను ఇంకో పద్ధతిలాగ.

యం. టి. ఎఫ్, విజయవాడ

జన్మలపై మీ అభిప్రాయం?

ఏం లేదు చిట్టి చెల్లాయ్. తల్చుకుందుకే భయం—కిందటి జన్మలో నే నెవరో అని. అంచేత తేవనే వాళ్ళలో ఏకీభవించి నూరుకుంటాను.

యస్. పి. ఆర్, మద్రాసు

బ్యూటీ కాంపెటీషన్ స్థానంలో డ్యూటీ కాంపెటీషన్ వస్తే ఎలా ఉంటుందండీ?

అంతా ఆబ్సెంటే! జడ్జీలతోసహా!

డి. సిహెచ్, సిరిసేడు

మీ ముందే నిలబడివున్న మనిషి ఒకేసారి భగవంతుని రూపము దాలిస్తే మీరేమను కుంటారు?

పూనకం కాబోలు అనుకుంటాను. కొంచెం తీవ్ర ధోరణి అయితే పిచ్చెత్తింది కాబోలు అనుకుంటాను. దేవుడయ్యాడని మాత్రం అనుకోను.

కె. వి. ఆర్, బరంపురం

భగవంతుని సన్నిధిలో అతన్ని పెళ్ళి చేసుకుంటానని చెప్పి, ఆయిదు సంవత్సరాలు కలిసి తిరిగి యిప్పుడు తప్పించుకు తిరుగుతున్న అమ్మాయిని భగవంతుడు తప్పక శిక్షిస్తాడు కదూ?

భగవంతుణ్ణి, కాదీ రోజుల్లో—ఇలాంటి వాటిలో నమ్మవలసినది—రిజిస్ట్రారుని. దేవుడు వచ్చి సాక్ష్యం చెప్తాడా ? ఏలుకోమంటాడా ? రిజిస్ట్రారుగారు సంతకం ఉన్న కాగితం ఉంటే కనీసం లాయరు నోటీసైనా ఇవ్వచ్చు. అయినా మరిదాను—పెళ్ళి చేసుకోలేదుకదూ?!......

యస్. పి. ఆర్, జగిత్యాల

అల్పునకు అనుకోకుండా ఐశ్వర్యం వస్తే ?

అర్ధరాత్రి గొడుగు పట్టమంటాడు !

విదేశాల్లోనూ అత్తాకోడళ్ళ మధ్య దెబ్బలాటలు సాగుతాయండీ ?

అక్కడ అత్తకి ఎక్కువగా భయపడేది అల్లుడే అని తోస్తుంది—వాళ్ళ మదరిన్‌లా జోకులు చూస్తుంటే!

కె. యస్. డి, కరీంనగరు

నీతినిజాయితీగా బ్రతకవారికి నేటి ప్రపంచంలో స్థానమే లేదా ?

లేకేం పాపం, వాళ్ళూ ఉంటూనే ఉన్నారు ఎక్కడికి పోతారు చెప్పండి ?

యస్. యన్. యమ్, డోర్నకల్

మనిషిలో మమత ఎంతవరకు ?

మమత పెంచుకున్న ఆ మనిషి మారనంతవరకు!

యుగశ్రీ. హైదరాబాదు

దేవుని చేత కూడా పూజ చేయించుకున్న వారెవరైనా ఉన్నారా?

ఆ కుచేలుడు!

యస్. బి. యమ్. కె, లనంతపురం

నేను ఇద్దరమ్మాయిలను ప్రేమించాను. ఒక అమ్మాయి ఆస్తిపరురాలు. రెండవ అమ్మాయి బీదరాలు. ఈ కాల పరిస్థితిని పట్టి ఎవరిని వివాహ మాడిన సరిపోవును?

ఆస్తి రదు ఆస్తిపరురాలను, ఆదరణ కోరకు పేదరాలను వివాహమాడిన సరిపోవునుగాని బుద్ధి మెల్లయుకదా? సుఖపడుటకు ఎలయు నైశ్వర్యము కల ఆస్తిపరురాలనే చేపట్టుము!

వి. ఆర్. ఆర్, పిఠాపురం

వాక్యాల్లో క్రియ లెందుకు ?

వాక్యానికి సిద్ధినా అర్థం ఇవ్వడానికి క్రియ! ఇంకెందుకుంటాయి?

అక్రమ సంబంధం - అనుమానం

తిరుచ్చి ప్రాంతంలో కళ్ళకుక్కట్టి అనే గ్రామం లోని 45 ఏళ్ళ రంగస్వామికి, 30 ఏళ్ళ పళని యమ్మాళ్ అనే విధవకూ సంబంధం వుందట అయితే రంగస్వామి పళనియమ్మాళ్ కి తన ఒకని తోనేగాక, చాలా మందితో సంబంధం వుందని అనుమానించి, ఆమె శీలాన్ని శంకించి ఆమె పీక నొక్కి చంపి, మెడకో బండ కట్టి నూతిలో పారే శాడట రెండ్రోజుల తరువాత శవం తేలేసరికి అతనే గ్రామాధికారి వద్దకు వెళ్ళి, ఏమీ ఎరగ నట్టు చెప్పాడట గ్రామాధికారి యీ విషయం పోలీసులకు తెలియజేస్తే వారొచ్చి, విచారించి, ఆరాలు తీసి,, చివరికి 'నువ్వే' అని రంగస్వామిని అరెస్టు చేశారట

* * *

గోలీల ఆటలో జరిగిన అవమానానికి గొంతుక్కి వురేసుకుని వాసు అనే అతను చని పోయాడు 14 ఏళ్ళ వాసు తన తమ్మునితో గోలీలు ఆడి తగాదా తెచ్చుకున్నాడట అన్నదమ్ము లిద్దరూ నడిరోడ్డు మీద కుస్తీ పట్టి తన్ను కుంటుంటే చూపరులు విడదీసి, ''పెద్దవాడివి బుద్ధిలేదూ'' అన్నారని, వాసు యింటికి వెళ్ళి పశువుల పాకలో వురిపోసుకు చనిపోయాడు ఇది మద్రాసు చూలైలో జరిగింది.

డప్పులతో వార్తాప్రసారం

పూర్వం డప్పులు వాయించడం ద్వారా వార్తలు పంపేవారన్న విషయాన్ని చర్మవాద్యాల వివరాలు సేకరిస్తున్న ఓ సంస్థ చెపుతూ, మధురలో మూడు వందల మైళ్ళ దూరం నుంచి వార్త 17 నిముషా లలో వచ్చేదన్నారు మధుర నేలిన నాయక రాజులు చుట్టుపక్కల అన్ని దేవాలయాల్లోనూ అర్చన లయితే గానీ భోజనాలు చేసేవారుకాదట అందుకు ఆ దేవాలయాల నుంచి అంచీ డప్పుల మీద అర్చన అయిన వైనం వెళ్లేదట!

* * *


మద్రాసు లయోలాకాలేజి విద్యార్థులు ఆగస్టు 25 ఆదివారం మహాబలిపురం విహార యాత్రకు బయలు దేరి, అక్కడ సముద్రంలో స్నానం చేస్తుండగా రఘురామన్ అనే 18 ఏళ్ళ అతన్ని అల లేవగీసే సిందట దాంతో అతను మునిగి, చనిపోయాడట.

ఆత్మహత్య కాదు

ఆలంగాడు గ్రామంలో ఒక తోటలో చెట్టుకు వ్రేలాడుతూ ఒక స్త్రీ శవం కనుపించిందట విచారించగా ఆ స్త్రీ తిరువళ్ళూరు ప్రాంతానికి చెందిన ఊత్తుకోట్టైకి చెందినదని తేలింది ఈ హత్య ఎలా ఎందుకు, ఎవరు ఎప్పుడు చేశారో తెలియకపోయినా, ఇది ఆత్మహత్య కానేకాదనీ, హత్యే నని తీవ్రంగా నిర్ణయించారు

* * *

లండన్‌లోని ఒక చర్చిలో వున్న ప్రకాశవంత మైన లైటును వికార్ (ఒక అధికారి) తీయించి, మామూలు దీపం పెట్టించారట ఆ ప్రకాశ వంతమైన లైటు వెలుతురు నా బట్ట తలమీద



పడి, ప్రతిబింబించడం వల్ల చర్చిలోకి వచ్చిన వారి కళ్ళకు ప్రమాదం సంభవించవచ్చని, అందుకొరకు కాంతి తక్కువ వున్న దీపం ఏర్పాటు చేసినట్లు చెప్పారటాయన ఇదేదో నమ్మ వీల్లేనట్టుంది కానీ జరిగిందే కనుక నమ్మాలి

దేవాలయంలో దొంగతనం

మద్రాసు మాంబళంలో ఉన్న రామాంజనేయ కోవెల తాళం పగల కొట్టి రాముడు, కృష్ణుడు, హనుమంతుడు మొదలైన విగ్రహాల మీది నగలు ఎత్తుకు పోయారట వీటి ఖరీదు నాలుగువేల పైచిలుకని తేలింది అయితే యీ దొంగలు కుమారా స్వామి నగలూ, వినాయకుని నగలూ వేలేసి ముట్టు లేదట! అదీ ఆశ్చర్యం! —పొలాచుకు

డాక్టర్ కబుర్లు

మెడికల్ డయెరీ

కర్చులకి పద్దులు రాస్తారు ఆరోగ్యానికి డయెరీ ఎంతవుంది రాస్తారు?



ఆపరేషన్‌లు చేయించుకున్న వారు తమ శస్త్రచికిత్సల వివరాలు డయెరీ రాసుకుంటున్నారా?

ఇది అడగవలసిన ప్రశ్న విందు కంటే ఇది చాలా అవసరమయిన పని. కొన్నిరోజుల తర్వాత చేసు కున్నప్పుడు పెద్దదిగా కనిపించిన ఆపరేషన్ క్రమంగా మరుపులోకి వెళ్లిపోతుంది దాని ఫలితాలు ఎప్పుడోకాని తెలియవు అప్పటికి పూర్తి వివరాలు గుర్తుఉంటే కాని అప్పుడు సలహా ఇస్తున్న డాక్టరు సరిగ్గా చికిత్స చేయలేడు

ఆపరేషన్‌లేకాదు ఇంజక్షన్లు, ఇతర చికిత్సాకాండల వివరాలు రాసుకుని ఉంచటం మంచిది.

హెచ్. ఎల్ హార్షెన్‌సోన్
(కాపీరయిటు)

చర్చ

స్త్రీ పురుష సంబంధంలోని ఆనందం స్వానుభవం కావాలనుకుంటారేగాని...తీరికగా తిలకించరు!

అసభ్యత అంటే నాగరికమైన ప్రవర్తన అది అతి నాగరికమై ఇతరులకి కంటగింపుగా తయారయితే అసభ్యంగా మారిపోతుంది

చలన చిత్రాలలోని అలంకరణ (అసభ్యమని వాడుట సభ్యత కాదని) కొంతమందికి ఆకర్షణీయంగా కనిపించవచ్చు మరికొంత మందికి ఏవగింపుగా కనిపించవచ్చు ఎంతటి గొప్ప నిర్మాత అయినా ప్రేక్షకుల (అందరి) అభిప్రాయాలను క్షుణ్ణంగా చదవలేరు అలాంటప్పుడు అందరి ప్రేక్షకుల అభిరుచిని బట్టి సినిమాలు ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారనుకోవడం భ్రమ మాత్రమే

మనిషికి తిండి, నిద్ర ఎంత అవసరమో ''సెక్స్' కూడా అంతే అవసరం అందుకేగా మనపెద్దలు పెళ్లి అంటూ ఒకటి నిర్ణయించారు భార్యాభర్తల సంబంధం గౌరవించబడింది కాబట్టి సెక్స్ రహస్యంగా ఉండిపోయింది కాని అది ఆ సంబంధానికి విరుద్ధమైనప్పుడు తప్పుగా పరిగణింపబడుతుంది స్త్రీ పురుష సంబంధంలోని ఆనందం స్వానుభవం కావాలని కోరుకుంటారు మనుష్యులయిన వాళ్లు కాని అది తెరలపై వాల్‌పోస్టర్లపై తీరికగా తిలకించాలని కోరరు అసభ్యమని విమర్శించే విమర్శకులు సినిమాలకెళితే ఆ అసభ్యత ''ఆకర్షణ'' అనే ముసుగులో ఇంకెంత ఆకర్షణీయంగా తయారయిందో పరిశీలించాలని వెళతారే కాని దాన్ని ఆనందించాలని కాదు

ఈరోజుల్లో బయటికి వెళితే కష్టంగానే ఉంటుంది కళ్లకు విచిత్ర వస్త్రాలంకరణ దీన్ని నిజంగా ప్రవేశ పెట్టింది మాటికి 75% సినిమాలే (ఇంకా 25 మిగతా వాటికి కేటాయించబడిందని గ్రహించాలి సహృదయులైన పాఠకులు) పల్చటి నైలాను చీర, మోకాళ్ళ దిగని లంగా అదే రకం నైలాను జాకెట్ ఇలాంటి అలంకరణతో బయలుదేరుతుంది_ఒక పల్లెటూరి అమాయకరాలు మరి ఆ అమ్మాయి వైపు చూడటానికే సాటి స్త్రీలకి బాధ అనిపిస్తుంది ఇంతేకాక ఇంకా రకరకాల వేషాలు విద్యావంతులైన వారు కూడా వేస్తున్నారు పామరులను అలా ప్రోత్సహించేది సినిమాలే సినిమాలలోని అలంకరణను అనుకరించాలనుకుంటారు కాని అందుకు తగిన విజ్ఞానము లేక రెంటికి చెడ్డ రేవళ్లలా తయారవుతున్నారు. అందులో ఏం ఆకర్షణ ఉందో ఏం అందముందో ఆ రసమయులైన మగవారికి తెలియాలి? నిజంగా ఆ అనుభూతి చూస్తే వారందరికి మధురంగా ఉంటుందా?

తన భార్య కొంచెము విచిత్రంగా అలంకరించుకుంటే సహించరు చాలామంది కాని ఇతర స్త్రీలు అలా అలంకరించుకుంటే చూడాలని అనుకుంటారేమో! అది వాంఛనీయమా? అది సంకుచితత్వం కాదా? ఆ అందం, ఆకర్షణ చూడగలిగేది కేవలం పరస్త్రీల అలంకరణలోనేనా? స్త్రీ నిండుగా ఉండాలని అలా అర్ధనగ్నంగా ఉండకూడదని ఏదో కొంతమంది సహృదయులు కోరుకోవడం వల్లనే నీతి చాలా వరకు దిగజారినా/ఇంకా పూర్తిగా పతనమవలేదు

సెక్స్ పత్రికలు ఎన్నో వెలువడుతున్నాయి చలనచిత్రాలు పెరుగుతున్నాయి కాని చలన చిత్రాలు చూసినంతగా సెక్స్ పత్రికలు చదివే వారు లేరని చెప్పవచ్చు ఎందుకంటే ఎక్కువ మంది నిరక్షరాస్యులు అయినందు వల్ల కొంత మందికి అవి ఉన్నాయని కూడా సరిగా తెలియదు ఐదేళ్ల వయస్సు ఉన్న ప్రతి బాలబాలిక దగ్గర్నుండి నూరేళ్ల పెద్దమనుష్యుల వరకూ తెలుసు సినిమాలున్నాయని చిన్నపిల్లలు చలనచిత్రాల పేర్లు చెప్పినంతగా సెక్స్ పత్రికలు పేర్లు చెప్పగలరా? అంతేకాకుండా సామాన్య ప్రజలకు చలనచిత్రాలు అందుబాటులో నున్నట్లు పత్రికలు అందుబాటులో లేవు పావలా ముప్పై పైసలతో సినిమాలు చూడగల స్తోమతు ఉంటుంది కాని ఒకటి రెండు రూపాయలతో పుస్తకములు కొనలేరు బజార్లో అమ్ముతున్నా బజార్లో చదివేంత, ''అభ్యుదయం'' ఇంకా సాధించలేదు కాబట్టి ఆడవాళ్లు తలెత్తుకు తిరుగ గలుగుతున్నారు సినిమాలలో ఉండే సన్నివేశాలకు కాలంతో పాటు మనస్సు అభివృద్ధి పొందిన వివేకపరులు, శృంగార అరాధకులు ఈలలు వేస్తుంటే వారితో పాటు సినిమాలు చూస్తున్న స్త్రీలు బాధపడడం'' ఇదంతా విజ్ఞానం అభివృద్ధి పొంది అభిరుచుల్లో విధానం మారటమా? ఎంతైనా ఇలాంటి విజ్ఞానాభివృద్ధి వినోదాభివృద్ధిని సాధించిన వారికి అందుకు ప్రోత్సహిస్తున్న పెద్దమనుష్యులకు చెయ్యెత్తి నమస్కరించాలి.

మంచి, చెడూ ప్రతి విషయములో ఉంటుంది కాకపోతే వాటి పరిమితి రకరకాలుగా ఉంటుంది శృంగారమునకు సంబంధించిన కావ్యములు ఎన్నో ఉన్నాయి అవి చదివేవారు పండితులు విద్యాగంధము కలవారు మంచిని చెడును విభజించి వాటికి విలువ కట్టే వివేకులు పామరులెపుడూ సినిమాను చూసి అందులో చెడును ఆకర్షించుకోగలిగినంత తేలికగా కావ్యాలలోని సాహితీ సౌరభాన్ని అఘ్రాణించలేరు అదేకాక ఒక కవి కావ్యాన్ని చదవటమూ, ఆనందించటమూ అనేది వ్యక్తిగత విషయము దాన్ని చదువుతున్నపుడు ప్రక్క స్త్రీలను హేళన దృష్టితో చూడడం అవమానించడం జరగదేమో అదీకాక ఆనాటి సంస్కృతిని కావ్యాలు ప్రతిబింబిస్తున్నాయి ప్రతి సినిమాలలో ఏదో ఒక మంచి లేకపోలేదు ఆ కొంచెము మంచిని ఇటువంటి ఆకర్షణీయమైన సన్నివేశాలు కప్పివేయగా అది అమాయకులకు అందకుండా అజ్ఞాతంగా ఉండిపోతుంది ఆ వస్త్రాలంకరణ అనుకరించాలనుకునేవారు పామరులైన వారు వాటి వలన బాధ పడేది, విద్యావంతులైన స్త్రీలు

దేవాలయాలపై అసభ్యకరమైన బొమ్మలుండవచ్చు. దేవాలయ మందే ఒకరకమైన భక్తి భావం కలుగుతుంది ఆ భావం మనసును రగిలించి ఎటు త్రిప్పనీయదు మరి దేవాలయాలకు వెళ్లే ఉద్దేశ్యం దైవ సందర్శనం కాక ఆ బొమ్మల సందర్శన మైతే చెప్పలేం దినచర్యలో అలసి కాస్త మనసు స్వేచ్ఛగా ఆహ్లాదంగా ఉండాలని సినిమాలకు వెళతారు సాధారణంగా మరి అలాంటప్పుడు ప్రతిదాన్ని పరిశీలించటం జరుగుతుంది దానితో పాటు నచ్చని విషయాలు, బాధ పెట్టే విషయాలు విమర్శించటం జరుగుతుంది అసభ్యత అనే మనుష్యులు సర్వసంగ పరిత్యాగులు కారు వారికి కోరికలు ఉన్నవి వాళ్ళ సినిమాలు చూస్తున్నారు కావలసిన వాటిని ఆనందిస్తున్నారు కాని తమకూ, తమ సాటివారికి బాధ కలిగించే మార్పును సహించలేకపోతున్నారు సెక్స్‌ను అర్థము చేసుకోవటానికి, సినిమాలలో, ఇటువంటి వేషధారణ, మార్పు అవసరమా? ఉదాహరణకు ఐదేళ్ళ క్రితం, అంతకు పూర్వం తీసిన సినిమాలు కొన్ని తీసికొందాం. మల్లీశ్వరి, లైలామజ్ను, పెళ్లికానుక, మంచి మనసులు, వీటన్నిటిలో సెక్స్ లేదా? వాటి నిర్మాతలు డబ్బు చేసుకోలేదా? అశేష ఆంధ్రప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా ఉండలేదా? మరి అంతటి పేరు ఇప్పటి సినిమాలెందుకు గడించుకోలేకపోతున్నాయి (ఏవో కొన్ని మరీ వ్రేళ్లపై చెప్పొచ్చు) అంత జయప్రదం ఎందుకు కాలేకపోయాయి? జవాబు ఒక్కటే వాటిలోని సెక్స్, ప్రేమ చాలా సున్నితము, అభినందనీయము.

శృంగారానికి అన్ని యుగాలలో ప్రాధా[illegible] ఉంది దాన్ని ఆరాధించాలి కాని శృంగార[illegible] పేరట గౌరవంగా బ్రతికే స్త్రీని నగుబాట్లు చేయడం సమంజసమా? సహృదయులైన వారు సరిగా అర్థము చేసుకొని ఆకర్షణ అనే మేలి ముసుగు నుండి అసభ్యత అనే [illegible]వాన్ని మాన్పాలని మనవి

—కుమారి టి. రూత్ అబ్రహాం



'బంగారు పిచిక'లో విజయనిర్మల.

సినిమా

తెలుగులో రఫీ పాటలు

తారకరామా పిక్చర్స్ అధినేత శ్రీ పుండరీకాక్షయ్య శ్రీ రామారావు కథానాయకుడిగా నిర్మించనున్న సాంఘిక చిత్రంయొక్క పాటలను ప్రముఖగాయకుడు రఫీచే పాడించారు. తనకు యిచ్చిన అవకాశాన్ని రఫీ అద్భుతంగా ఉపయోగించుకున్నారు. శ్రీ నారాయణరెడ్డి సాహిత్య సరస్వతికి తన సంగీత సరస్వతిని మేళవించి ప్రతి పాట మననోటివెంట ప్రతిరోజూ పాడే విధంగా టి. వి. రాజు కూర్చిన కమ్మని బాణీలకు యీడుగా తన మధురకంఠాన్ని జోడించాడు. రఫీ యేమిటి? తెలుగుపాటలను పాడేదేమిటి? అని పెదవి విరిచినవారికి రికార్డింగు జరిగినతర్వాత ముక్కుమీద వేలు వేయించింది. తెలుగుపదాలను పుచ్చరించడంలో రఫీ కనబర్చిన లాలిత్యం నిజంగా ఆశ్చర్యజనితమే. ఎంత కమ్మటి కంఠం? ఎంతనేర్పు పాడడంలో? మరీ యెక్కువగ వ్రాసుకుపోతే, పిక్చరు విడుదల అయ్యేప్పుడు మీరు అనుభూతి పొందడానికి ఆస్కారం ఎక్కడుంటుంది? ఈసందర్భంలో నిర్మాత పుండరీకాక్షయ్యను మనసారా అభినందించాల్సిందే! కళకు 'తన మన'లు లేవు, భాషా భేదాలులేవు అని నిరూపించిన నిర్మాత శ్రీ బి. వి. సుబ్బారావు దర్శకత్వంలో అక్టోబరుమాసంనుండి సెట్సుకు వెళ్ళనున్న యీచిత్రంలో ఎన్. టి. ఆర్. ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణ. గత వారం విజయాగార్డెన్స్ రఫీ ఆగమనంతో సంగీతసౌధంగా అలరారింది.

* * *

విజయగార్డెన్స్‌లో రఫీ కంఠమాధుర్యంతో తన్మయత్వం పొందిన నాకు హుషారు యెక్కువైంది. ఆ హుషారులో టైం రాత్రి ఎనిమిది అయినా లక్ష్యం చెయ్యకుండా వాహిని స్టుడియోలోకి అడుగు పెట్టా. ఆరోజు నవశక్తి 'నిండుసంసారం' వాహిని 'బంగారు పంజరం' చిత్రాల షూటింగుల్ని చూసాను.

ప్రేమికుల వింతప్రవర్తన

అది ప్రేమికులు కల్సుకుని మనస్సు విప్పి మాట్లాడుకునే రహస్యస్థలం. అక్కడికి ఎన్. టి. ఆర్, కృష్ణకుమారి చెరోకవైపువచ్చి పరమేశ్వరుడి విగ్రహంముందు నిల్చుని వున్నారేగాని, వారి ముఖంలో ఆందోళన, ఆవేదన గోచరించడానికి కారణం యేమిటబ్బా అనుకుని యింకాస్త సమీపించా.

ఎన్. టి. ఆర్: 'నిన్నటి సంఘటన మరపురాని విధంగా నాలో నిలచిపోయింది. నావంటి పేదవాడు యెన్నటికీ నీ సరసన నిలబడడానికి అర్హుడు కాడు. ఇదినిజం.'

కృష్ణకుమారి: 'ఈ సమాధానం కోసమేనా నేను యిక్కడికొచ్చింది'

ఎన్. టి. ఆర్: 'ఆశించిందేమయినా ఆత్మవంచన చేసుకోనడం యిద్దరికీ మంచి

మీకు తెలుసా?

ప్రముఖనటుడు దిలీప్‌కుమార్ ఏడు లక్షల రూపాయలు ఆదాయపుపన్ను కట్టవలసి వుందట.

ప్రభాకరరెడ్డి స్వంతంగా ఒకసినిమా కథను వ్రాశాడు. దాన్ని చిత్రంగా నిర్మించడానికి పూనుకున్నాడు.

శివాజిగణేశన్, ఎం. జి. రామచంద్రన్ కలిసి నటించిన చిత్రం 'గూండుకిళి'

శివాజీగణేశన్ నటించిన 'పరాశక్తి' ఎనిమిది సంవత్సరాల నిషేదం తర్వాత మద్రాసు చిత్రా టాకీసులో యిపుడు ప్రదర్శింపబడుతోంది.

కుమారి జయలలిత తల్లి శ్రీమతి సంధ్యకు శ్రీమతి విద్య అక్కయ్య అని మీకు తెలుసా?

సినిమా డైరీ

● తాష్కెంట్‌లో జరుగనున్న ఫిలిం ప్రదర్శనోత్సవంలో శ్రీ కె. ఎస్. గోపాలక్రిష్ణన్ నిర్మించిన "పణమా పాశమా" తమిళ చిత్రంతోపాటు నిర్మాత, ముఖ్యనటి విజయనిర్మల పాల్గొనవలసిందిగా ఆహ్వానాలు పంపబడ్డాయి.

● కేంద్ర ఫిలిం సెన్సారుబోర్డు సభ్యులుగ శ్రీయుతులు బి. ఆర్. చోప్రా, ఏ. ఎల్. శ్రీనివాసన్‌లు నియుక్తులయ్యారు.

● ఆర్టు అకాడమీ అవార్డులను పొందిన "డాక్టరు జివాగో" చిత్రం లండన్‌లోని ఎంపయిర్ థియేటర్లో తన మూడవ సంవత్సర ప్రదర్శనాన్ని ప్రారంభించింది.

● దక్షిణభారత సినీ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీ డి. యోగానంద్ తిరిగి ఎన్నుకోబడ్డారు.

● శ్రీ అనుంచర్ల శేషగిరిరావు దర్శకత్వంలో శ్రీ ఫిలింస్ నిర్మించే 'ఉన్నై చుట్రియ ఉలగం' తమిళ చిత్రం యొక్క షూటింగును శ్రీమతి సావిత్రి ఆగస్టు 23న ప్రారంభించారు. దేవిక, జెమినీగనేష్ నాయకీ, నాయకులుగా నటించే యీ చిత్రంలో నాగేష్ ఒక ముఖ్యపాత్రధారి.


● రాజలక్ష్మి సంస్థ అక్టోబరులో ప్రారంభించనున్న సాంఘిక చిత్రాన్ని శ్రీ. రామచంద్రరావు డైరెక్టు చేస్తారు. నాయకీ, నాయకులుగ వాణిశ్రీ, కృష్ణ వుంటారు.

● శ్రీ తాపీచాణక్య దర్శకత్వం నెరవుతున్న "మహాదేవి" హిందీ చిత్రం యొక్క మొదటి షాటు ప్రముఖ నటుడు దిలీప్‌కుమార్ స్విచ్ ఆన్‌తో ప్రారంభమయింది. శ్రీ బి. నాగిరెడ్డి క్లాప్ కొట్టారు. శ్రీమతి పద్మిని, దీపా పాల్గొనే సన్నివేశాల చిత్రీకరణ జరుగుతూ వుంది.

● ఆగస్టు 25న శ్రీ ఎన్. టి. రామారావుకు కావలి కాళిదాస కళారాధ సమితివారు శ్రీ రాజనాల అధ్యక్షతన ఘనమైన సన్మానం చేసారు.


నడమంత్రపుసిరి
రాయలు రిలీజ్
నిర్మాతలు
సాంబశివరావు . ఎందనం
దర్శకుడు
తాతినేని రామారావు

పరిచయం:



రూపశిల్పి

సాంబయ్య

1958 లో మద్రాసుకు వచ్చాడు. ప్రముఖ మేకప్ చీఫ్ భద్రయ్యకు సహాయకుడిగా చేరాడు. ఆయన సారధ్యంలో మేకప్ శాఖ లోటుపాటుల్ని బాగా అర్థం చేసుకున్నాడు. విభిన్న రీతుల్లో రూపాలంకరణ చేసేందుకు వలసిన విజ్ఞానాన్ని భద్రయ్య వద్ద నేర్చుకున్నాడు. సాంబయ్య పర్వాలేదు అనిపించుకున్నాడు.

1967 లో వివాహమైంది. స్వతంత్రంగా జీవించదల్చుకున్నాడు. ప్రముఖ దర్శక, నిర్మాత శ్రీ విఠలాచార్యను సమీపించి తన అభిప్రాయాన్ని వివరించాడు. ఆయన సహకారంతో "చిక్కడు— దొరకడు" చిత్రంలో స్థానం లభించింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. ప్రస్తుతం నాల్గైదు చిత్రాలకు పని చేస్తున్నాడు.

పనిలో చురుకుదనం, ఉత్సాహం కన్పిస్తూ వుంది, చేతిలో నేర్పు, మనిషిలో ఓర్పు చూపెట్టగల్గితే భవిష్యత్తు శోభాయమానం అయ్యేందుకు అవకాశం వుంది.

సినిమా

దనుకుంటున్నావా?

కృష్ణకుమారి: 'గుణానికన్నా ధనం విలువయినదనుకుంటే మీ కేసి కన్నెత్తి అయినా చూసేదాన్నికాదు. అంతమందిలో మిమ్మల్ని సమర్థించేదాన్ని కాను.'

అని కోపంతో మాట్లాడుతుంటే కృష్ణకుమారి కళ్లవెంట కన్నీరు రాసాగింది. ఇలా వీళ్లిద్దరూ ప్రవర్తించడానికి కారణం మీరు తెల్సుకోవాలిగ. రామారావు, కృష్ణకుమారి అన్యోన్యంగా ప్రేమించుకుంటారు. ఒకర్నివిడచి మరొకరు ఒకక్షణం గడపలేనంతగ ప్రేమించుకున్నారు. 'లవ్ ఈజ్ బ్లయిండ్'—ఈ ప్రేమకు జాతి, మత భేధాలు లేక కలిమిలేములు అడ్డం రావు. ఇంతగాఢంగా ప్రేమించుకున్న వీళ్ళు యిలా వింతగా ప్రవర్తించడానికి కారణం రామారావు కుటుంబపరిస్థితులే. రామారావుతో హఠాత్పరిణామానికిగల కారణాన్ని 'నిండు సంసారం' చిత్రంచూస్తే మీకే తెలుస్తుంది. శ్రీ సి. ఎస్. రావ్ దర్శకత్వంలో శరవేగంతో నిర్మితమయ్యే యీ చిత్రానికి నిర్మాత శ్రీ గంగాధరరావు. డిసెంబరు మొదటివారంలో విడుదల అవుతుంది. రామారావుకు అన్నగా ప్రభాకరరెడ్డి, వదినగ ఎస్వరలక్ష్మి, చెల్లెలిగ వాణిబాల, కూతురు ప్రేమికుడిగ జయకృష్ణ, హాస్యపాత్రలను పద్మనాభం, రేలంగి, రమణారెడ్డి ధరిస్తున్న యీ చిత్రానికి సత్యం ఛాయాగ్రాహకుడు, వేణు సంగీత నిర్దేశకుడు, కృష్ణారావు నిర్మాణ నిర్వాహకుడు.

*   *   *

పెరిగిన గెడ్డం, మాసిన గుడ్డలు ధరించి ఆకాశంకేసి చూస్తున్న శోభన్ బాబును సమీపించి ఏమిటండీ యీ వేషం అని ప్రశ్నించా. ఏం చెయ్యమంటారు చెప్పండీ? నేను మనస్ఫూర్తిగ ప్రేమించి, ఆరాధించి, ప్రాణిగ్రహణం చేసిన వాణిశ్రీ నాకు యిక కన్పడదు అని రైల్వేఅధికారుల టెలిగ్రాంద్వారా తేలిపోయింది. ఇక ఆమె వస్తుంది అనే ఆశ నాకెక్కడిది? చుక్కానిలేని నావ, సతిలేని పతి గతి ఒక్కటేగ? ఇక నేను చేయగల్గిందల్లా, ఆమె స్వరూపాన్ని తలచి, తలచి వగవడమేగ అన్నాడు. 'బంగారు పంజరం' లోని ఈ విగువయిన సన్నివేశంలో శోభన్ నటన మీ మనస్సుల్లో సానుభూతిని యేర్పరిచే విధంగా శ్రీ బి ఎన్ రెడ్డి చక్కగా, చిక్కగా చిత్రించారు. శోభన్ ముఖ కవళికల్లో కనబర్చిన విభిన్న భావాల్ని శ్రీ బుల్ బుల్ తన కెమరాను కదిలించి, పన్నివేశాన్ని సహజంగా చిత్రీకరించడానికి దర్శకునికి తోడయ్యారు.


బాండ్ గెటప్

నా రెండవ రోజు సంచారం విజయ స్టుడియోతో ప్రారంభమైంది. ఉదయం సరిగ్గా 9 గంటలకు రామారావు జేమ్స్ బాండ్ గెటప్‌లో టిప్‌టాప్‌గా సెట్టులోకి అడుగుపెట్టారు. కరెక్టుగ అదే టైంకు జీన్స్ వేసుకుని టైట్ కాస్ట్యూమ్సులో షీలా షాట్‌కు రెడీ అయింది. వీళ్లిద్దరూ ఎక్కడ్నుంచి వచ్చారు? వీళ్లిద్దరికి వున్న సంబంధమేమిటని తెలుసుకోవాలని వుందా!

షీలా తన స్నేహితురాండ్రతో పిక్నిక్‌కు వెళ్లి వస్తుంది. రామారావు ఆ వైపున



'ప్రతిమాఫిలింస్' చిత్రంలో షీలా.



'బంగారు సంకెళ్లు'లో జమున.

రావడం తటస్థ పడుతుంది. మీరా రైలు పట్టాలపై నడిచి వస్తుంటే, రైలు పట్టాల క్రింద బాంబులు వుండడాన్ని చూచి భయంతో వణికిపోతూ యెదురుగా వస్తున్న రామారావుపై వాలి పోతుంది. వాళ్లిద్దరికి వున్న సంబంధం బావా మరదళ్లు. ఈ సన్నివేశాన్ని దర్శకుడు శ్రీ ఎన్. డి. లాల్, కెమెరా ప్రసాద్ చతురతతో సహజంగ చిత్రించారు. శ్రీ ఎన్. టి. ఆర్. ను జేమ్స్‌బాండ్ వేషంలో చూస్తుంటే హాలీవుడ్ నటులు జ్ఞాపకానికి వస్తారు. మీరా రామారావుల ప్రణయ సన్నివేశాల్ని గురించి నేను వ్రాయడం కన్నా మీరు చూడడమే మంచిదనుకుంటా. సెప్టెంబరు 28న జోరి ఫిలింస్ ద్వారా విడుదల కానున్న యీ చిత్రంలో రామారావు తండ్రిగా రాజనాల నటిస్తున్నారు. కానీ కడవటి దాకా వాళ్లిద్దరూ తండ్రి, కొడుకులు అని ప్రేక్షకులకు తెలియని విధంగా దర్శకుడు సస్పెన్సు మెయింటెయిన్ చేశాడు. ఈ చిత్రానికి టి. వి. రాజు ఒక ఇంగ్లీషు పాటను మన రాగాల్లో సమకూర్చి పెట్టేరు. శ్రీ కోటేశ్వరరావు సహ నిర్మాతగ, లాల్‌కు కావలసిన సదుపాయ, సహకారాన్ని అందిస్తూ ప్రతిమా ఫిలింస్‌ను పటిష్ఠ పరచడానికి ప్రయత్నిస్తున్నారు.

* * *

ఆదేరోజు మధ్యాహ్నం సి. ఎస్. రాజు షూటింగు వుందని తెలిసి అక్కడే మకాం వేసా. సరిగ్గా రెండయ్యింది. ఒంటి గంటా పది నిమిషాలకు భోజనానికి వెళ్లిన శ్రీ రామారావు రెండు గంటలకా పది నిమిషాలకు షూటింగ్‌కు వచ్చేశారు. ఏ గెటప్‌లో చూచినా అందంగా కన్పడే రామారావు యెందుకో ఆవేళ రహస్యంగా, దొంగ చాటుగా యెవర్నో చూడడాన్ని చూచి ఆశ్చర్య మేసింది. నా ఆలోచన అంతా కమ్మటి పాట విన్పడడంతో చెల్లా చెదరయింది. ఏక్కడది ఆ పాట? ఎవరు పాడారు ఆ పాట? అనేది విషయాన్ని మీకు చెప్పి తీరాలిగా.

'నా లోన ఏమాయె ఏమాయెనే
లోలోన గుబులాయె గుబులాయెనే



సినిమా

వాలోన సిలోన ఒధే అయె
జా జా జా జా!!
అసలే లేలేత ఒళ్ళు ఆపై చన్నీటిజల్లు
నా మదిలోన ఝుమ్మనిపాడె'

అంటూ కాంచన, షీలా కొలనులో జలక్రీడ లాడుతూ పరువంలోవున్న తమ అందాన్ని చూచి మురిసిపోయేతరుణంలో మన్మథుడి లాగ రామారావు అక్కడికి ప్రవేశించ బోయి సుందరాంగుల అందాన్ని దొంగ చాటుగ పొంచిచూస్తారు ఈ పాటను నారాయణరెడ్డి నాజూకుగా వ్రాస్తే, టి వి రాజు తన ఆర్కెస్ట్రాని జోరుగా విభిన్న రాగాల స్పర్శతో సుశీల, ఈశ్వరి కోమల కంఠాలద్వారా మీ అంతరంగాల్లో ప్రతి ధ్వనించేలా ట్యూనుచేసారు పాటయొక్క ఔచిత్యానికి కాంచన, షీలాలు శ్రీ లాల్ చెప్పినవిధంగా అబినయించారు ఈదృశ్యాన్ని కె ఎస్ ప్రసాద్ రమణీయంగా చిత్రీక రించారు

—శ్రీనివాస్

పాత బొమ్మలు - కొత్త కబుర్లు

ఈ బొమ్మ చూశారా? ఆనాటి ఆభరణా లంకరణ, రథాలంకరణ ఎలా వున్నవో చూస్తుంటే తమాషాగా వుంది కదూ?.. ఇందులో వున్న వారిరువురూ మీకు పరిచి తులే. ఒకరు కె. రఘురామయ్య. మరొకరు శ్రీమతి పి. శాంతకుమారి. ఆయన కృష్ణుడూ, ఈవిడ రుక్మిణీ.. అంటే "రుక్మిణీ కల్యాణం" చిత్రంలోని దస్నమాట యీ స్టిల్! శ్రీ భారత లక్ష్మి పిక్చర్స్‌వారు 1937 లో నిర్మించిన యీ చిత్రానికి కిరణ్ బోస్ దర్శకుడు. కలకత్తాలో గల భారత్ స్టూడియోలో తయారయింది "రుక్మిణీ కల్యాణం"

పెళ్ళికి లగ్నం కుదిరింది, శిశుపాలుడుతో, అంతా అక్కడ మంచి హడావిడిలో వున్నారు. గుడి దగ్గరికి వస్తానని కృష్ణుడుకి కబురు చేసింది రుక్మిణి. కృష్ణుడు ఆమె వచ్చే సమయానికి రథం తీసుకొచ్చి సిద్ధంగా ఉంచాడు. కృష్ణునితో వెళ్ళిపోయేందుకు ఆమె ఉద్యుక్తురా లవుతున్న దృశ్యం.

"ఇది నా మూడవ చిత్రం. నా కప్పుడు పదహారో ఏడనుకుంటాను. ఇప్పట్లా నా కప్పట్లో ఇన్ని ఊహలు తెలిసేవి కావు. ఆ రోజుల్లో ఒక చిత్రంలో నటించేందుకు మూడు మాసాలుగాని లేక వందరోజులు గాని ఎగ్రిమెంటు చేయించేవారు. అంటే యీ ఒప్పందం పూర్తి అయ్యేంత దాకా మరో చిత్రంలో నటించేందుకు వీల్లేదు. ప్లేబాక్ పద్ధతి లేదు. స్ట్రెయిట్‌గానే పాడేవాళ్ళం.

"ప్రసిద్ధ బెంగాలీ నటి కానన్‌బాల, దర్శకుడు దేవకీబోస్, ఆయన భార్య మన పద్యాలు ఎంతో యిష్టపడేవారు. మా షూటిం వున్నపుడు— వాళ్ల షూటింగ్ అవుచేసి పద్యాలు వినడానికి వచ్చేవారు. వాళ్ళకి లేవు కదా మరి... ఆరోజుల్లో పాలిటిక్స్ లేవు. అందరి మధ్యా ఎంతో ఐక్యత, చక్కని సహ కారం ఉండేది" అన్నారు, శ్రీమతి శాంత కుమారి.

—మోహన్‌కుమార్



'చింతకాపురం' లో కాంచన

మద్రాసు ఫిలింఫాన్స్ అవార్డులు

చలనచిత్ర రంగంలోని ఉత్తమ కళాకారులకి మద్రాసు ఫిలింఫాన్సు అసోసియేషన్ అవార్డులని పంచి యిచ్చింది. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై ఉత్తములుగా ఎన్నికయినవారికి బహుమతులను పంచిపెట్టారు. ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు శ్రీ సుందర్‌లాల్ నహతా తదితర ముఖ్యులు ఫిల్మ్‌ఫాన్స్ అసోసియేషన్‌ని కృషిని ప్రశంసిస్తూ ఎన్నికయిన వారిని అభినందించారు.

శ్రీమతి యల్. ఆర్ ఈశ్వరి ప్రార్థనతో కార్యక్రమం ఆరంభమయింది ఫిల్మ్‌ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు స్వాగతం పల్కారు ఆర్. యస్. కన్నయ్య అవార్డులని సమీక్షించారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఘంటసాల, యల్. ఆర్. ఈశ్వరి, సౌందరరాజన్, మహాదేవన్ ఆర్కెస్ట్రాతో గానం చేశారు నాగేష్, మనోరమలు చిన్న రూపకాన్ని ప్రదర్శించారు చివరలో ప్రముఖ తమిళ నటీనటులు పాల్గొన్న 'పాల్‌కుడమ్' నాటక ప్రదర్శన జరిగింది.

బహుమతుల వివరాలు:

ఉత్తమచిత్రం —నందనా ఫిలింస్‌వారి సాక్షి. ప్రత్యేక బహుమతి చిత్రం— భక్తప్రహ్లాద ఉత్తమ కథారచయిత— 'సాక్షి' కథకి శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ. ఉత్తమ దర్శకుడు పూలరంగడు చిత్రానికి శ్రీ ఆదుర్తి సుబ్బారావు. ఉత్తమ సంగీత దర్శకుడు: భక్తప్రహ్లాద చిత్రానికి శ్రీ యస్. రాజేశ్వరరావు.

ఉత్తమ నటుడు— 'ప్రాణమిత్రులు' చిత్రంలో శ్రీ ఎ. నాగేశ్వరరావు. ఉత్తమ నటి 'పూలరంగడు' చిత్రంలో శ్రీమతి జమున.

ఉత్తమ సహాయ నటుడు— మరపురాని కథలో శ్రీ కృష్ణ.

ఉత్తమ సహాయనటి— మరపురాని కథలో వాణిశ్రీ.

ఉత్తమ హాస్యనటుడు— 'స్త్రీజన్మ' చిత్రంలో శ్రీ పద్మనాభం

ఉత్తమ బాలనటి— 'భక్తప్రహ్లాద' చిత్రములో బేబీరోజారమణి. ఉత్తమ ఛాయాచిత్రగ్రాహకుడు— 'భక్తప్రహ్లాద' చిత్రానికి శ్రీ విన్సెంట్. రంగుల రాట్నంలో కొత్తనటుడు శ్రీ చంద్రమోహన్‌ని ఉత్తముడుగా ఎన్నుకొన్నారు.

ఉత్తమ నేపథ్యగాయనీగాయకులు : శ్రీమతి పి. సుశీల, శ్రీ ఘంటసాల.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారిని ఉత్తమ గేయరచయితగా ఎన్నుకున్నారు.

తెలుగులోనే గాక అరవం, మలయాళం, కన్నడం చిత్రాలలో కూడా ఈ వరుసలోనే ఉత్తమ కళాకారుల్ని ఎన్నుకొనడం జరిగింది. —సీతరాజు

ప్రభాత్ అమెచూర్ అసోసియేషన్

కర్నూలు ప్రభాత్ అమెచూర్ అసోసియేషన్ ఆధ్వర్యాన నాటికలు, ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించారు. మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ బహుమతులను పంచిపెట్టారు.

ప్రవాసాంధ్ర నాటకోత్సవాలు

సెవెన్‌స్టార్ సిండికేట్ విద్యానగర్, హైదరాబాద్—7 వారు 'ప్రవాసాంధ్ర నాటకోత్సవాన్ని' భారీ ఎత్తున నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంధ్రేతర రాష్ట్రాలలో వున్న నాటక సంస్థలు, ఈ ఉత్సవంలో పాల్గొనటానికి ఉత్సాహమున్న వారు అధ్యక్షుని పేర సంప్రదించవచ్చును.

"నెఫ్జా" నాటక కళా పరిషత్తు పంచమ వార్షికోత్సవము

నెల్లూరు ఫిలిం జర్నలిస్ట్సు అసోసియేషన్ ఆధ్వర్యాన, 1969 జనవరి రెండవ వారంలో "నెఫ్జా" నాటక కళాపరిషత్తు పంచమ వార్షికోత్సవము జరుగును. ఈ సందర్భంలో, నెల్లూరు, టవున్ హాలులో భారీయెత్తున నాటక, నాటిక, ఏకపాత్ర, బహుపాత్రాభినయ పోటీలు రాష్ట్ర స్థాయిలో జరుపబడును. ప్రవాసాంధ్రులు సైతం ఈ పోటీలలో పాల్గొనవచ్చును. సినిమా నిర్మాతలు దర్శకులు, నటీనటులు, యితర సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహించబడును.

వివరాలకు : కార్యదర్శి
'నెఫ్జా' నాటక కళాపరిషత్తు,
ట్రంకురోడ్, నియర్ డిస్ట్రిక్టు
కోర్టు, నెల్లూరు—3.

వి వా హం

కాస్ట్యూమ్ మేకర్ శ్రీ తేళ్ళపూడి రామమూర్తి జ్యేష్ఠకుమార్తె చి. సౌ. భారతికి శ్రీ తోట వీరాస్వామి శెట్టి తృతీయ పుత్రుడు చి. శ్రీనివాసులుకి తిరుచానూరు లోని తోలప్ప గార్డెన్స్‌లో 26-8-68న వైభవంగా వివాహం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి శ్రీ ఎన్. టి. రామారావు, చిత్రపరిశ్రమలోని ప్రముఖులు అనేకమంది విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

—(ఓ. వి.)

త్వరలో

లేఖావాణి

శీర్షిక కింద

నటి విజయలలిత

సమాధానాలు!

పాఠకులు తమ ప్రశ్నలని 'లేఖావాణి, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1' కి పంపాలి.

ఆటలు

రెండావ్వుల మీద



త్వరలో మెక్సికోలో ఒలింపిక్ పోటీలు జరగబోతున్నాయి ఇందులో భారతదేశం పాల్గొంటున్నది. మన దేశం ఒక హాకీ బృందాన్ని పంపనున్నది దానికి కావలసిన ఎన్నికలు జరిగాయి ఆటగాళ్ళ విషయంలో ఈఎన్నికలు సవ్యంగానే ఉన్నాయి కాప్టెన్‌ని ఎన్నుకొనటంలోనే హాకీ ఎసోషియేషన్ అధికారులు కొంత పొరపాటు చేశారు

పృధీపాల్ సింగ్ గొప్ప షార్ట్ కార్నర్ నిపుణుడు ఇంతకిముందు భారతదేశం అతని మీద ఎంతో ఆధారపడింది కొంతకాలంగా యూరోప్ దేశాలు కూడా హాకీ ఆటలో మంచి నేర్పరితనం చూపిస్తున్నారు ఇటువంటి వారి ఆటవల్లనే ఈ నేర్పరితనాన్ని తగినట్లుగా ఎదుర్కొంటున్నాము పృధీపాల్ సింగ్‌ని భారత్ ఎన్నుకొనటం మంచి పని అందరూ చూసి హర్షించేపని అలాగే జొంగాలు ఆటగాడు, బాక్ అయిన గుర్‌బక్ష్ సింగ్‌ని ఉపనాయకుడు (వయిస్ కాప్టెన్) గా ఎన్నుకొనటమూ హర్షదాయక మయినదే గుర్‌బక్ష్‌సింగ్ అనుభవం, ప్రతిభ కాదన లేనివి జర్మనీ, బాంగ్‌కాక్‌లలో జరిగిన ఆటలలో ఈ సంగతి తేలిపోయింది

అయితే, పృధీపాల్ సింగ్ కాప్టెన్ కావడం గుర్‌బక్ష్ సింగ్‌కి నచ్చలేదు! అతను ప్రాక్టీసుకి రావటం మానివేశాడు అసలు పోటీలలోనే ఆడరంటా డేమోనని భయపడ్డారు హాకీ ఎసోషియేషన్ అధ్యక్షుడు (శ్రీ అశ్వినీ కుమార్), మానేజరు—వీరిద్దరూ అందుకనే అతనిని సమాధాన పరచటానికి గురుబక్ష్‌సింగ్‌ని 'జాయింట్ కాప్టెన్‌గా నియమించారు ఇద్దరు సింగులకీ సమానమయిన అధికారమూ ఉంటుందని ప్రకటించారు.

ఇది అర్థంలేని పరిస్థితి అని ఎవరయినా అంగీకరిస్తారు అశ్వినీకుమార్‌గారు కూడా అలాగే అనుకున్నారేమో మర్నాడు 'నిజమయిన' కాప్టెన్ పృధీపాల్‌సింగేనని మళ్లీ ప్రకటించారు

కార్యదర్శులలో, ఇతర పరిపాలక అధికారులలో 'జాయింట్' లేక 'తోటి' అధికారులు ఉండటం కద్దు గాని 'జాయింట్' నాయకత్వం అర్థం లేని మాట (ఇంతకీ సంతోషించ తగిన విషయం ఏమిటంటే తక్కిన ఆటగాళ్లందరూ ఒకరి నొకరు 'అర్థం చేసుకోగలిగా'మని అన్నారుట ఇదీ లేకపోతే విజయం సాధించడం కష్టం బృందంలో సమయిక్యతాభావం, పరస్పర సహకారం చాలా అవసరం)

ఏది ఎలాఉన్నా హాకీ ఎసోసియేషన్ అధికారులు అందరినీ సంతోషపెట్టపోయి పప్పులో కాలు వెయ్యటం శోచనీయం చివరికి అంతా సర్దుకు పోయిందంటే అది వేరే సంగతి

స్వాతంత్ర్య దినోత్సవం నాడు నేను తిరుపతి వెళ్లాను శ్రీ వేంకటేశ్వరుని దర్శనం కోసం శ్రీ అశ్వినీ కుమార్ కూడా అక్కడికి వచ్చారు అప్పుడు మాలో కొందరం అనుకున్నాము ఏడు కొండల దేవుడి సుప్రభాత ప్రార్థనల ప్రభావం వల్ల భారత దేశానికి ఈ ఏడు ప్రపంచ చాంపియన్‌షిప్ వస్తుందని

* * *

ఆసియా జూనియర్ పోటీలలో ఆనంద్ అమృతరాజ్, గౌరాంగ మిత్రాలు ఆడపోతున్నారని రాశాను

ఈ పోటీలు జరగవలసినది ఇండోనేషియాలో కాని, ఆ దేశం వారు వాటిని రద్దు చేశారు

—కె ఎస్. నరసింహన్

ముగ్గురుమూర్ఖులు

(15వ పేజీ తరువాయి)

తోసహా అందరూ ఒప్పుకొన్నారు 'ఏమైనా, సలహాదారు అంటే సలహాదారుడే'అని సన్మానరావ్ని తెలివిని పొగిడారు తరువాత జరగవలసిన సన్మానపు యేర్పాట్లన్నీ సన్మానరావు ఆధ్వర్యంలోనే జరిగాయి

సన్మాన సభ ప్రారంభమైంది ఒకమంత్రీ, ఒక సినిమాతారాకూడా సభకు వచ్చారు ముందు ప్రార్థనా, తరువాత భజనయ్య స్వాగతం చెప్పడం జరిగాయి తరువాత మంత్రిగారు 'అధ్యక్షుని తొలిపలుకు' పలికారు

కార్యక్రమంలో తరువాత అంశం పిచ్చయ్య శాంతికపోతాన్ని యెగరవేయడం అంతవరకు జాగ్రత్తగా పంజరంలో ఉంచిన పావురాన్ని తీసి భజనయ్య పిచ్చయ్యకు అందించాడు

'తన అభిమాన హీరోయిన్ని పట్టుకొన్నట్లుగా పిచ్చయ్య పావురాన్ని పట్టుకొని, ముద్దుపెట్టుకొని ఆకాశం వైపు యెగరవేశాడు వెంటనే సభ్యులందరితో పాటు పిచ్చయ్య కూడా ఆకాశం వైపు చూశాడు పావురం యెక్కడా కన్పించలేదు ఇంతట్లోకే పావురం యేమైపోయిందా? అని అందరూ ఆశ్చర్యపోయారు

వెంటనే అందరూ దిగువకు చూశారు. పావురం కిందను పడి కొట్టుకొంటూ ఉంది అప్రయత్నంగా పిచ్చయ్య తన చేతులను చూసుకొన్నాడు చేతులకు రక్తం అయింది రక్తాన్ని చూడగానే పిచ్చయ్యకు ముఖం ముచ్చెమటలు పోసింది కాళ్లు గడగడ లాడాయి గుండె దడదడ లాడింది

ఆపరిస్థితిలో యేంచేయాలో పిచ్చయ్యకు తోచలేదు ఎందుకో పిచ్చయ్యకు కొంచెం భయం వేసింది తన అభిమాన నటుణ్ని పిచ్చయ్య ఒకసారి గట్టిగా తలంచుకొన్నాడు వెంటనే అతనికి ఒకవిషయం జ్ఞాపకానికి వచ్చింది తన అభిమాననటుడు ఒకసినిమాలో రక్తంతో శూర తిలకం దిద్దుకొన్నాడు ఆవిషయం గుర్తుకు రాగానే పిచ్చయ్య శరీరంలో ఉన్న శూరరక్తం ఉప్పొంగింది

వెంటనే పిచ్చయ్య కూడా తన చేతిని ఉన్న రక్తంతో నుదుటను బొట్టు పెట్టుకొన్నాడు. ఇంతల్లోకే వెనుకనున్న యెర్రబల్బు వెలిగింది జనం యధా విధిగా చప్పట్లు కొట్టారు

పిచ్చయ్య మీద పంచరత్నాలు వ్రాసిన కవి అక్కడే ఉన్నాడు పిచ్చయ్య చేతిలో పావురం చనిపోవడాన్ని అందరూ హర్షించారనుకొన్నాడా కవి

'వెంటనే ఆ కవి లేచి' శూరతిలక పిచ్చయ్యకూ అని కేక వేశాడు జనం 'జై' అన్నారు దానితో పిచ్చయ్యకు 'శూరతిలక' అనే బిరుదు వచ్చింది

'ఇంక మనం బయలు దేరవచ్చు' నంటూ చూడామణి లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7. Thambu Chetty Street, Madras 1. Chief Editor. S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.